


కుడి.. ఎడమైతే.. మంచిదేనోయ్!

మీ అబ్బాయి ఎడమ చేతితో రాస్తున్నాడా.. అయితే వాడిని అలాగే వదిలేయండి.. కుడి చేతితో రాయమని ఇబ్బంది పెట్టవద్దు.. ఎందుకంటే అసలు ఎడమ చేతివాటం గురించి తెలిస్తే ఆ మాట అనడానికే సాహసం చేయరులెండి.. అదేమిటో తెలుసుకోవాలనుందా అయితే మధ్య పేజీల్లో చూడండి...

వైద్య శాఖలో నకిలీలలు


■3లో

మనకు.. చావులేదు!

చనిపోయినా బతికుండొచ్చు..

■9లో

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



పశ్చిమగోదావరి
16
ఆదివారం 13 ఆగస్టు 2017



నోటు.. నాణెం

- మార్కెట్‌లో చెల్లని పది రూపాయల నాణెం
- ఇంకా తొలగని అపోహలు
- వెల్లువలా రెండు వేల నోట్లు
- వదంతులతో అందరి చేతుల్లో రంగు నోట్లే
- మాయమవుతున్న 500 నోట్లు
- వ్యాపారుల్లో తికమక
- జనంలో కరెన్సీ అయోమయం

(ఏలూరు-ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పెద్ద నోట్లు రద్దయ్యి చాలా కాలమైంది. వాటి స్థానంలో వచ్చిన కొత్త నోట్లు ఒక్కోసారి ఒక్కో రకంగా మార్కెట్‌లోకి వచ్చిపడుతున్నాయి. 500, రెండు వేల నోట్లు వాడకం ఈ మధ్యనే తిరగబడింది. ఇక భవిష్యత్తులో రెండు వేల నోట్లు చెల్లబోవు.. అనే వదంతి అన్ని చోట్లకు పాకింది. ఎంతెలా అంటే ఇప్పటివరకు 500 నోట్లు మార్కెట్‌లో ఉండగా ఇప్పుడు అవి కాస్తా మాయం అయ్యే పరిస్థితి వచ్చింది. వీటి స్థానంలో కొత్తగా రెండ వేల రూపాయల నోట్లు ఇబ్బడిముబ్బడిగా వచ్చి పడుతున్నాయి. పెద్ద నోట్ల రద్దు అసలు సినిమా ఇప్పుడు కనిపిస్తుంది. మార్కెట్‌లో సరుకుల ధరల ఒడిదుడుకుల మాదిరిగానే కరెన్సీ వాడకంలోనూ ఇలాంటి కష్టాలే మొదలయ్యాయి. ఎక్కడా నిలకడగా కరెన్సీ లావాదేవీలు ఉండడంలేదు. పెద్ద నోట్లు రద్దు దరిమిలా ఇప్పటికే బ్యాంకులకు వచ్చే డిపాజిట్లు తగ్గుముఖం పట్టాయి. బ్యాంకు చెస్ట్‌లకు గండం వచ్చింది. బ్యాంకుల్లో దాచుకోవాలనే ఆలోచన

■ మిగతా 15వ పేజీలో..

అయ్యో.. రొయ్య!

- వైరస్‌కు 70శాతం చెరువులు ఖాళీ
- ఎండా, వానల వాతావరణంతో తెల్లమచ్చల వైరస్ దాడి
- 30వేల ఎకరాల పైబడి చెరువుల్లో నిలిచిపోయిన రొయ్యలసాగు
- పట్టుబడులు లేకపోవడంతో పెరిగిన రొయ్య ధర

భీమవరం : ఆక్వాహబ్‌గా ఉన్న జిల్లాలో రొయ్యల సాగు 45రోజులుగా అతలాకుతలమవుతోంది. ఫలితంగా పట్టుబడులు పడుతున్న చెరువులలో పిల్లలు వేయడానికి రైతులు వెనుకంజ వేశారు. దీంతో ప్రస్తుతం 70 శాతం వరకు రొయ్యల చెరువులు ఖాళీగా ఉన్నాయి. దీనికంతటికీ కారణం వైరస్. ఈ వైరస్‌కు కారణం అసమతుల్య వాతావరణం కారణమైంది. ఎండా, వానలు ఆకస్మికంగా

■ మిగతా 15వ పేజీలో..



తెల్ల మచ్చ వ్యాధి సోకిన రొయ్య



తాడేపల్లిగూడెంలో ప్రారంభమైన ఇళ్ల నిర్మాణం

ముగిసిన గడువు

- మూడు పట్టణాల్లో టౌన్‌షిప్‌లకు ఆదరణ కరువు
- కేటాయించిన ఇళ్ళు 22,035
- డిడిలు చెల్లించిన లబ్ధిదారులు 9723
- ఈ నెల 15 వరకు గడువు ఉన్నా బ్యాంకులకు వరుస సెలవులతో డిడిలు తీయలేని పరిస్థితి

(తాడేపల్లిగూడెం-ఆంధ్రజ్యోతి) అందరూ ఊహించిందే జరుగుతోంది. పట్టణాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రదాన మంత్రి ఆవాస్‌యోజన - ఎన్‌టిఆర్ నగర్‌లకు లబ్ధిదారుల నుంచి స్పందన కొరవడుతుంది. ఇప్పటిదాక 50శాతం మంది కూడా డిడిలు చెల్లించలేదు. ఎంపికైన లబ్ధిదారులు ఎన్‌టిఆర్ నగర్‌లో అర్హత సాధించాలంటే తమవంతుగా నిర్ణీత మొత్తాన్ని చెల్లించాలి. డిడిలు తీసి మునిసిపల్ కమిషనర్లకు సమర్పించాలి. జిల్లాలో భీమవరం, పాలకొల్లు, తాడేపల్లి గూడెం పట్టణాల్లో నిర్మిస్తున్న టౌన్‌షిప్‌ల్లో 22035 ఇళ్ళను

■ మిగతా 15వ పేజీలో..

జామాయిల్!

- ఆకాశంలో సాగు..నేలపై ధర.. లబోదిబోమంటున్న రైతులు
- ప్రత్యామ్నాయ పంటల వైపు చూపు



జంగారెడ్డిగూడెం : జామాయిల్ సాగును రైతులు క్రమేణా దూరం పెడుతున్నారు. వ్యయ, ప్రయాసలు, కూలీ ఖర్చులు లేకుండా సాగు చేసే జామాయిల్ ఒకప్పుడు సిరులు కురిపించింది. ప్రస్తుతం సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. వీటికి తోడు దళారీల ప్రభావంతో రైతులు మరింత దారుణంగా మోసపోతున్నారు. సాగుకు స్వస్తి చెప్పి ప్రత్యామ్నాయ పంటలవైపు తొంగి చూస్తున్నారు. ఫలితంగా పుట్టగొడుగుల్లా వెలసిన నర్సరీలు దివాలా తీసేందుకు సిద్ధంగా ఉన్నాయి.

• జిలాల్లో పదేళ్ళుగా జామాయిల్ సాగు విస్తీర్ణం క్రమేపీ పెరుగుతూ వచ్చింది. ధరలు ఆశాజనకంగా ఉండడంతో చాలా మంది రైతులు లాభాల బాట నడిచారు. దీంతో మిగిలిన రైతులు కూడా జామాయిల్ సాగుకు దిగారు. ఫలితంగా అప్పటి వరకు ఉన్న మామిడి, జీడిమామిడి తోటలు కనుమరుగయ్యాయి. మామిడి, జీడిమామిడి ధరలు ఆ సమయంలో అంతంత మాత్రంగా ఉండడంతో అధిక లాభాలను తెచ్చిపెట్టే

■ మిగతా 15వ పేజీలో..

• కామెంట్



గరగపర్రు దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణను ఎత్తివేయాలి. రాష్ట్ర ప్రభుత్వ బాధితులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలి. గరగపర్రు ఘటన జరిగి నెలలు గడుస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తోంది. దేశానికి దిశానిర్దేశం చేసిన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడం దారుణం. దళితులను తక్కువ చేసి చూడటం, వెలివేయడం వంటి ఘటనలు సమాజానికే సిగ్గుచేటు..

సీపీఐ జిల్లా కార్యదర్శి, డేగా ప్రభాకర్

• అయ్యో పాపం..

తీరానికి కొట్టుకొచ్చిన డాల్ఫిన్..

పేరుపాలెం కనకదుర్గా బీచ్‌లో మృతి చెందిన డాల్ఫిన్ చేప తీరానికి కొట్టుకొచ్చింది. శనివారం స్థానికులు గుర్తించ డంతో చూసేందుకు ప్రజలు భారీగా తరలి వెళ్లారు. తీరానికి కొట్టుకొచ్చి సుమారు రెండ్రోజులు అయ్యి ఉంటుందని జాలరులు చెబుతున్నారు. సుమారు 50 కిలోల బరువు ఉంటుందని తెలిపారు. శరీరంపై అక్కడక్కడ గాయాలు ఉండటంతో సముద్రంలోని జాలరుల వేటలో గాయపడి మృతి చెంది ఇలా తీరానికి కొట్టుకొచ్చి ఉంటుందని మత్స్యకారులు చెబుతున్నారు.

- మొగల్తూరు



సముద్రం నుంచి కొట్టుకొచ్చిన డాల్ఫిన్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ interview

సమాజ ప్రయోజనాలకు

ఇంద్రజాలం ఉపయోగం

దంతులూరి బోస్, మెజీషియన్, భీమవరం



భీమవరం : మెజీషియన్ బోస్ గురించి తెలియని వారు లేరు.. పేరులోనే మెజిషియన్‌గా గుర్తింపు పొందిన ఆయన 45 ఏళ్లుగా ఈ రంగంలో ఉన్నారు. బ్యాంకు ఉద్యోగిగా ఉంటూ కళ మీద ప్రేమ కొద్ది ఉద్యోగం రాజీనామా చేసి విశాఖ, హైదరాబాద్, విజయవాడ ప్రాంతాల్లో విధులు నిర్వహించి తరువాత పూర్తిస్థాయిలో మ్యాజిక్ రంగానికి అంకితమైన బోస్ అసలు పేరు దంతులూరి సత్యనారాయణరాజు.. ఆయనది భీమవరం సమీపంలోని కోపల్లె.. ఆయన అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు పొందారు. 16ప్రపంచ రికార్డులను సాధించారు. మ్యాజిక్ రంగం గురించి ఆయన మనస్సులో మాట..

ఇంద్రజాలం అంటే ఏమిటి?

ఇదొక కళ.. శాస్త్రం కూడా.. ప్రేక్షకుల ఇంద్రియాలను మోసగించి తెలివిని తప్పుదారి పట్టించే కళ ఇది. ఒక శాస్త్రంగా ఇది అభివృద్ధి చెందింది. భౌతిక, రసాయన శాస్త్రాలతో అధ్యయనం చేసి ఇందులో కళలను ఒక రూపంగా తయారు చేసి ప్రదర్శించేదే ఇంద్రజాలం.

ఇంద్రజాలం ఎలా ప్రారంభమైంది?

ఒకప్పుడు ఇంద్రజాలమంటే గారడి. ఆ రోజుల్లో ప్రజలు ఈ గారడీకి భయపడేవారు. తరువాత ధోరణి మారింది. ఇది వినోద కళగా మారింది. గారడీ నుంచి వినోదంగా మారిన తరువాత ఇది సమాజ ప్రయోజనాలకు, ప్రజల్లో చైతన్యానికి, మూఢనమ్మకాలు పారద్రోలడానికి ఉపకరించే కళగా రూపాంతరం చెందింది.

ఇంద్రజాలం పట్ల ప్రజల ఆదరణ ఎలా ఉంది?

ఈ కళ పట్ల ప్రజల్లో ఆదరణ పెరిగింది. ఒకప్పుడు పుస్తకాలకు పరిమితమయ్యేది. వేదికపై ప్రదర్శనలు తిలకించేవారు. ఇప్పుడు అవి రేడియోల నుంచి ఆపై టెలీవిజన్లలో ఎంతో ఆదరిస్తున్నారు. టీవీ మాధ్యమాల్లో ఈ కళ ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తోంది. వినోదంతో పాటు సమాజంలో పేరుకుపోయిన మూఢనమ్మకాలను పారద్రోలడానికి ఉపయోగపడుతోంది. ప్రజల మానసిక ఒత్తిళ్లు, పలు రకాల వ్యాధులను దూరం చేయడానికి ఈ విద్య ఉపయోగపడుతోంది..

ఈ విద్యను నేటి తరం, ప్రభుత్వం ఎలా ఆదరిస్తోంది?

మా తరంలో ముగ్గురమే ఉండేవాళ్లం.. ఇప్పుడు జిల్లాలో మెజీషియన్ల సంఖ్య 70కి పెరిగింది. యువకులే కాదు యువతులు కూడా ఈ రంగం పట్ల ఆసక్తి చూపుతున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో, కళాశాలల్లో, ఇంజనీరింగ్ స్థాయిల్లో కూడా ఈ ప్రదర్శనలు పెరుగుతున్నాయి. ప్రభుత్వం కూడా ఈ విద్యకు చక్కటి ప్రోత్సాహం ఇస్తోంది. ప్రతిభావంతులను గుర్తించి అవార్డులు కూడా ఇస్తుంది. ఈ కళ ద్వారా వివిధ ప్రభుత్వ పథకాలను కూడా ప్రచారం చేసేలా ప్రోత్సహిస్తోంది. ఈ ప్రోత్సహం వల్ల ఇంద్రజాలం గ్లామర్ పెరుగుతోంది.

45ఏళ్ల ఇంద్రజాల అనుభవంలో ఇంకా మీ లక్ష్యాలేమిటి?


ఈ రంగంపై ఉన్న మక్కువతో ఉద్యోగాన్ని కూడా వదిలాను. ఇప్పటి వరకు వందలాది అవార్డులు పొందా. దేశ, విదేశాల్లో ప్రదర్శనలు ఇచ్చా. అందుకే ప్రపంచంలో 16ప్రపంచరికార్డులను సాధించగలిగాను. మల్టీ టాలెంట్‌గా ఇది గుర్తింపు పొందాలన్నదే నా లక్ష్యం. ప్రజల్లో మూఢభావాలను తొలగించడం, ప్రభుత్వ కార్యక్రమాలను తేలిగ్గా అర్థమయ్యేలా వివరించడం వంటి వాటి ద్వారా ఈ కళను ఉపయోగించుకోవాలనేదే నా లక్ష్యం. ఇప్పటికే పలు వ్యాసాలు, పుస్తకాలు రాశాను. ఎక్కువ మంది ఔత్సాహికులు ఈ రంగంలో స్థిరపడి బహుళ ప్రతిభావంతులుగా ఎదగాలనేదే నా లక్ష్యం.

- ఆధునిక విధానంతో పెట్టెల్లో గుడ్డు పీతల సాగు
- ప్రయోగాత్మకంగా తీరంలో ప్రారంభం
- మూడు నెలల్లో చేతికొస్తున్న పంట

గుడ్డు పీత.. వెరీ గుడ్..



నరసాపురం టౌన్ : నరసాపురం తీరంలో పీతల సాగును అధునిక టెక్నాలజీతో చేపడుతూ మార్కెట్‌కు అనుగుణంగా రైతులు నాణ్యమైన ఉత్పత్తులు చేపడుతున్నారు.. చెన్నై, ముంబై సముద్ర తీరాల్లో మాదిరిగా చెరువుల్లో కాకుండా పెట్టెల్లో పెట్టి సాగు చేస్తున్నారు.. ఈ విధానం వల్ల పీతను వైరస్ బారి నుంచి రక్షించుకోవచ్చు.. మూడు నెలల్లోనే పంట చేతికొస్తుంది. అధిక దిగుబడిను కూడా సాధిస్తున్నారు. ప్రస్తుతం గుడ్డు పీతలకు విదేశీ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. చుట్టూ రొయ్య, చేపల చెరువులు ఉండటం వల్ల పీతల సాగుకు వైరస్ సోకుతోంది. ఈ కారణంగా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారు. వాతావరణం అనుకూలంగా ఉన్నప్పటికీ తీరంలో సాగు వైపు ఆసక్తి చూపడం లేదు. అయితే ఇటీవల సాగులో కొత్త విధానం అమల్లోకి వచ్చింది. పీత పిల్లలను ప్లాస్టిక్ బాక్స్‌లో పెట్టి అందులో నీరు పోస్తున్నారు. ఆ బాక్స్‌ను తిరిగి చెరువులో పెడుతున్నారు. ప్రతి రోజు యథావిధిగా దానికి మేత వేస్తున్నారు. ఇటు ఆక్సిజన్‌తో పాటు ఎండ తగిలేలా చర్యలు తీసుకుంటున్నారు. దీని వల్ల గుడ్డు పీత త్వరగా బరువు పెరుగుతోంది. బాక్స్‌లో ఒకే పీత ఉండటం వల్ల వైరెస్ సోకే ప్రమాదం చాలా తక్కువ. ఈ కారణంగా పీత ఎదుగుదలతో పాటు దిగుబడి కూడా బాగుంటుంది.. ఇటీవల కాలంలో కృష్ణా జిల్లాలో కూడా కొందరు రైతుల ఈ కొత్త విధానం సాగుపై మొగ్గు చూపుతున్నారు. దీన్ని గుర్తించి తీర ప్రాంత రైతులు ప్రయోగాత్మకంగా తూర్పుతాళ్లు గ్రామంలో ప్రారంభించారు. సుమారు 3వేల ఏకరాల్లో ఈ పంటను పండిస్తున్నారు. ఏకరాకు రూ.50 వేలు ఖర్చవుతోంది. అనుకున్న స్థాయిలో దిగుబడి సాధిస్తే రూ.2 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది.



విదేశీ మార్కెట్‌లో మంచి డిమాండ్..

ప్రస్తుతం పీతకు విదేశీ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. బరువును బట్టి గ్రేడింగ్ చేస్తున్నారు. 800 గ్రాములు పైబడి ఉంటే దాన్ని ఏ గ్రేడ్‌గా గుర్తించి రూ.1050గా చెల్లిస్తున్నారు. అదే 500 లోపు ఉంటే కేజీ రూ.750 నుంచి రూ.550 వరకు ధర పలుకుతోంది. ప్రస్తుతం సింగపూర్, థాయ్‌లాండ్, మలేషియా వంటి దేశాల్లో మంచి డిమాండ్ ఉంది. దీంతో ఎగుమతి దారులు ముందుగానే రైతులతో బేరాలు కుదుర్చుకుంటున్నారు. రెండు నెలల దాటిన పంటకు అడ్వాన్స్ కూడా చెల్లిస్తున్నారు. దీంతో మరికొంత మంది రైతులు ఈసాగు చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు.

కొత్త సాగుపై రైతులకు శిక్షణ



పెట్టెల్లో పెంపకంపై తీర ప్రాంత రైతులకు శిక్షణ ఇస్తున్నారు. సోకే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రతలు, ఆక్సిజన్, ఉష్ణోగ్రతలు ఎలా ఉండాలి వంటి వాటిపై అవగాహన కల్పిస్తున్నారు. ఇటు మత్స్య శాఖ కూడా సబ్సిడీపై బాక్స్‌లను అందిస్తోంది. అంతే కాకుండా నాణ్యమైన సీడ్‌ను కూడా సిఫారస్సు చేస్తోంది.

రమణ కుమార్, మత్స్యశాఖ ఏడీఈ

ప్రయోగాత్మకంగా బాక్స్‌ల్లో సాగు



ప్రయోగాత్మకంగా అర ఎకరంలో వంద బాక్స్‌లు పెట్టి సాగు చేశా. మూడు నెలల్లో మంచి దిగుబడి సాధించా. ఎకరాకు 500 వరకు బాక్స్‌లు పెట్టుకోవచ్చు. అయితే బాక్స్‌లు ఖరీదు ఎక్కువ. ఈ కారణంగా మొదటి సారి పెట్టుబడి ఎక్కువవుతుంది. దీని వల్ల కొంత ఇబ్బందే..

కరింశెట్టి సుబ్బారావు, తూర్పుతాళ్లు

సబ్సిడీపై బాక్స్‌లు ఇవ్వాలి : కె.గోవిందరాజు



ప్రభుత్వం సబ్సిడీపై బాక్స్‌లు అందించాలి. ఇలా సరఫరా చేస్తే తీరంలో ఈ సాగు చేసేందుకు మరింత ఎక్కువ మంది రైతులు ముందుకొస్తారు. చాలా మందికి పీతల సాగుపై అవగాహన ఉంది. అయితే కొన్ని సూచనలు, సలహాలు, జాగ్రత్తలు మత్స్యశాఖ అధికారులు తెలియజేయాలి. అలాగే మార్కెట్ సదుపాయం కల్పించాలి.

తాగునీరు వృథా..

ప్రభుత్వం ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా ప్రజల్లో చైతన్యం లేకపోతే అవి నిరుపయోగమనే చెప్పాలి. ఒక పక్క అధికారులు భూగర్భ జలాలను పెంచాలి, ప్రతీ వర్షపునీటి ఒరుసు పటి భూగర్భ జలాలను సంరక్షించాలని, తాగునీటిని వృథా చేయరాదని నినాదాలు కేవలం ప్రకటనలకే పరిమితమయ్యాయి తప్ప ఆచరణకు సాధ్యపడటం లేదనే చెప్పవచ్చు. ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం పక్కనే పంచాయతీ వారు ఏర్పాటు చేసిన పబ్లిక్ కుళాయి నీరు వృథాగా నిలిచిపోయి బట్టలు ఉతకడం నుంచి అన్ని రకాల పనులు అక్కడే చేస్తున్నప్పటికీ ఆ శాఖాధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. నీటి పొదుపు పై ప్రజలకు అవగాహన కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. **- గోపాలపురం**





బెల్టు తీస్తాం

◆ జిల్లావ్యాప్తంగా రంగంలో దిగిన ఎక్సైజ్ బృందాలు ◆ మండలానికి ఒక ప్రత్యేకాధికారి

◆ నిబంధనలు కచ్చితంగా అమలు : ఎక్సైజ్ డీసీ భాస్కరరావు

ఏలూరు సిటీ: జిల్లాలో మద్యం బెల్ట్ షాపులను నిర్మూలించడానికి ఎక్సైజ్ శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది. ప్రతీ మండలానికి ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. శనివారం నుంచి ప్రత్యేక బృందాలు రంగాలోకి దిగాయి. పలు గ్రామాల్లో మద్యం దుకాణాలు పరిశీలించారు. ప్రధానంగా బెల్టు షాపుల నిర్వహణపై దృష్టి సారించారు. ఇప్పటికే జిల్లాలో 184 బెల్ట్ దుకాణాలపై కేసులు నమోదు చేశారు. బెల్ట్ షాపులతో ప్రత్యక్షంగా సంబంధాలున్నాయని ఎక్సైజ్ శాఖ అధికారుల పరిశీలనలో తేలడంతో జిల్లాలో 9 మద్యం దుకాణాల లైసెన్సులను సస్పెండ్ చేశారు. శనివారం నుంచి నిత్యం నిఘా ఉంచుతారు.

మండలానికో ప్రత్యేకాధికారి

ఎక్సైజ్ నేరాలు అరికట్టటానికి మండలానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించారు. సీఐ నుంచి హెడ్ కానిస్టేబుల్ స్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేకాధికారులుగా నియమించారు. వారిపై పర్యవేక్షణకు సీనియర్ అధికారులతో ఒక ప్రత్యేక బృందాన్ని నియమించారు. జిల్లాలో 13 ఎక్సైజ్ సర్కిల్స్ ఉండగా ఒక్కొక్క బృందం మూడు సర్కిల్స్‌ను పర్యవేక్షిస్తుంది. జిల్లా వ్యాప్తంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ పర్యవేక్షిస్తారు. మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి బెల్ట్‌షాపులు నిర్వహించకుండా చర్యలు చేపడతారు.

పాత నేరస్తుల వివరాలు సేకరణ

ఎక్సైజ్ నేరాలకు పాల్పడుతున్న వారితో పాటు, బెల్ట్ షాపులు నిర్వహించేవారు, పాత నేరస్తులు, అనధికారికంగా మద్యం విక్రయించేవారి వివరాలు సేకరించి డేటాబ్యాంక్ తయారు చేస్తారు. వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తారు. వారిలో మార్పులు తీసుకువచ్చి ఈ వృత్తి నుంచి వేరే వృత్తిలోకి మళ్ళించటానికి ఎక్సైజ్ శాఖ చర్యలు చేపడుతుంది. ఎక్సైజ్ అధికారులు క్షేత్రస్థాయిలో పాతనేరస్తుల వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. వారి కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు.

129 మంది ఫిర్యాదు

ఎక్సైజ్ శాఖ ఏర్పాటుచేసిన పీపుల్స్ ఫస్ట్ యాప్ ఫిర్యాదుల విభాగానికి 129 మంది ఫిర్యాదు చేశారు. జిల్లాలో బెల్ట్ షాపులు ఉన్నాయని, చాలా ప్రాంతాల్లో జనావాసాల మధ్య మద్యం దుకాణాలు, బార్లు ఏర్పాటు చేస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు అందాయి. 127 ఫిర్యాదులను ఇప్పటికే ఎక్సైజ్ శాఖాధికారులు పరిష్కరించినట్లు చెబుతున్నారు. టి.నరసాపురం,ఉండి గ్రామాల నుంచి వచ్చిన రెండు ఫిర్యాదులు పరిష్కరించాల్సి ఉంది.

423 మద్యంషాపులు ఏర్పాటు

ఈ ఏడాది మద్యం దుకాణాల ఏర్పాటులో గందరగోళం నెలకొంది. జనావాసాల మధ్యం దుకాణాలు ఏర్పాటు చేయవద్దని ప్రజల నుంచి వ్యతిరేకత రావడం, ఎక్కడ కక్కడ మహిళలు ఆందోళన నిర్వహించడంతో మద్యం దుకాణాలు, బార్లు ఏర్పాటులో జాప్యం జరిగింది. లైసెన్సు పిరియడ్ ప్రారంభమై 42రోజులైనా పూర్తిస్థాయిలో మద్యం దుకాణాలు, బార్లు ఏర్పాటుకాలేదు. 474 మద్యం దుకాణాలకు 423 మద్యం దుకాణాలు ఏర్పాటు చేశారు. 38 బార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 30 బార్లు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే 51 మద్యం దుకాణాలు, 8 బార్లు ఏర్పాటు కాలేదు.

బెల్ట్ షాపులు నిరోధిస్తాం

జిల్లాలో బెల్ట్ షాపులు నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపట్టాం. ప్రజలకు ఇబ్బంది కలిగేవిధంగా దుకాణాలు, బార్లు ఏర్పాటుచేసి ఉంటే వాటిని పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. మద్యం దుకాణాలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు, బార్లు ఉదయం 10గంటల నుంచి రాత్రి 11గంటల వరకు తెరచి ఉంచవచ్చు. నిర్వాహకులు సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవు.



వైబి భాస్కరరావు, ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్

ప్రైవేటు విద్యను చట్టబద్ధం చేయొద్దు

ఏపీటీఎఫ్ డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న వరప్రసాద్

ఏలూరు అర్బన్: విద్యారంగంలో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల దోపిడీని చట్టబద్ధం చేసేందుకు చర్యలు చేపడుతున్నారని ఏపీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ ఆరోపించారు. జిల్లా శాఖ సబ్ కమిటీ సమావేశం శనివారం ఏలూరులో జరిగింది. పాండురంగ వరప్రసాద్ మాట్లాడుతూ స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల చట్టం-2017 ను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మునిసిపల్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమం కొనసాగించాలన్నారు. ఉమ్మడి సర్వీసురూల్స్ పరిధిలోకి ట్రైబల్, మున్సిపల్ టీచర్లను కూడా తీసుకువచ్చి ఏకీకృత సర్వీసు నిబంధనలను త్వరితగతిన అమ లు చేయాలన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత లేకుండా చేస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను రద్దుచేసి పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలన్నారు. రాష్ట్ర కార్యదర్శి ఐ.రాజగోపాల్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్‌సీ బకాయిలను వెంట నే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రసాదరావు, బీఏ.సాల్మన్‌రాజు మాట్లాడుతూ జూనియర్ కళాశాలల అధ్యాపకులుగా స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులకు ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వపాఠశాలల పరిరక్షణకు టీచర్లు సమష్టితత్వంతో పనిచేస్తేనే సాధ్యమవుతుందన్నారు. బదిలీ ఉత్తర్వులు పొందిన టీచర్లను రిలీవ్ చేసేందుకు విద్యాశాఖ తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వైద్య శాఖలో నకిలీలలు

నకిలీ నియామక పత్రాలతో ఉద్యోగాలు..?

మరోదఫా విచారణకు రానున్న ఉన్నతాధికారులు

ఏలూరు అర్బన్: వైద్య సిబ్బంది నియామకాల్లో అక్రమాలు, నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న జిల్లా వైద్యఆరోగ్యశాఖలో మరిన్ని అక్రమాలు వెలుగు చూస్తున్నాయి. ఇటీవల విధుల నుంచి తొలగించిన హెల్త్ అసిస్టెంట్‌లలో అనర్హులైన నలుగురైదుగురిని గుట్టుచప్పుడు కాకుండా విధుల్లోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయం కూడా లోకాయుక్తకు అందిన ఫిర్యాదులో ఫిర్యాదుదారులు పేర్కొన్నట్లు తెలిసింది.

గతంలో జరిగిన వైద్యసిబ్బంది నియామకాల్లో మెరిట్ ప్రాతిపదికన ఉద్యోగాలకు ఎంపిక చేసిన అభ్యర్థుల్లో ఒకరు కొన్ని కారణాల వల్ల నిర్ణీత గడువులోగా విధుల్లో చేరలేదు. నిబంధనల ప్రకారం అతడిని ఎంపిక జాబితా నుంచి తొలగించారు. అదే అభ్యర్థి నాలుగునెలల అనంతరం తనను విధుల్లోకి తీసుకోవాలంటూ పెట్టుకున్న అభ్యర్థనను కలెక్టర్ తిరస్కరించారు. కలెక్టర్ తిరస్కరించిన సదరు అభ్యర్థికి జిల్లా వైద్యాధికారి కార్యాలయ ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు ఉద్యోగులు గుట్టుచప్పుడు కాకుండా పోస్టింగ్ ఉత్తర్వులు ఇచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అతడితో పాటు మరి కొందరు అనర్హులు అక్రమమార్గంలో ఇ-ఫైలింగ్ విధానంలో ఉద్యోగ నియామక పత్రాలను సృష్టించి విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. నకిలీ నియామక పత్రాలతో ఉద్యోగాల్లో చేరి కొనసాగుతున్న విషయాలన్నీ జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో కీలకంగా వ్యవహరించే ఇరువురు వ్యక్తులకు తెలియడంతో సొమ్ములు పిండేసినట్లు సమాచారం. నకిలీ నియామక పత్రాల బాగోతం వెలుగులోకి వస్తే నష్టపోయేది సంబంధిత అభ్యర్థులే తప్ప తమకు ఇబ్బందులు కలగవన్న ధీమాతోనే ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం. నకిలీ నియామక పత్రాలతో ఉద్యోగాల్లో కొనసాగుతున్న వారిపై కూడా విచారణ చేపట్టే అవకాశాలున్నాయి. శుక్రవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో విచారణ చేపట్టిన వైద్య ఆరోగ్యశాఖ ప్రాంతీయ సంచాలకులు (ఆర్‌డి), డిప్యూటీ డైరెక్టర్ నేతృత్వంలోని బృందం అక్రమ నియామకాలపై కూడా దృష్టిసారించనుందని సమాచారం. ధ్రువీకరించేందుకు జిల్లా వైద్యాధికారి కార్యాలయ వర్గాలు అందుబాటులో లేవు.

రేపు సబ్ జూనియర్ బాలుర ఫుట్ బాల్ జట్టు ఎంపిక

ఏలూరు రూరల్: సబ్ జూనియర్ బాలుర ఫుట్ బాల్ జట్టు ఎంపిక ఏఎస్ఆర్ స్టేడియంలో సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఫుట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి బెల్లకొండ సుబ్బారావు తెలిపారు. అనంతపురం జిల్లాలో జరిగే అంతర్ జిల్లా పోటీల్లో తలపడతారు.

16న టెన్నికాయిట్ సబ్ జూనియర్స్ ఎంపిక

సెయింట్‌థెరిస్సా కళాశాలలో జిల్లా టెన్నికాయిట్ సబ్ జూనియర్స్ ఎంపిక 16న నిర్వహిస్తున్నట్లు వివిఎస్ రామ్‌ప్రసాద్ తెలిపారు.

పాఠశాలల్లో కృష్ణాష్టమి సందడి

ఏలూరు అర్బన్: శాంతినగర్ శ్రీచైతన్య టెక్నోస్కూలులో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలబాలికలు రాధాకృష్ణుల వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ మాధవ్, అకడమిక్ డీన్ సిహెచ్ ఉదయ్‌భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బాలాజీనగర్‌లోని శ్రీచైతన్యస్కూలులో ప్రిన్సిపాల్ ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి కొట్టడం కార్యక్రమాలు నిర్వహించారు. స్కూల్ డీన్ పెద్దిరాజు, ఇన్‌ఛార్జి మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఘాటెక్కిన ఉల్లి

రైతు బజార్‌లో కిలో రూ.30
బహిరంగ మార్కెట్‌లో రూ.50



ఏలూరు టూటౌన్: వంటింట్లో ఉల్లి ఉండాలంటే జేబుకు చిల్లు పడుతుంది. 15 రోజుల క్రితం వరకు 10, 12 రూపాయలున్న ఉల్లిపాయలు దాదాపు 50 రూపాయలకు చేరింది. రైతు బజార్‌లో రూ. ధర పలుకుతుండగా బహిరంగ మార్కెట్‌లో రూ.40 నుంచి రూ. 50 వరకు విక్రయిస్తున్నారు. 15 రోజుల నుండి ప్రతీరోజూ ఎంతో కొంత ధర పెరుగుతూనే ఉంది. ఎందుకు పెరుగుతుందో ప్రజలకు అర్థంకావడంలేదు. కొంతమంది ఉత్పత్తి తగ్గిందని, మరికొంతమంది డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు. ఉల్లిపాయలు ఎక్కువగా ఉత్పత్తి చేసే పశ్చిమబెంగాల్, మహారాష్ట్రతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గిందని, కోల్‌కతాలో డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.

హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఉన్న ఉల్లిపాయలన్నింటిని గోడౌన్లలో దాచి ధర పెంచుతున్నారని కొందరు చెబుతున్నారు. అధిక లాభాలు దండుకోవడానికి ఏటా ఇలాగే చేస్తారని వినియోగదారులు మండిపడుతున్నారు. రెండు నెలల క్రితమే ఉల్లిపాయలన్నింటిని గోడౌన్లకు వ్యాపారులు తరలించినట్టు తెలుస్తుంది. అధికారులు తగిన చర్యలు చేపట్టి ఉల్లి ధరలు తగ్గే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు. నిత్యావసర వస్తువులు పెరగకుండా ధరల నియంత్రణకు చట్టం తేవాలని అభిప్రాయపడుతున్నారు.


ధన గణపతి అలంకారం


అష్టలక్ష్మీ హోమం నిర్వహిస్తున్న పండితులు


ఊరేగుతున్న గణాచార్యులు

సౌభాగ్యలక్ష్మి ఆలయంలో అష్టలక్ష్మి హోమం

ఏలూరు రూరల్: సత్రంపాడు విద్యా గణపతి సుబ్రహ్మణ్యేశ్వర సమేత సౌభాగ్యలక్ష్మి ఆలయ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. ఆలయ అర్చకుడు వారణాశి రాఘవేంద్ర శర్మ ఆధ్వర్యంలో గోపూజ, తదుపరి మహాగణాధిపతి పూజ, 108 కలశాలతో సముద్ర, నదీ జలాలు, 54 రకాల సుగంధ ద్రవ్యాలతో మహా పంచామృత అభిషేకం నిర్వహించారు. భక్తి శ్రద్ధలతో అష్టలక్ష్మి హోమం నిర్వహించారు. అనంతరం ఆలయ అష్టదిక్పాలక బలిహరణ, కుంభ నివేదన, మహాకుంభాభిషేకం, పూర్ణాహుతి నిర్వహించారు.

ధన గణపతి..

సత్రంపాడు లక్ష్మీగణపతి ఆలయంలో శనివారం స్వామిని ధన గణపతిగా అలంకరించారు. ఉదయం అర్చకులు విశేష పూజలు నిర్వహించి పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. సప్తవర్ణ పుష్పాలతో అర్చన చేశారు.

లక్ష్మీగణపతిస్వామి చవితి నవరాత్రి మహోత్సవాలను ఈ నెల 25 నుంచి సెప్టెంబర్ 2 వరకు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. 2న సిద్ధి బుద్ధి సమేత లక్ష్మీగణపతి కళ్యాణం ఘనంగా నిర్వహించనున్నట్టు తెలిపారు. సందర్భంగా ఉత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు.

గంగానమ్మ సంబరం

మండలంలోని సత్రంపాడులో గంగానమ్మ సంబరం వైభవంగా నిర్వహిస్తున్నారు. శనివారం గ్రామంలోని పలు వీధుల్లో గంగానమ్మ, పోతురాజుబాబు ఊరేగింపు జరిగింది. ఈ నెల 11 నుంచి ప్రారంభమైన గంగానమ్మ సంబరాల్లో ఉదయం అమ్మవారికి కుంభం పోసి పవిత్ర జలాలతో స్నానం చేయించి ఊరేగింపు నిర్వహించారు. సౌభాగ్యలక్ష్మినగర్, బ్యాంకు కాలనీ, మండావారివీధి, ఎన్‌టిఆర్ విగ్రహం ఏరియాల్లో మేళతాళాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించారు. ఆదివారంతో సంబరాలు ముగుస్తాయి. కార్యక్రమంలో గంగానమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రేపు కృష్ణాష్టమి సంబరాలు

యాదవ మహాసభ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించనున్నట్టు సంఘం నగర అధ్యక్షుడు పిలగల ప్రకాశరావు చెప్పారు. చిన్నారుల శ్రీకృష్ణుని వేషధారణ, కోలాటం, భారీ బైక్ ర్యాలీ, సాయంత్రం ఎమ్మెల్యే బడేటి బుజ్జి ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితుడిగా సినీ హీరో నిఖిల్ సిద్ధార్థ్ పాల్గొంటారన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. గౌరవ అధ్యక్షుడు నెరుసు సూర్యారావు, కొలుసు సురేష్, కిలారు బుజ్జి, మల్లిపూడి రాజు, కొమ్మా నాగరాజు, గొరిపర్తి కాశీ, వీర్ల ప్రసాద్, ఎన్.నాగేశ్వరరరావు పాల్గొన్నారు.

శాంతిమార్గంలో పయనించాలి


చర్చి ప్రారంభ సభలో ప్రసంగిస్తున్న దైవాశీర్వాదం

ఏలూరు రూరల్: ఏసుక్రీస్తు చూపిన శాంతిమార్గంలో ప్రతీ ఒక్కరూ పయనించాలని కృష్ణాగోదావరి (కోస్టల్ ఆంధ్ర) అధ్యక్ష ఖండ పీఠాధిపతి గోవాడ దైవాశీర్వాదం అన్నారు. గవరవరంలో ఐసీఐ చర్చి శనివారం ఆయన ప్రారంభించారు. ప్రపంచ దేశాలు సమాధానం కోసం ఎదురుచూస్తున్నాయని, కుటుంబంలోనే సమాధానం లేకపోతే నరకప్రాయం అవుతుందన్నారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆచరణదాయకమన్నారు. చిన్నారులు క్రైస్తవ గీతాలను ఆలపించారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు చోడగిరి విజయ్‌కుమార్, కొత్తపల్లి బాబూరావు, పి.ఆనందరావు, బయ్యారపు అప్పారావు, జి.జాన్, బి.రాజేశ్వరరావు, చర్చి పాస్టర్ శ్యాంసన్ సతీష్, సభ్యులు టి.సురేష్‌కుమార్, క్రైస్తవ మహిళలు పాల్గొన్నారు.

నేరము-శిక్ష



ఇళ్లకు పోలీసు శాఖ 'సాంకేతిక' భద్రత

ఎన్.రాజశేఖర్, సీఐ, టౌన్ సర్కిల్

'లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్)లో ఇంటి గలవారు నమోదు కావాలి. ఆండ్రాయిడ్ ఫోన్‌లో ప్లేస్టోర్ ద్వారా ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. దానిలో పూర్తి చిరునామా, డోర్ నెంబర్, ఇతర వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ విధంగా రిజిష్టర్ అయినవారు ఎప్పుడైనా ఎక్కడ నుంచైనా ఇంటి సభ్యులు తాళం వేసి ఊరు వెళ్ళేటప్పుడు పోలీసులకు ఈ యాప్ ద్వారా రిక్వెస్ట్ పెడితే వెంటనే వచ్చి ఆ ఇంటికి సీసీ కెమెరాలను బిగిస్తారు. వారు ఎప్పుడు వెళ్ళేది, ఎప్పుడు వచ్చేది స్పష్టంగా తెలియచేయాలి. పోలీస్‌స్టేషన్‌కు వచ్చి చెప్పాల్సిన అవసరం లేదు. కేవలం ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ ద్వారానే రిక్వెస్ట్ పెట్టాలి. ఇంటికి పూర్తి భద్రత ఉంటుంది. నేరాలను అరికట్టవచ్చు. అందరూ రిజిష్టర్ అయ్యి తమ ఇళ్ళకు భద్రత కల్పించుకోవచ్చు.'

● ఏలూరు క్రైం

18న లక్ష గాజుల పూజ

ఏలూరు రూరల్: ఆర్‌ఆర్‌పేటలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 18న సాయంత్రం శ్రావణశుక్రవారం పురస్కరించుకుని లక్ష గాజుల పూజా మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కె.కిషోర్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ఒక్కొక్కరు రూ.100 టిక్కెట్ తీసుకుని పూజలో పాల్గొనాలని తెలిపారు.

ప్రజా సమస్యలపై కలిసి పనిచేయాలి


గ్రామసభలో ప్రసంగిస్తున్న వైస్ ఎంపీపీ, ఇన్‌చార్జి సర్పంచ్

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

ఏలూరు రూరల్: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ యంత్రాంగం నేరుగా ప్రజలతో మమేకం కావాలని వైస్ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు, సర్పంచ్ సూరత్తు నారాయణ పేర్కొన్నారు. శనివారపుపేట పంచాయతీ వద్ద ఉపాధి హామీ, సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామసభ నిర్వహించారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా ప్రజలకు పనులు కల్పించాలని, జాబ్ కార్డులు ఎక్కువగా ఇవ్వాలని సూచించారు. అనంతరం ఎన్‌ఆర్‌ఇజిఎస్ జిల్లా రీసోర్స్‌పర్సన్ మీనా గ్రామంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరు, ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. పింఛన్లు, ఉపాధి హామీ పనులు ఆమ్ ఆద్మీ బీమా, అటవీశాఖ, నర్సరీ విభాగాల్లో పనుల వివరాలను సేకరించారు. ఉపాధి హామీలో గత ఏడాది నుంచి ఈ ఏడాది మే వరకు 63 పనులకు పది లక్షలు చెల్లించినట్టు గుర్తించారు. 25 వర్మీ కంపోస్టు పనులు, 24 ఎన్‌టిఆర్ హౌసింగ్ స్కీమ్‌లు, 4 ఫీల్డ్ చానల్స్, ఐదు లెవెలింగ్ పనులు నిర్వహించారు. 168 జాబ్ కార్డులు ఉండగా 115 మందికి జాబ్‌కార్డులు అందించి పనులు నిర్వహించారు. వారం రోజుల నుంచి సంక్షేమ పథకాలు తీరుపై లబ్ధిదారుల ఇళ్లకు వెళ్ళి ప్రజాభిప్రాయ సేకరించామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ అనిల్‌కుమార్, ఎన్‌ఆర్ ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పథకం పేదలకు వరం

ఏలూరు రూరల్: చంద్రన్న బీమా పేదలపాలిట వరమని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నగర కార్యదర్శి ఆలూరి రవికుమార్ అన్నారు. స్థానిక 19వ డివిజన్‌లో మృతి చెందిన శ్రీలక్ష్మి తల్లికి చంద్రన్న బీమా నుంచి తొలుత మట్టి ఖర్చులకు రూ.ఐదు వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బీమా ఉంటే పేదలకు ధీమా ఉన్నట్టేనన్నారు. చంద్రన్న బీమా సభ్యురాలు పాల్గొన్నారు.

ప్రతీ కుటుంబానికి న్యాయం చేయాలి

ఏలూరు ఫైర్‌స్టేషన్: గరగపర్రు దళితులపై వెలి ఎత్తివేయాలని, ప్రతీ కుటుంబానికి న్యాయం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నగర అధ్యక్షులు కె.సుధీర్ డిమాండ్ చేశారు. గ్రామంలో వెలి ఎత్తివేయకుండా నష్టపరిహారం పేరుతో దళితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. 350 కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా కొంతమందికే చెల్లించారన్నారు. మంత్రులు, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు అన్నీ తెలిసి కూడా ఏమీ తెలియనట్టు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం తగదన్నారు.

ఎస్సీ, ఎస్టీ పోరాట వేదిక ఖండన

గోడు వినిపించుకుందామని గరగపర్రు దళితులు కలెక్టర్ వద్దకు వస్తుంటే పోలీసులు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని బీసీ సబ్ ప్లాన్, ప్రైవేటు రంగంలో రిజర్వేషన్ సాధన పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పి.ఆదిశేషు, కో-కన్వీనర్ పి.రామకృష్ణ ప్రశ్నించారు. అంబేద్కర్ విగ్రహాన్ని దళితులు కోరిన చోట ఏర్పాటు చేయాలని, ఉపాధి పనులు కల్పించాలని, భూమలను కౌలుకు ఇప్పించాలని, సాంఘిక బహిష్కరణను ఎత్తివేసి గ్రామంలో సాధారణ పరిస్థితులు నెలకొల్పేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





● మార్కెట్ ధరలు

ఏలూరు రైతు బజారులో
శనివారం నాటి
కూరగాయల ధరలు

కిలోల్లో..	రూ.
టమాటా	59-00
వంగ	20-00
బెండ	18-00
మిర్చి	28-00
కాకర	20-00
బీర	14-00
క్యాబేజి	20-00
క్యారెట్	38-00
దొండ	20-00
బంగాళదుంపలు	13-00
ఉల్లిపాయలు	30-00
దోస	14-00
ఆనప	12-00
పొట్లకాయ	12-00
అరటి	4-00
చిక్కుడు	32-00
గోరుచిక్కుడు	24-00
చామదుంపలు	30-00
మునగ	4-00
ఆకుకూరలు (కట్ట)	3-00
కంద	24-00
బీట్‌రూట్	36-00
కీరదోస	32-00
ఫ్రెంచ్‌బీన్స్	80-00
రైస్	34-00
కందిపప్పు	63-00
మినపప్పు	72-00
పెసరపప్పు	71-00
చింతపండు	100-00
ఆయిల్	59-00

- ఏలూరు టూటౌన్

హలో 'ఆంధ్రజ్యోతి'

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఏలూరు సిటీ	: 99854 01668
ఏలూరు అర్బన్	: 9848220735
ఏలూరు క్రైం	: 9848238482
ఏలూరు రూరల్	: 9441556656
ఏలూరు టూటౌన్	: 9247855290

సినిమా గైడ్ :

ఏలూరు:

విజయలక్ష్మి (వీ-మాక్స్-1)	నేనే రాజు.. నేనే మంత్రి
విజయలక్ష్మి (వీ-మాక్స్2)	గ్రీన్‌కార్డు
అంబికా స్ర్కీన్ 1	దర్శకుడు
అంబికా స్ర్కీన్ 2	జయ జానకి నాయక
అంబికా స్ర్కీన్ 3	టాయ్‌లెట్
మినీ సత్యనారాయణ	లై
సత్యనారాయణ	గౌతమ్‌నంద
సాయి బాలాజీ	జయ జానకి నాయక
బాలాజీ	లై
క్రాంతి	ఇదేం దెయ్యం

రక్తదానంతో ప్రాణదానం : ఆర్ఎస్ఆర్



రక్తదాతను అభినందిస్తున్న ఎమ్మెల్సీ సూర్యారావు

ఏలూరు క్రైం: రక్తదానం చేయడం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చని, ఇలాంటి సేవా కార్యక్రమానికి మాజీ సైనికులు రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని రెడ్‌క్రాస్ ఛైర్మన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. ఆలిండియా మాజీ సైనికులు, ప్రస్తుత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేశారు. ఛైర్మన్ రాము సూర్యారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎదుటివారి ప్రాణాలు నిలపడమే కాకుండా తమ శరీరంలో కూడా కొత్త రక్తం తయారై ఉత్సాహవంతగా జీవించగలరని అన్నారు. దేశానికి అత్యున్నత సేవలు చేసిన మాజీ సైనికులు ప్రస్తుతం ఆర్థిక లావాదేవీ కార్యకలాపాలతో ఎన్నో ఒత్తిళ్లతో ఉన్నప్పటికి వారు సేవ చేయాలనే పట్టుదలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని, వారిని అందరూ ఆదర్శంగా తీసుకుని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు గల వారు రక్తదానం చేయవచ్చన్నారు. మాజీ సైనిక ఉద్యోగుల కార్యదర్శి జీఎన్ఎస్.ప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని దేశంలో ఉన్న మాజీ సైనిక ఉద్యోగులందరూ అన్ని ప్రాంతాల్లో రక్తదానం చేస్తున్నారని, దీనిలో భాగంగా తాము కూడా రక్తదానం చేస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు. రక్తదానం చేసిన వారిని ఛైర్మన్ రాము సూర్యారావు అభినందించారు. మాజీ సైనికులైన బ్యాంకు ఉద్యోగులు పి.రమేష్, నూతనకుమార్, సుబ్బారావు(శ్రీరామ్‌నగర్ ఎస్‌బిఐ బ్రాంచ్), ఫిరోజ్, రాంప్రసాద్, సూర్యనారాయణ, ప్రసాద్, భాస్కర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రసాద్, జిల్లా రక్త సేకరణ అధికారి చిట్టిబాబు పాల్గొన్నారు.

ఉత్సాహంగా గ్రంథపాలకుల దినోత్సవం



వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలు

ఏలూరు అర్బన్: ఆదిత్య డిగ్రీ కళాశాలలో శనివారం గ్రంథపాలకుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ షేక్ మస్తాన్ మాట్లాడుతూ గ్రంథాలయ పితామహుడిగా పేరుగాంచిన ఎస్ఆర్ రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే గ్రంథపాలకుల దినోత్సవాన్ని నిర్వహిస్తారని వివరించారు. దేశంలో గ్రంథాలయ వృత్తిని ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. పుస్తక పఠనాన్ని ప్రతీ ఒక్కరూ అలవాటుగా మార్చుకోవాలన్నారు. లైబ్రేరియన్ పి.వీరభద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం గ్రంథాలయ రంగంలో అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయని, డిజిటల్ లైబ్రేరిలుగా రూపాంతరం చెందుతున్నాయన్నారు. పేపర్ వాడకాన్ని తగ్గిస్తూ ఇ-బుక్స్, ఇ-జర్నల్స్ వంటివి డిజిటల్ రూపంలో ఆవిష్కరించబడుతున్నాయి. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వపోటీలు నిర్వహించారు. విజేతలకు ఆదిత్య విద్యా సంస్థల ఛైర్మన్ ఎన్.శేషారెడ్డి, కార్యదర్శి ఎన్.దీపక్‌రెడ్డి, డైరెక్టర్ ఎన్‌వి.రాఘవరెడ్డి, కోఆర్డినేటర్ బిఇవిఎల్.నాయుడు, ఏవో ఆర్‌వివి రాజా బహుమతులు అందజేశారు.



నామినేషన్ దాఖలు చేస్తున్న అభ్యర్థులు

ఆటో యూనియన్ నామినేషన్లు

ఏలూరు టూటౌన్: ఏలూరు సిటీ, రూరల్ ఆటోయూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నికల్లో భాగంగా శనివారం నామినేషన్ల ప్రక్రియ ప్రారంభించారు. ఎన్నికల అధికారి యు.వెంకటేశ్వరరావు నామినేషన్లను స్వీకరించారు. ఆదివారం సాయంత్రం 5 గంటల్లోగా నామినేషన్లు స్వీకరిస్తామని వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం అధ్యక్ష పదవికి నూలు బలరాం, ఎన్.లీలాకృష్ణ, అరిమిల్లి వెంకటేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేశారు. కార్యదర్శి పదవికి నల్లా పాపినాయుడు, సీహెచ్.అమర్‌కుమార్, మీసాల సత్యనారాయణ నామినేషన్లు వేశారు. ఈనెల 18న ఎన్నిక జరగనుంది. ఓటు వేసేవారు డ్రైవింగ్ లైసెన్స్ గుర్తింపు కార్డుగా చూపాలన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ఏలూరు ఫైర్‌స్టేషన్: విద్యుత్ మరమ్మతుల కారణంగా ఆదివారం సరఫరా నిలిపివేయనున్నారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కోర్టు సెంటర్, ఫైర్‌స్టేషన్, ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్, విజయాబార్, కట్టా సుబ్బారావు వీధి, కెబి సింగ్ రోడ్డు, ప్రభుత్వాసుపత్రి, పానుగంటి వారి వీధి, ములిపుట్లవారివీధి ప్రాంతాల్లో విద్యుత్‌సరఫరా నిలిపివేస్తామని డిఇ కె.నాగేశ్వరరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

బయోమెట్రిక్ హాజరు నుంచి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలి

ఏలూరు టూటౌన్: బయోమెట్రిక్ హాజరు నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు మినహాయింపు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజా రామ్మోహన్‌రాయ్ కోరారు. అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. రాయ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలను బయోమెట్రిక్ హాజరు వేయాలని ఒత్తిడి చేయడం తగదన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళి హాజరు వేయాల్సి రావడంతో సమయం, డబ్బు వృథా అవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్న అమృతహస్తం పథకంలో లబ్ధిదారుల ఇంటికే రేషన్ పంపించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నగదు, కూరగాయలు, ఇతర సరుకులు ఇవ్వకుండా ఎలా వండిపెడతారని ప్రశ్నించారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ బకాయి వేతనాలు, అద్దెలు వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనం 10,500 రూపాయలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ.ప్రసాద్, ఎస్‌కె.షకీలాబాను, పి.అరుణ, యు.మేరీలత, వరలక్ష్మి, పద్మావతి, ఎం.మంగాయమ్మ, ఎస్.కె.నాగూర్ పాల్గొన్నారు.



నగరపాలక సంస్థ విప్ చాంబర్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బుజ్జి

మూడేళ్లలో ఎంతో అభివృద్ధి

ఎమ్మెల్యే బడేటి బుజ్జి

ఏలూరు ఫైర్‌స్టేషన్: అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో నగరాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే బడేటి కోట రామారావు(బుజ్జి) అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో నగరపాలక మండలి విప్ కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. రానున్న రెండేళ్లలో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే నగరాన్ని స్మార్ట్ సిటీగా ప్రకటించారని, దానికి సంబంధించిన నిధులు కూడా విడుదలయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. నగరంలో రోడ్లు, డ్రెయిన్లు అభివృద్ధి చేశామన్నారు. మృత్ పథకంలో భాగంగా ఇంటింటికి తాగునీరు అందిస్తున్నామన్నారు. ఇంకా ఆరు వేల మంచినీటి కనెక్షన్లు త్వరలో ఇస్తున్నామన్నారు. మేయర్, డిప్యూటీ మేయర్ చాంబర్లతోపాటు విప్ కార్యాలయం, ఫ్లోర్ లీడర్ కార్యాలయాన్ని కేటాయించామన్నారు. వారంతా ఇక్కడే ఉండి అధికారులతో అభివృద్ధి పనుల్లో పాలు పంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నాయుడు పోతురాజు, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, టీడీపీ నగర అధ్యక్షుడు కొల్లేపల్లి రాజు, ఏఎంసీ ఛైర్మన్ పూజారి నిరంజన్, కార్పొరేటర్లు దాకారపు రాజేశ్వరరావు, చోడే వెంకటరత్నం, బాలాజీ, వీరంకి త్రినాథ్, కేతినీడి భాస్కరరావు పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న ఎస్‌టీఎఫ్‌ఐ నాయకులు షేక్ సాబ్జి

ఎస్‌టీఎఫ్‌ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుక

ఏలూరు అర్బన్: స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్‌ఐ) 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్‌టీఎఫ్‌ఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు షేక్ సాబ్జి పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యారంగంలో డిటెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలనే ఆలోచన ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిటెన్షన్ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. విద్యను హక్కుగా చేయడానికి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు ఎస్‌టీఎఫ్‌ఐ ఆధ్వర్యంలో చేయడం జరిగిందన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్లను నియమించడానికి అవసరమైన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జయకర్, ఆర్.రవికుమార్, బి.గోపిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

అనాథలను ఆదుకోవాలి

ఏలూరు టూటౌన్: వివాహాలు, శుభకార్యాలకు వెచ్చించే సొమ్ములో కొంత మొత్తం అనాథలు, అనార్తుల కోసం కేటాయించాలని బీజేపీ నగర అధ్యక్షుడు నాగం శివ అన్నారు. ప్రేమాలయంలోని వృద్ధుల ఆశ్రమంలో శివ మనుమడు అశిరి హేమసూర్య పుట్టిన రోజు వేడుక శనివారం నిర్వహించారు. ఆశ్రమంలో రెండు సీలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. మరకా రామకృష్ణప్రసాద్, ఉలవల సాయి, నాగ సురేష్, కోలా శివ, జె.పవన్‌కుమార్, ఎం.శ్రీనివాసరావు, ప్రేమాలయం మేనేజర్ వి.రవీందర్‌రెడ్డి, ఎ.ఉషారాణి పాల్గొన్నారు.

మినీ లోకం



రాజకీయాల్లోకి వెళ్లకుండా ఇక్కడికి వచ్చారేంటి.. మిమ్మల్ని తీసుకోవడం కుదరదు!

సమాచారం..

ఉష్ణోగ్రతలు :	గరిష్ఠం	కనిష్ఠం
ఏలూరు	32	24
భీమవరం	34	26
తణుకు	32	26
తాడేపల్లిగూడెం	32	26
నరసాపురం	32	27
పాలకొల్లు	34	26
నిడదవోలు	32	25
కొవ్వూరు	32	26
జంగారెడ్డిగూడెం	32	26

ద్వారకా తిరుమల గదుల సమాచారం (ఖాళీలు)

టీటీడీసదనం	ఖాళీలేవు
రాణి చిన్నయమ్మారావు సదనం	ఖాళీలేవు
మావులేటి సదనం	ఖాళీలేవు
ఆళ్వార్ సదనం	ఖాళీలేవు
బాలాజీ సదనం	ఖాళీలేవు
ఆండాళ్ సదనం	ఖాళీలేవు
పద్మావతి సదనం	ఖాళీలేవు
ధర్మ అప్పరాయ సదనం	ఖాళీలేవు
కాటేజీలు	15

రాత్రి 8 గంటల వరకు అందిన సమాచారం

ఫోన్ నెంబర్ : 08829 271427

చికెన్ ధరలు

ఫారం ధర	77.00
లైవ్ రిటైల్	91.00
విత్ స్కిన్	127.00
స్కిన్ లెస్	150.00

గుడ్డు ధర ఒక్కింటికి రూ. 3.52

బంగారం, వెండి ధరలు (నరసాపురం)

24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	29,840
22 క్యారెట్ల బంగారం (10 గ్రాములు)	27,458
వెండి (కేజీ)	40,253

అపరాల ధరలు (తాడేపల్లిగూడెం)

	కిలో ధర
కందిపప్పు (నెంబర్ వన్)	రూ. 65
మినపప్పు	రూ. 65
శనగపప్పు	రూ. 75
వేపుడు శనగపప్పు	రూ. 90
పెసర పప్పు	రూ. 70

పాత్రికేయుల సంక్షేమానికి బీమా సౌకర్యం

కలెక్టర్ కాటంనేని భాస్కర్



పాత్రికేయులకు ఇన్సూరెన్సు కార్డులు అందజేస్తున్న కలెక్టర్

ఏలూరు రూరల్: ప్రతి మనిషికి ఆరోగ్యం, ఆర్థిక భద్రతకు బీమా సౌకర్యం అవసరమని, ముఖ్యంగా విధి నిర్వహణలో నిరంతరం పనిచేసే పాత్రికేయుల సంక్షేమం కోసం ప్రభుత్వం సబ్సిడీపై బీమా సౌకర్యం కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం ఏపీయూడబ్ల్యూజె, ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో పాత్రికేయులకు ఆరోగ్య బీమా కార్డులను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భాస్కర్ మాట్లాడుతూ పేదవర్గాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని సీఎం చంద్రబాబు చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టారని చెప్పారు. రాష్ట్రంలో జర్నలిస్టులను ఆదుకోవడానికి ప్రభుత్వం అక్రిడిటేషన్‌తో సంబంధం లేకుండా ప్రతి జర్నలిస్టుకు బీమా సౌకర్యాన్ని కల్పిస్తోందన్నారు. ఈ పథకంలో జర్నలిస్టులు 198 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం మరో 198 రూపాయలు జతచేసి బీమా కంపెనీకి ప్రీమియం చెల్లిస్తుందని, ప్రమాదవశాత్తు మరణిస్తే జర్నలిస్టు కుటుంబానికి రూ. 10 లక్షలు బీమా పరిహారం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జీవీఎస్ఎన్ రాజు, మాణిక్యాలరావు, డీపీఆర్వో ఆర్‌వీఎస్ రామచంద్రరావు, ఏపీఆర్వో దుర్గాప్రసాద్, నాయకులు రామాంజనేయులు, మురళీకృష్ణంరాజు, రాంబాబు, మంత్రిప్రగడ శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

రోజుకో నియోజకవర్గం నుంచి కార్యకర్తలతో చలో కిర్లంపూడి

కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి



మాట్లాడుతున్న కాపునాడు జిల్లా అధ్యక్షుడు చినమిల్లి

నిడమర్రు (గణపవరం): మాజీ మంత్రి, కాపునాడు రాష్ట్ర నాయకుడు ముద్రగడ పద్మనాభం వెనుక కాపు కులస్థులు లేరని హోంమంత్రి నిమ్మకాయల చిన్నరాజప్ప ఆరోపణలు నిరూపించేందుకు హౌస్ అరెస్ట్ నుంచి ముద్రగడను విడుదలచేసి చూడాలని కాపునాడు జిల్లా అధ్యక్షులు చినమిల్లి వెంకట్రాయుడు సవాల్ విసిరారు. శనివారం భువనపల్లిలో ఛలో కిర్లంపూడి షెడ్యూల్‌ను వెంకట్రాయుడు విడుదల చేశారు. మండల కాపునాడు అధ్యక్షుడు సంకు కొండలరావునాయుడుతో కలిసి షెడ్యూల్‌ను విలేకర్లకు అందించారు. ఈ సందర్భంగా చినమిల్లి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన హామీలను అమలుచేయకుండా జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఈ నెల 15వ తేదీ నుంచి జిల్లాలోని 15 నియోజకవర్గాల నుంచి రోజుకో నియోజకవర్గం తరపున 300 కార్యకర్తలతో ఛలో కిర్లంపూడి వెళ్ళి ముద్రగడకు మద్దతు ప్రకటించనున్నామని చినమిల్లి వెంకట్రాయుడు తెలిపారు. 15న తాడేపల్లిగూడెం, 16న ఆచంట, 17న ఉండి, 18న పాలకొల్లు, 19న కొవ్వూరు, 20న భీమవరం, 21న తణుకు, 22న నిడదవోలు, 23న నరసాపురం, 24న ఉంగుటూరు, 25న ఏలూరు, 26న గోపాలపురం, 27న చింతలపూడి, 28 పోలవరం, 29 దెందులూరు నుంచి ర్యాలీగా కార్యకర్తలు కిర్లంపూడి వెళ్ళి ముద్రగడకు మద్దతు తెలుపుతారని వివరించారు.

రాష్ట్రస్థాయి క్రీడాపోటీలకు...
గురుకుల విద్యార్థి ఎంపిక



రంజిత్ కుమార్

పెదవేగి: ఈ నెల 19వ తేదీ నుంచి కడప జిల్లా ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయం విద్యార్థి కె. రంజిత్‌కుమార్ ఎంపికయ్యాడు. ఈ నెల 10వ తేదీన పెద తాడేపల్లిలో జరిగిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో 16 ఏళ్ళ విభాగంలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న రంజిత్‌కుమార్ జావెలిన్ త్రో, వెయ్యి మీటర్ల పరుగు పందేల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.సంజీవరావు, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. శ్యామ్‌ప్రసాద్, అధ్యాపకులు రంజిత్ కుమార్‌తోపాటు పీడీ శ్రీనివాసరావు, పీఈటీ రమణలను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రతిభను కనబర్చి విద్యాలయం కీర్తిని పెంచాలని కోరారు.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని...

భర్తపై హత్యాయత్నం
పోలీసుల అదుపులో నిందితులు



నిందితులను అరెస్ట్ చేసిన ఎస్‌ఐ ఐ.వీర్రాజు

ద్వారకాతిరుమల: వివాహేతర సంబంధంతో భర్తను హతమార్చాలనుకున్న భార్య పథకం పారలేదు. దీనికి సంబంధించి ఎస్‌ఐ ఐ.వీర్రాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని గుణ్ణంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోగల కప్పలగుంట గ్రామానికి చెందిన నక్కా వెంకన్నతో శివనాగలక్ష్మికి 15 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. ఇటీవల దూబచర్లకు చెందిన కోటపోతుల శివరామప్రసాద్‌తో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో భర్తను అడ్డు తొలగించుకోవాలని శివరామప్రసాద్‌కు చెప్పినట్టు తెలిపారు. దీంతో శివరామప్రసాద్ తన స్నేహితుడైన ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లి గ్రామానికి చెందిన బోడా నాగసూరిబాబుతో విషయం చెప్పాడు. దీంతో సూరిబాబు 20 వేల రూపాయలకు బేరం కుదుర్చుకుని మండలంలోని సిహెచ్ పోతేపల్లి గ్రామానికి చెందిన తన బంధువు అయిన నిట్టా అయ్యప్పస్వామికి విషయం తెలియజేశాడు. దీంతో నక్కా వెంకన్నను హతమార్చాలని పథకం వేశారు. ఈ నెల 5వ తేదీ రాత్రి నక్కా వెంకన్న పాలకేంద్రంలో పాలుపోసి ద్విచక్రవాహనంపై తిరిగి వస్తుండగా మార్గ మధ్యంలో అయ్యప్పస్వామి అతనిని కలిసి తన స్నేహితుడు తాగి పడిపోయాడని, అతనిని తీసుకురావడానికి సహకరించాలని వెంకన్నను కోరాడు. దీనిపై వెంకన్న తన ద్విచక్రవాహనంపై అయ్యప్పస్వామిని ఎక్కించుకుని పోలవరం కుడికాలువ వైపు వెళ్ళారు. అప్పటికే అయ్యప్పస్వామి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం వెంకన్నను సంఘటనా స్థలికి తీసుకువెళ్ళి అక్కడ ముందుగా దాచి ఉంచిన రాడ్డుతో తలపై, కాళ్ళపై తీవ్రంగా కొట్టాడు. వెంకన్న కేకలు వేయడంతో మృతి చెంది ఉంటాడని వదిలివేసి వెళ్ళారు. అయితే వెంకన్న అరుపులకు ఆ పక్కనే పొలాల్లో ఉన్న కొంత మంది సంఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో అతనిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదుచేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తుచేసి శివనాగలక్ష్మి, ఆమెకు సహకరించిన ముగ్గురిని అరెస్టుచేసి కోర్టుకు పంపినట్టు ఎస్‌ఐ తెలిపారు. వెంకన్నను మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనను ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇయర్ ఫోన్స్‌లో పాటలు వింటూ..

రైలు పట్టాలు దాటబోయి..

ఏలూరులో రైలు ఢీ కొని యువకుడి మృతి

ఏలూరుక్రైం : సెల్‌ఫోన్‌లోని పాటలను ఇయర్ ఫోన్స్ ద్వారా ఎక్కువగా వినడంతో చెముడు కూడా వచ్చింది. అయినప్పటికీ ఎక్కువ శబ్దంతో పాటలు వింటూనే ఉంటాడు. అలా వింటూ రైలు పట్టాలు దాటుతుండగా అదే సమయంలో రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. ఏలూరులోని కత్తేపువీధికి చెందిన సువ్వా శ్యాంకుమార్ (25) గతంలో వారి పూర్వీకుల నుంచి వస్తున్న వృత్తిగా ఏలూరు వెంకన్న చెరువు వద్ద కాటికాపరిగా చేసేవాడు. అతనికి ఇయర్ ఫోన్స్‌తో పాటలు ఎక్కువగా వినడం అలవాటు. కొన్నేళ్ళ నుంచి ఇదే విధంగా వినడంతో చెముడు వచ్చింది. ప్రస్తుతం కాటి కాపరి మాని వడ్రంగి పనులకు వెళ్తున్నాడు. శనివారం ఉదయం వడ్రంగి పనులకు వెళ్ళే నిమిత్తం ఏలూరు పవరుపేట వద్ద రైలు పట్టాలు దాటుతుండగా అదే సమయంలో ఒక రైలు అతనిని ఢీ కొంది. ఆ సమయంలో కూడా అతను సెల్‌ఫోన్ నుంచి ఇయర్‌ఫోన్స్ పెట్టుకుని పాటలు వింటున్నాడు. సమాచారం అందుకున్న ఏలూరు రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్.వి. జాన్సన్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించారు. మృతదేహాన్ని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

నాటు తుపాకులు ఉన్న ఐదుగురి అరెస్టు

టి.నర్సాపురం : అక్రమంగా నాటుతుపాకులు కలిగి ఉన్న ఐదుగురిని శనివారం అరెస్టు చేసినట్టు ఎస్‌ఐ కె. నాగేంద్ర ప్రసాద్ విలేకరులకు తెలిపారు. రెండు రోజుల క్రితం కేసు వెంకటేశ్వరరావు తన తండ్రిని కొందరు నాటు తుపాకీతో చంపారని చేసిన ఫిర్యాదు మేరకు కన్నప్పగూడెంకు చెందిన పాయం రవికిరణ్, బొచ్చులేటిగూడెంకు చెందిన కోర్సా రామచంద్రరావు, కొర్సా రవీంద్ర, కట్టం నక్షత్రం, మెట్టగూడెంకు చెందిన చిన్ని రాంబాబు అలియాస్ ఏసులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు నాటు తుపాకులను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

లింగపాలెం : అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని కేసు నమోదు చేసినట్టు ధర్మాజీగూడెం పోలీసులు తెలిపారు. మండలంలోని తమ్మిలేరు ప్రాంతం నుంచి శనివారం కామవరపుకోట మండలం సాగిపాడుకు చెందిన రెండు ట్రాక్టర్లు ఎటువంటి అనుమతులు లేకుండా తరలిస్తుండగా ధర్మాజీగూడెంలో పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ మేరకు ఎస్‌ఐ క్రాంతికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

చీటీ సొమ్ము

కట్టమన్నందుకు దాడి

మనస్తాపంతో చీటీ నిర్వాహకురాలి ఆత్మహత్యాయత్నం


ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీదేవి

ఏలూరుక్రైం : చీటీలు సొమ్ము తీసుకున్న మహిళ వద్దకు వెళ్ళిన చీటీల నిర్వాహకురాలిపై దాడి చేసి కొట్టడంతో అవమానంగా భావించి అధిక మోతాదులో నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నంకు పాల్పడింది. ఏలూరు తంగెళ్ళమూడి ప్రాంతం చోడిదిబ్బ ప్రాంతానికి చెందిన మడ్డి శ్రీదేవి (34) చీటీల వ్యాపారం చేస్తుంటుంది. ఆమె భర్త శివాజీ బ్యాటరీల వ్యాపారం చేస్తున్నాడు. వీరికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కొత్తపేట ఈ-సేవ కేంద్రం సమీపంలో ఫ్యాన్సీ షాపు నిర్వహిస్తున్న పి.నాగసత్యవతి అనే మహిళ శ్రీదేవి వద్ద నుంచి రూ.15 లక్షల 16 వేలు చీటీ సొమ్ము తీసుకుంది. ఆ సొమ్ము కట్టకపోవడంతో శ్రీదేవి శనివారం మధ్యాహ్నం వెళ్ళి నాగ సత్యవతిని అడిగింది. దీంతో నాగ సత్యవతి ఆమెపై దాడి చేసి కొట్టడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీదేవి ఇంటికి వచ్చి బ్లేడుతో తన చేతిని కోసుకోవడమే కాకుండా సూసైడ్ నోటు కూడా రాసి అధిక మోతాదులో నిద్రమాత్రలు మింగేసింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. వైద్యులు ఎంఎల్‌సీగా నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.

జిల్లాలో శనివారం రోడ్లు రక్తసిక్తమయ్యాయి.. వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా పలువురు గాయపడ్డారు..పెనుగొండ ఏఎంసీ వద్ద పెళ్లికి వెళ్తున్న వాహనం ఢీకొని పొలం వెళ్లి వస్తున్న రైతు మృతి చెందాడు..గజ్జరం గ్రామ సమీపంలో పిల్లలతో మార్కెట్‌కు వెళ్లి వస్తున్న వ్యక్తి సిమెంట్ లారీ ట్యాంకర్ ఢీకొనడంతో మృతి చెందాడు.. తాళ్ళపాలెం వద్ద ఆర్టీసీ బస్సును లారీ వెనుక నుంచి ఢీకొనగా పలువురు ప్రయాణికులు స్వల్పంగా గాయపడ్డారు..జానంపేట వద్ద మోటారు సైకిళ్లు ఢీకొన్న ప్రమాదంలో భర్తకు తీవ్ర గాయాలు కాగా భార్యకు, కుమార్తెకు స్వల్ప గాయాలయ్యాయి.


పెనుగొండ వద్ద మృతి చెందిన వెంకటేశ్వరరావు


గజ్జరం సమీపంలో మృతి చెందిన రాజేష్

రోడ్ టెర్రర్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి.. పలువురికి గాయాలు

● పెళ్లి వాహనం ఢీకొని...

పెనుగొండ : పెళ్లికి వెళ్తున్న వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన పెనుగొండ ఏఎంసీ వద్ద శనివారం జరిగింది. ఇరగవరం మండలం అయినపర్రుకు చెందిన పిల్లి వెంకటేశ్వరరావు (50) పొలం వద్దకు వెళ్లి బైక్‌పై తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. పెనుగొండ ఏఎంసీ వద్దకు వచ్చేసరికి సిద్ధాంతం వైపు నుంచి భీమవరం పెళ్లివేడుకకు వెళ్తున్న కారు రాంగ్‌రూట్‌లో వచ్చి వెంకటేశ్వరరావును ఢీ కొనడంతో వెంకటేశ్వరరావు మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు కాగా ఇద్దరు కుమారులు దుబాయిలో ఉన్నారు. పెనుగొండ ఎస్‌ఐ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

● మార్కెట్‌కు వెళ్లి వస్తూ..

తాళ్ళపూడి : సిమెంట్ లారీ ట్యాంకర్ బైక్‌ను ఢీ కొన్న సంఘటనలో మోటార్ సైక్లిస్టు అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గజ్జరం గ్రామానికి చెందిన తికిన రాజేష్ (38) తన ఇద్దరు పిల్లలతో తాళ్ళపూడి మార్కెట్‌కు వెళ్ళాడు. మార్కెట్‌లో పనిముగించుకున్న అనంతరం తిరిగి వస్తుండగా గజ్జరం గ్రామ సమీపంలో ఎదురుగా అతివేగంగా వచ్చిన లారీ బైక్‌ను ఢీకొంది. సంఘటనలో తలకు తీవ్ర గాయాలై రాజేష్ అక్కడిక్కడే మృతి చెందాడు. ఇద్దరు పిల్లలు సురక్షితంగా ప్రమాదం నుంచి బయట పడ్డారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలను సేకరించి పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్త మతేదేహాన్ని తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ కె. అశోక్‌కుమార్ తెలిపారు.

● బస్సును ఢీకొన్న లారీ..

తాళ్ళపాలెం (నిడదవోలు రూరల్) : ఆర్టీసీ బస్సును లారీ వెనుక నుంచి ఢీకొన్న ప్రమాదంలో ప్రయాణికులకు స్వల్ప గాయాలైన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. నిడదవోలు నుంచి తాడేపల్లిగూడెం వెళుతున్న నిడదవోలు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును తాళ్ళపాలెం వద్ద బస్ స్టాప్ వద్ద ఆగుతుండగా లారీ వెనుక నుంచి ఢీకొంది. బస్సులో ప్రయాణిస్తున్న కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. బస్సు ధ్వంసమైంది. క్షతగాత్రులను నిడదవోలు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.


తాళ్ళపాలెంలో ప్రమాదానికి గురైన ఆర్టీసీ బస్సు

నిడదవోలు పోలీసులను వివరణ కోరగా ప్రమాదంపై ఎటువంటి సమాచారం లేదన్నారు.

● మోటార్ సైకిళ్లు ఢీకొని..

పెదవేగి : ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో భర్తకు తీవ్రగాయం కాగా భార్య, కుమార్తె స్వల్పగాయాల పాలయ్యారు. చింతలపూడికి చెందిన పెనమనూరి చిన్నా, ఆయన భార్య నాగమణి కుమార్తె ఏలూరులోని సెయింట్ థెరిస్సా పాఠశాలలో చదువుతోంది. వరుసగా నాలుగురోజులు సెలవులు కావడంతో శుక్రవారం కుమార్తె కావ్యను తీసుకుని ఏలూరు నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరారు. పెదవేగి మండలం జానంపేట దాటిన తరువాత ఎదురుగా వస్తున్న మరో ద్విచక్రవాహనం వేగంగా వచ్చి ఢీకొట్టడంతో వాహనం నడుపుతున్న చిన్నా తలకు తీవ్ర గాయమైంది. వాహనంపై ఉన్న నాగమణి, కుమార్తె కావ్యకు స్వల్పగాయాలయ్యాయి. చిన్నాను తొలుత ఏలూరు ప్రభుత్వాసుపత్రికి, అక్కడ నుంచి మెరుగైన చికిత్సకు విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని హెడ్‌కానిస్టేబుల్ మంగయ్య తెలిపారు.



నిందితులను చూపుతున్న డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు.. స్వాధీనం చేసుకున్న బంగారం

జల్సాల కోసం దొంగలయ్యారు..

- ముగ్గురు దొంగలు అరెస్ట్
- 23 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం

ఏలూరుక్రైం : ముగ్గురు యవకులు ఒక ముఠాగా ఏర్పడి ఏలూరులో దొంగతనాలకు పాల్పడ్డారు. సమాచారం అందుకున్న నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో త్రీటౌన్ ఎస్‌ఐ ఎ.పైడిబాబు, సిబ్బంది నిందితులు ముగ్గురిని అరెస్టు చేశారు. వారి నుంచి 23 కాసుల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు వన్‌టౌన్‌లో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏలూరు డీఎస్పీ గోగుల వెంకటేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ఏలూరులోని పాములదిబ్బ ప్రాంతానికి చెందిన ముంగి దుర్గాప్రసాద్, ముంగి శ్రీను, దాసరి పెద్దిరాజు ముగ్గురూ స్నేహితులు, వీరు చెడు వ్యసనాలకు బానిసలయ్యారు. మొదట్లో ఇనుప ముక్కలు దొంగిలించి అమ్ముతూ జల్సాలు చేసేవారు. ఆ తరువాత తాళాలు వేసి ఉన్న ఇళ్ళను ఎంచుకుని నేరాలు చేయడం మొదలుపెట్టారు. గతంలో ఏలూరు టూటౌన్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్లలో కేసులు ఉన్నాయి. బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత మళ్ళీ నేరాలు చేస్తూనే ఉన్నారు. ఈ ముగ్గురిలో ముంగి దుర్గాప్రసాద్ ఒక్కడే ఏలూరు శ్రీరామ్‌నగర్ 12వ రోడ్డు, మోతేవారితోట, శివకామాక్షికాలనీ, వినాయకనగర్, దొండపాడు, తంగెళ్ళమూడి, ఎస్‌ఎంఆర్ నగర్‌లలో తాళాలు వేసి ఉన్న ఇళ్ళను పగులకొట్టి చోరీలకు పాల్పడ్డాడు. ఈ ముగ్గురు కలిసి ఏలూరు శ్రీరామ్‌నగర్ 12వ రోడ్డులో ఉన్న బీఎస్‌ఎన్‌ఎల్ ఆఫీసు తాళాలు పగులకొట్టి కాపర్ వైరును అపహరించారు. ఏలూరు రామచంద్రరావుపేట, వాసావారి వీధిలో రాత్రి సమయంలో కుటుంబ సభ్యులంతా వేరే గదిలో పడుకుని ఉండగా ఇంటి తాళాలు పగులకొట్టి బంగారు వస్తువులను దొంగిలించారు. ముంగి దుర్గాప్రసాద్, ముంగి శ్రీనులు ఇద్దరూ కలిసి చాటపర్రు రోడ్డులో ఉన్న బాలాజీనగర్‌లో ఒక ఇంటికి తాళం వేసి ఉండడం గమనించి ఉదయం 10 గంటల సమయంలో ఆ ఇంటి తాళాలు పగులకొట్టి బంగారపు వస్తువులను దొంగిలించారు. వీరి ముగ్గురిని ఏలూరు నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో త్రీటౌన్ ఎస్‌ఐ పైడిబాబు, వారి సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్ దిలీప్, కానిస్టేబుళ్ళు రఫీ, బాజీ, నాగరాజు పట్టుకుని అరెస్టు చేశారని తెలిపారు. వీరి నుంచి 23 కాసుల బంగారు ఆభరణాల స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వరరావుతో పాటు సీఐ రాజశేఖర్, వన్‌టౌన్ ఎస్‌ఐ కె.రామారావు, త్రీటౌన్ ఎస్‌ఐ పైడిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్పత్రిలో గర్భిణీ మృతి

నల్లజర్ల/ ఏలూరు క్రైం : ప్రాణాంతక వ్యాధితో బాధ పడుతున్న గర్భిణీ కాన్పు నిమిత్తం ఏలూరు ఏరియా ఆసుపత్రికి వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందిన విషాద ఘటన ఇది. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. నల్లజర్ల మండలం పోతవరానికి చెందిన తొమ్మిది నెలల గర్భిణీ (27) గురువారం సాయంత్రం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. గురువారం ఉదయం నొప్పులు, ఆయాసం వస్తోందని స్థానిక ఆర్‌ఎంపీ వైద్యుడికి చూపించగా ఏలూరు ఏరియా ఆసుపత్రికి తీసుకుని వెళ్ళాలని సూచించాడు. దీంతో ఏలూరు ఏరియా ఆసుపత్రిలో వైద్యం నిమిత్తం చేరింది. సాయంత్రం ఇక్కడ సరియైన పరికరాలు లేవు వెంటనే గుంటూరు లేదా విజయవాడ ఆసుపత్రికి తీసుకెళ్ళండి అంటూ చెప్పిన కొద్దిసేపటికే తన కుమార్తె మృతి చెందిందని మృతురాలి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు.


ఆసుపత్రిలో ఎలాంటి నిర్లక్ష్యం జరగలేదు...

డాక్టర్ ఎం.పద్మ, చీఫ్ గైనకాలజిస్ట్, ఎంసీహెచ్ బ్లాక్, జిల్లా ఆసుపత్రి, ఏలూరు

ఈనెల 10వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న పోతవరానికి చెందిన గర్భిణీ ఆసుపత్రిలో చేరింది. ఆమెకు ఊపిరితిత్తుల నిమోనియా కూడా ఉంది. మొదటి నుంచి వైద్యులను సంప్రదించకుండా ఆమె సోదరి స్టాఫ్ నర్సు కావడంతో గర్భిణీని ఇంటి వద్దే ఉంచి సొంతంగా వైద్యం చేసుకున్నారు. వ్యాధి ముదిరిన తరువాత ఆసుపత్రికి తీసుకువచ్చారు. వెంటనే ఆసుపత్రి చీఫ్ ఫిజిషియన్ చేత పరీక్ష చేయించాం. ఆమె పరిస్థితి ప్రమాదకరంగా ఉండడంతో వెంటిలేషన్ సదుపాయం అవసరమని విజయవాడకు రిఫర్ చేయాలని సూచించారు. సంబంధిత పేషెంట్ బంధువులు విజయవాడకు వెళ్ళే నిమిత్తం అంబులెన్సు ఏర్పాటు చేసుకుంటుండగానే ఆమె మరణించింది. గతంలో సంబంధిత వ్యాధికి వైద్యుల వద్ద చూపించి వైద్యం పొంది ఉంటే ఆమె ప్రాణాలు పోయేవి కాదు. ఆసుపత్రిలో ఎలాంటి నిర్లక్ష్యం జరగలేదు.

చిన్నతనం నుంచి ఎడమచేతి రాతే..


విష్ణుభొట్ల భాస్కర నరసింహం, సమాచార శాఖ ఏడీ



నాకు చిన్నతనం నుంచి ఎడమచేతితో రాయడమే అలవాటు. ఏ పనిచేసినా ఎడమచేతితోనే చేస్తా. భోజనం ఒక్కటే కుడి చేతితో చేస్తా. మా అన్నయ్య, వదిన, అన్న య్య పిల్లలు అంతా ఎడమ చేతితోనే రాస్తారు. మా స్వగ్రామం గణపవరం మండలం సరిపల్లి.. అయినా నాకు ఉద్యోగం వచ్చిన నాటి నుంచి హైదరాబాద్‌లోనే స్థిరపడిపోయాం. ప్రస్తుతం జిల్లా సమాచారశాఖలో ఏడీగా పనిచేస్తున్నా.

లెఫ్ట్ హ్యాండర్ క్లబ్ మెంబర్‌ని..

ముళ్ళపూడి వెంకట రమణ, డ్వామా పీడీ



ఇంటిలో చిన్నప్పుడు ఎడమచేతితో రాయ కూడదు.. కుడిచేతితోనే రాయాలని తల్లిదం డ్రులు చెప్పినా నాకు ఎడమచేతి రాతే అలవాటైంది. ఎడమచేతి వాటమే అలవాటు. లెఫ్ట్‌హ్యాండర్స్ ఇంటర్నేషనల్ క్లబ్ మెంబరుగా ఆన్‌లైన్‌లో జాయినయ్యా. ఎడమ చే తి రాత వారికి మెడనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ.

రాత బాగుంటుంది : సుస్మిత, భీమవరం



భగవంతుడిచ్చిన రెండు చేతులు కూడా సమానమే. ఒకటి తక్కువ.. ఒకటి ఎక్కువ కాదు. అయితే చిన్నప్పటి నుంచి ఎడమ చేతితో రాయడం అలవాటు. తల్లి దండ్రులు కూడా ప్రోత్సహించారు. ఎడమ చేతితో రాసిన దస్తూరితో మంచి మార్కులు కూడా వచ్చేవి. మంచి గుర్తింపు కూడా తెచ్చుకున్నా ..నా రైటింగ్ బాగుంటుందనేది నా ఫ్రెండ్స్ అభిప్రాయం.

నా రాతే ప్రత్యేకం : బుజ్జియ్య, పెదతాడేపల్లి



చిన్నప్పటి నుంచి నా స్నేహితులు ప్రత్యేకంగా చూస్తారు. దీనికి కారణం నేను పనిచేసేందుకు ఎడమచేతిని ఉపయోగించడమే.సర్పంచ్ కాకముందు గోపాలమిత్రగా పనిచేసేవాడిని.. ఆ సమయంలో ఏ పని చేసినా ఎడమ చేతితోనే. ఎడమ చేతి వాటం వందలో ఒకరో ఇద్దరికో ఉంటుంది.. అందుకే అంత ప్రత్యేకం.

ఆడితే భయపడేవారు : గోపాలకృష్ణ, శాస్త్రవేత్త




నాకు చిన్నప్పుడు పోలియోతో కుడిచేయి వాడకం ఇబ్బందిగా ఉండేది. దీంతో ఎడమ చేతికి అలవాటు చేసు కున్నా. ప్రస్తుతం ఏ పనిచేయాలన్నా ఎడమచేతితోనే చేస్తా. చివరకు సరదాగా క్రికెట్ ఆడాలన్నా నా స్నేహితులు నాకు భయపడేవారు.అంతా కుడిచేతితో ఆడేవారు. నేను ఎడమచేతితో ఆడేవాడిని..అదే వారి భయం.

నాకు కలిసొచ్చింది : లక్‌పతి, ఏవో, నల్లజర్ల



కుడి చేతివాటం వారి కంటే ఎడమ చేతివాటం వారి మెదడు చురుకుగా పనిచేస్తుంది. అన్ని పనుల్లో వేగంగా ఉంటారు. నేను చిన్నతనం నుంచి ఎడమ చేతితోనే రాస్తా. అదే నాకు కలిసొచ్చింది. కుడిచేతి వాటం వారికంటే నేను వేగంగా రాస్తా.. అంతే కాకుండా అక్షరాలు కూడా గుండ్రంగా ఉంటాయి.

వేగంగా పనిచేస్తా : ఆశీర్వాదం, చీపురుగూడెం



అంతా కుడిచేతితో పనిచేస్తుంటే.. నేను మాత్రం ఎడమ చేతితో పనిచేస్తా. మా ఆఫీస్‌లో అదే నా ప్రత్యేకత ఎడమ చేతితో పనిచేసేవాడిని నేనొక్కడినే.నా సహోద్యోగులకంటే నేను వేగంగా పనిచేస్తా.

నేను కొట్టానంటే : శ్రీనివాసరావు, హెచ్‌సీ



నేను దొంగలను హ్యాండిల్ చేసే తీరు బాగుంటుందని నా తోటి కానిస్టేబుళ్ళు అంటుంటారు. ఎందుకంటే నాది ఎడమ చేతి వాటం.. నేను గట్టిగా కొట్టానంటే నిజం చెప్పాల్సిందే.. ఎడమ చేతివాటం కావడంతో గట్టిగా తగులుతోంది.

కుడి.. ఎడమైతే.. మంచిదేనోయ్!



నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే

కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నాడో కవి.. ఆ కవి ఏ ఉద్దేశంతో అన్నా అది నిజమే మరి.. కుడి ఎడమైతే అసలు పొరపాటు లేదోయ్.. అందుకే తల్లిదండ్రులూ మీ అబ్బాయి ఎడమ చేత్తో రాస్తున్నాడా అలాగే వదిలేయండి.. కుడి చేత్తో రాయిరా అని వాడిని హింసించకండి.. ఎందుకో తెలుసా.. కుడిచేతి వాటం వారి ఐక్యూ 100 లోపే ఉంటే.. ఎడమ చేతివాటం వారి ఐక్యూ 143... అంటే ఎంతో జ్ఞాపకశక్తి వారి సొంతం.. అందుకే మన అమెరికాను ఇప్పటి వరకూ ఏలిన అధ్యక్షులు 45 మంది ఉంటే.. అందులో 8 మంది ఎడమ చేతి వాటం వారే.. అంతెందుకు మన ప్రధాని మోదీ కూడా ఎడమ చేతివాటం వారే.. ఒకనాడు టీ బాయ్.. నేడు దేశ అత్యున్నత ప్రధాని పీఠంపై ఉన్నారంటే మాటలా.. ఇంతేనా మనం క్రికెట్‌లో ఎంతగానే ఆరాధించే సచిన్.. బాలివుడ్‌ను ఏలిన బాద్‌షా అమితాబచ్చన్.. మన పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా.. ఇలా చెప్పుకుంటూ పోతే.. ఎడమ చేతి వాటం కలవారి విజయాలకు అంతే లేదు.. వారి ఐక్యూకి తిరుగేలేదు.. వాళ్ల రాతకి ఎదురులేదు.. అందుకే కుడి ఎడమైతే మంచిదేనోయ్.. నేడు లెఫ్ట్ హ్యాండర్స్ డే సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

- ఏలూరు సిటీ / భీమవరం అర్బన్ / తాడేపల్లిగూడెం రూరల్ / నల్లజర్ల / జంగారెడ్డిగూడెం

లెఫ్ట్‌కేం రైట్.. రైట్..అమ్మా నాన్నా వద్దన్నా ఆగవద్దు.. ఎందుకంటే మీరే చదవండి.. ఆగస్టు 13వ తేదీన ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డేగా జరుపుకునేందుకు ఐక్యరాజ్య సమితి గుర్తించింది. సుమారు 240 దేశాలకు పైగా ప్రత్యేక కార్యక్ర మాలు జరుగుతాయి. ప్రతీ వెయ్యి మందిలో సుమారు ఇద్దరు ఎడమతి చేతి వాటం ఉన్నవాళ్ళు ఉంటారని సమాచారం. కుడి చేతివారే అన్ని పనులు సక్ర మంగా చేయగలరు అనుకోవడం ఒక అపోహ మాత్రమే. ఎడమ చేతి వాటం గల వారు కూడా అన్ని పనులు సక్రమంగా చేస్తూ కుడిచేతివాటం దారుల కన్నా ఎడమచేతి వాటందారులే అన్ని రంగాల్లోను ముందుంటారు. ఎడమ చేతివాటం ఉన్నవారి మెదడులో ఒక ప్రత్యేక కణజాలం అమరిక వల్ల సాధారణ వ్యక్తుల కంటే ఎడమచేతివాటం వారు విభిన్నంగా ఆలోచించగ లుగుతారని పలు పరిశోధనల ద్వారా తెలుస్తోంది. భారత క్రికెట్ జట్టులో చూసుకుంటే లెఫ్ట్‌హ్యాండ్ బాలర్స్, లెఫ్ట్‌హ్యాండ్ బ్యాట్‌మెన్స్‌లో ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న వారు అనేక మంది చెప్ప వచ్చు. ఇందులో ఉదాహరణగా సౌరవ్ గంగూలి, వినోద్‌కాంబ్లీ, యువరాజ్‌సింగ్, శిఖర్‌ధావన్, సురేష్‌రైనా వంటి అనేక క్రీడాకారులు. ఇటువంటి క్రీడాకారులు లెఫ్ట్‌హ్యాండ్‌తో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించి గుర్తింపు తెచ్చుకున్నారు. అలాగే సినీ పరిశ్రమలోకి వస్తే వెంకటేష్, నగ్మ వంటి వారు ఎడమచేతివాటం దారులే.

అసలీ లెఫ్ట్ హ్యాండర్స్ డే ఎందుకు...

సమాజంలో ఎడమచేతివాటంతో పనులు చేసేవారు చాలా తక్కువ సంఖ్యలో ఉంటారు. అయితే వారిలో అత్యంత జ్ఞాపకశక్తి (143 ఐక్యూ) ఉంటుందని ప్రపంచ శాస్త్రవేత్తల అభిప్రాయం. అదీ కాకుండా లెఫ్ట్‌హ్యాండర్స్ ఎక్కువ మందికి మెడనొప్పి వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యులు చెబుతుంటారు. ఎడమచేతి వాటం వారిని చిన్నచూపు చూస్తారని భావించి ఆ ప ద్ధతిని విడనాడడం కోసం, ఎడమచేతివాటం వారిలో ఆత్మస్థైర్యం నింపే ఉద్దేశంతో డాక్టర్ క్యాంప్ బెల్ అనే వ్యక్తి ఆగస్టు 13న అమెరికాలో 1976వ సంవత్సరంలో అంతర్జాతీయ లెఫ్ట్‌హ్యాండర్స్‌డేను ప్రారంభించారు. ఎడమచేతివాటంవారు ఎదుర్కొనే అసౌకర్యాలను నివా రించుకునేందుకు ఈ దినోత్సవం ప్రారంభించారని తెలు స్తోంది. ఈ నేపథ్యంలోనే లెఫ్ట్ హ్యాండర్స్ క్లబ్ అమెరి కాలో ఏర్పాటైంది.



జంగారెడ్డిగూడెంలో లెఫ్ట్ హ్యాండర్స్‌కు రాత పరీక్ష


పెయింటింగ్ కూడా బాగా వస్తుంది

రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు, తణుకు



నాకు చిన్నతనం నుంచి ఎడమ చేతి వాటం అలవాటు కుడి చేతివాటం రైటింగ్ కంటే ఎడమ చేతివాటం రైటింగ్ చాలా బాగుంటుంది. నేను చదువుకునే సమయంలో నా ఫ్రెండ్స్ అందరూ నా నోట్ బుక్స్‌నే తీసుకునేవారు. మా టీచర్లు కూడా అక్షరాలు ముత్యాల్లా ఉన్నాయని మెచ్చుకునేవారు. చాలా ఆనందంగా ఉండేది. నేను పెయింటింగ్ వేయడానికి కూడా ఎడమ చేతివాటం బాగా ఉపయోగపడుతుంది. పెయింటర్లలో చాలా మంది ఎడమ చేతివాటం వారే ఉంటారు. ఎందుకంటే ఎడమ చేతివాటం అయితే మాకు అనుకూలంగా ఉంటుంది.

అమ్మ ఇచ్చిన బహుమతి : రత్నాకర్, భీమవరం



చిన్నతనం నుంచి కూడా నాకు ఎడమచేతితోనే రాయడం అలవాటు. మా అమ్మ కూడా ఎడమచేతితో రాయడం వల్ల నాకు పుట్టుకతోనే ఆ అలవాటు వచ్చింది అనుకుంటున్నా. ఎడమచేతివాటం రాతను అదృష్టంగా భావి స్తున్నా. ఎడమచేతితోనే బొమ్మలు గీసి ఎన్నో రకాలైన బహుమతులను గెలుచుకున్నా.

రాతే గుర్తింపు తెచ్చింది : రాజేష్, భీమవరం




చదువుకున్న రోజుల నుంచి నేను ప్రత్యేకంగానే ఉన్నా. అందరూ కుడి చేతివాటంతో రాస్తుంటే నేను ఎడమచే తితో రాస్తూ అందరి వద్ద నుంచి గుర్తింపు తెచ్చుకున్నా. ఇది ఎంతో మేలు చేసింది. నేను ఎక్కడున్నా ఉపాధ్యాయులు, అధ్యాపకులు నన్ను గుర్తు పెట్టుకుని మరీ పిలి చేవారు.ఎడమతి చేతి రాత వల్ల గుర్తింపు వచ్చింది.

డ్రైవింగ్ ఈజీ : రామప్రసాద్, డ్రైవర్, నరసాపురం



చిన్నతనం నుంచి ఎడమ చేతితోనే రాస్తా. స్కూల్లో చేర్చాక ఎడమ చేతితో రాయడం తప్పని ఇంట్లో వాళ్లు కొట్టి మరీ కుడిచేత్తో రాయడం నేర్పారు. అయినా ఎడమ చేతితోనే రాసేవాడిని ..అన్ని పనులూ ఎడమ చేతితోనే చేస్తాను. వృత్తి రీత్యా డ్రైవర్‌ని కావడం వల్ల ఎడమ చేతితో స్టీరింగ్ చాలా సులువుగా తిప్పుతా.

మారదామన్నా మారలేదు : సుభాష్, జంగారెడ్డిగూడెం



చిన్నతనం నుంచే ఎడమ చేతితో రాసేవాడిని. ప్రతీ పని ఎడమ చేతితో చేయడం అలవాటైంది. చదువుకునే సమయంలో స్నేహితులు కుడిచేతితో రాయడం ప్రాక్టీస్ చేయవచ్చుకదా అనేవారు. కానీ ఎడమ చేతితో రాస్తేనే అక్షరాలు ఆణిముత్యాల్లా ఉండేవి. ఎంత ప్రయత్నించినా కుడి చేతి రాత వచ్చేది కాదు.

పరీక్షల్లో ఇబ్బందే : ప్రశాంత్, విద్యార్థి, నల్లజర్ల



విద్యార్థులకు పరీక్ష రాసే సమయంలో కుడిచేతి వాటం కుర్చీలను ఏర్పాటు చే స్తున్నారు. కుడి చేత్తో పరీక్ష రాసే మాకు ఇబ్బందిగా ఉంటుంది. పరీక్షా హాలులో మాకు ప్రత్యేకంగా కుర్చీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఎందుకంటే నేను పరీక్ష రాస్తుంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రభుత్వం ఆ దిశగా కూడా ఆలోచించాలి.

క్రీడల్లో రాణించా : దుర్గా ప్రసాద్, నరసాపురం



పుట్టుకతోనే ఎడమ చేతి వాటం, చిన్నప్పుడు పాలు తాగే సీసా చేతికిచ్చినా ఎడమ చేత్తో పట్టుకుని తాగే వాడినని ఇంట్లో వాళ్లు చెబుతుంటారు. దీని వల్ల క్రీడల్లో బాగా రాణించా. ఇంటర్ డిస్ట్రిక్ట్ షటిల్ ఆడా. ఇప్పటికీ నేను షటిల్ కోచింగ్ ఇస్తూ ఉంటా. ఎడమ చేతితో ఆడడం చాలా ఆనందంగా ఉంటుంది.


లెఫ్ట్ హ్యాండ్ రావడానికి ఇదీ కారణం..

జెనెటిక్ థియరీ ప్రకారమే ఎడమచేతివాటం వస్తుందని వైద్యనిపు ణులు చెబుతున్నారు. మానవుని చేతివాటం, మాట, భాష, రాత ఇదంతా కూడా మానవుని మెదడు నుంచి లభించే ప్రక్రియే. అయితే సాధారణంగా మానవుని మెదడు ఎడమభాగంలో హెమిస్ఫియర్ ఉంటే కుడి చేతి ద్వారా పనులు చేసుకునే అవకాశం ఉంటుంది. కుడిచేతిరాత, మాట్లాడడం, రాయటం జరుగుతుంది. అయితే అదే హెమిస్ఫియర్ మెదడులోని కుడిభాగంలో ఉంటే ఎడమచేతివాటం సంక్రమిస్తుంది. అంటే వారందరూ ఎడమచేతి ద్వారానే పనులు ఎక్కువగా చేస్తారు. ప్రపంచ జనాభాలో 10 నుంచి 12 శాతం మంది వరకు ఎడమచేతి వాటం వారు ఉన్నారని నివేదికలు చెబు తున్నాయి. ప్రతీ 1000 మందిలో నలుగురికి మాత్రమే మెదడులో హెమిస్ఫియర్ భాగం కుడివైపు ఉంటుందని చెబుతున్నారు. ఎడమ చేతివాటం వారు ఉపయోగించుకోవడానికి వీలుగా ప్రస్తుత ఆధునిక సమాజంలో గృహోపకరణాలతో పాటు పలురకాల పరికరాలు ప్రత్యే కంగా రూపొందిస్తున్నారు. ముఖ్యంగా నోట్‌బుక్స్, టీకప్పులతో పాటు అనేకరకాల ఉపకరణాలను ఎడమచేతితో పనులు చేసేవారు విని యోగించుకునే విధంగా తయారు చేస్తున్నారు.

మనకు.. చావులేదు!

నేడు అవయవ దాన దినం

మీరు వందేళ్లు బతికారా.. మరే వందేళ్లు హాయిగా బతికేయవచ్చు.. అదెలా..మాకూ చెప్పండి.. మేమూ బతికేస్తాం అంటారా.. మీరు లేకున్నా మీ గుండె లబ్‌డబ్ ఆగదు.. మీరు లేకున్నా మీ కంటి చూపు పోదు.. మీ ఊపిరితిత్తులు .. మూత్రపిండాలు అని పనిచేస్తూనే ఉంటాయి.. దీనికి మీరు చేయాల్సిందల్లా కాస్త పెద్ద మనసు చేసుకుని అవయవదానం చేయడమే.. పోతూ పోతూ మట్టిలో కలిపేయడం ఎందుకు.. ఈ జన్మలో అవయవ దానం చేద్దాం.. మరో వందేళ్లు జీవిద్దాం.. నేడు అవయవదాన దినంలో భాగంగా ఈ రోజే ఆ పనిచేద్దా.. చనిపోయినా బతికేద్దాం..



ఏలూరుక్రైం : మానవ జీవితం ఎంతో విలువైనది. ప్రతీ ఒక్కరూ ఈ భూమిపై వందేళ్లు బతికినా.. మరో వందేళ్లు బతికితే బాగుండననే ఆశతోనే రోజులు గడిపేస్తుంటారు. కాని మానవుడికి మరణం అనేది ఖచ్చితంగా ఉంటుంది.. ఆ మరణాన్ని కూడా జయించే ఆలోచన ఒకటుంది.. అదే అవయవ దానం.. మీరు చనిపోయినా మీ కళ్లు చూస్తూనే ఉంటాయి.. మీ హృదయ స్పందన ఆగదు.. ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని అవయవాలు పనిచేస్తాయి. అలా మీరు అవయవ దానం చేస్తే ఎంతో మందికి ప్రాణం పోసినట్టే.. మీరు బతికినట్టే.. అంటే మరో వందేళ్లు ఈ ప్రపంచంలో జీవించవచ్చునన్నమాట..

కాలంతో పరుగుపెట్టాల్సిందే..

మనిషి మరణించిన ఆర గంటల్లోగా నేత్రంలోని కార్నియాను సేకరించి సంబంధిత స్టోరేజీ సెంటర్లకు పంపిస్తారు. అక్కడి నుంచి అప్పటికే దాని అవసరం ఉన్న బాధితుల జాబితాలో ఎవరికి సరిపోతే వారికి అమరుస్తారు. బ్రెయిన్ డెడ్ అయిన వారి గుండె ఆగక ముందే ఆ వ్యక్తిలోని అవయవాలు సేకరించి ఆరు గంటల్లోపే సంబంధిత బాధితులకు అమరిస్తేనే అవి పనిచేస్తాయి. ఇలాంటి కేసుల్లో ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు తీసిన మూడు నుంచి ఆరు గంటల్లోపే వేరొకరికి అమర్చాలి. దీని కోసం ప్రత్యేకంగా గ్రీన్‌వే కూడా ఏర్పాటు చేస్తారు. ఈ అవయవాలు సేకరించిన ఆసుపత్రి నుంచి అవయవాలు ఎవరికి అమర్చాలో ఆ ఆసుపత్రి వరకు అవసరాన్ని బట్టి విమానాలు, హెలికాప్టర్లు, రోడ్డు మార్గాన్ని వినియోగిస్తారు. రోడ్డు మార్గంలో ఈ వాహనం కోసం ప్రత్యేకంగా ట్రాఫిక్‌ను పూర్తి స్థాయిలో నియంత్రించి గ్రీన్‌వేగా ఏర్పాటు చేస్తారు.

ఒకరి దానం.. మరో 8 మందికి ప్రాణం..


ఏదైనా ప్రమాదంలో తీవ్రగాయాలకు గురై బ్రెయిన్ డెడ్ అయినవారిని తిరిగి బతికించడమనేది కష్టం. ఇలాంటి వారి అవయవాలు దానం చేయడం వలన మరో ఎనిమిది మందికి ప్రాణం పోసినట్టవుతుంది. ముఖ్యంగా గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్రపిండాలు, నేత్రాలు ప్రధానంగా ఇతరులకు వినియోగపడతాయి. వీటితో పాటు వెన్నుముక నరం ఎముకలోని మూలుగను, పెద్ద ప్రేగు, క్లోమం, చిన్నప్రేగు కూడా ఇతరులకు మార్పిడిగా అమర్చవచ్చు.

ఎక్కడెక్కడ సేకరిస్తారు...

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 30 ఆసుపత్రుల వరకు అవయవాల మార్పిడి చేయడానికి అనుమతులు ఉన్నాయి. సౌత్ ఇండియాలో మఖ్యంగా చెన్నై, హైదరాబాదు, బెంగళూరు లలో ఎక్కువగా అవయవాల మార్పిడి చేస్తున్నారు. అవయవాలను సేకరించడానికి ఇప్పటికే దేశంలో అనేక సంస్థలున్నాయి. గివ్ ఇండియా సంస్థ, హైదరాబాద్‌లోని మోహన్ ఫౌండేషన్, విశాఖపట్నంలో సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు ఉన్నాయి. ఏలూరులో నేత్రాలను సేకరించడానికి జిల్లా ఆసుపత్రిలో ప్రధాన కంటి వైద్య నిపుణుల డాక్టర్ ఎ.ఎస్.ఆర్.రామ్(సెల్ 9440188819), డాక్టర్ అరుణలు, ఏలూరులోని రెడ్‌క్రాస్ ఫోన్ నెంబర్ 08812-224722లకు సమాచారం ఇవ్వవచ్చు.

ఎవరైనా దానం చేయవచ్చు : డాక్టర్ మోహన్

మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రి



మరణించిన వారి నుంచి నేత్రంలోని కార్నియాను సేకరిస్తాం. జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశాం. ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. మేం సేకరించిన కార్నియా వెంటనే విజయవాడలో ఉన్న ఎల్‌విప్రసాద్ ఆసుపత్రికి పంపిస్తున్నాం. అక్కడ అవసరమైన వారికి దానిని అమర్చి చూపు ప్రసాదిస్తున్నారు. ఒక వ్యక్తి రెండు కళ్ళను ఇద్దరికి కంటి చూపు కలిగిస్తుంది. అత్యాధునిక వైద్య పరిజ్ఞానం అభివృద్ధి చెందడం వల్ల మానవ అవయవాలను సులువుగా త్వరితగతిన తీసి అమర్చుగలుతున్నారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్ల ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫేల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫేల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫేల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సొనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైటియాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:
● స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్ ● వాటర్ ఫెజ్ ● లిక్విడ్ పంప్ ● వాటర్ చిల్లర్ ● ఎయిర్ కంప్రెషర్ ● వాటర్ హీటింగ్ సిస్టం ● సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం ● షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం ● ఇతర పరికరాలు

ముడి పదార్థాలు
● పాలిమర్ ● ఎఒఎస్ ● యాసిడ్ స్లరి ● ఎస్ఎల్ఎస్ ● ఎస్ఎల్ఇఎస్ ● యూరియా ● ఫైన్ సాల్ట్ ● కాస్టిక్ సోడా ● పర్ఫ్యూమ్స్ ● కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:
ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)
పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 15 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.50 (2) ₹ 14 (3) ₹ 15 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is **approximately** what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM. Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) C.I – S.I $= P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P\times\left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow$ P = ₹1600

When interest compounded half-yearly,

C.I = $1600\left[\left(1+\frac{5}{100}\right)^4-1\right]$

$= 1600\times\left(\frac{194481}{160000}-1\right)$

$= 1600\times\frac{34481}{160000}$ = ₹ 344.81

S.I = $\frac{1600\times2\times10}{100}$ = ₹ 320

∴ Required difference
= 344.81 – 320 = ₹ 24.81

2. (2) Nisha takes 25 days to complete the work.
Alka is 25% efficient than Nisha
So, she takes $25\times\frac{4}{5}$ = 25 days.
Let Alka x days to complete the work.

$\frac{x}{20}+5\left(\frac{1}{20}+\frac{1}{25}\right)=1$

$\Rightarrow \frac{x}{20}+5\times\frac{9}{100}=1$

$\Rightarrow \frac{x}{20}=1-\frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20}=\frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x}-\frac{600}{x+\frac{1}{2}}=200$

$\Rightarrow \frac{600}{x}-\frac{1200}{2x+1}=200$

$\Rightarrow 2x^2+x-3=0$

$\Rightarrow 2x^2-2x+3x-3=0$

$\Rightarrow 2x(x-1)+3(x-1)=0$

$\Rightarrow (2x+3)(x-1)=0 \Rightarrow x=\frac{-3}{2}, 1$

Ignore the –ve vanue of x.
∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}}=\frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}}=\frac{1.5}{14}=\frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}}=\frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee
= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $=\frac{462}{11}$ = ₹ 42

∴ Cost of 2.5 kg wheat

$=\frac{42}{168}\times20\times2.5$ = ₹ 12.5

5. (5) Required probality

$=\frac{6c_1\times24c_1}{30c_2}+\frac{6c_2}{30c_2}$

$=\frac{6\times24}{435}+\frac{15}{435}=\frac{48}{145}$

(6-10) :

6. (1) No. of male who likes Physics

$=1800\times\frac{17}{100}\times\frac{7}{9}=238$

Total no. of students who like Chemistry $=1800\times\frac{23}{100}=414$

∴ Required % $=\left(\frac{238}{414}\times100\right)\%$
= 57.48% ≈ 57%

7. (2) Required total

$=1800\times\left(\frac{23+12+27}{100}\right)$

$=1800\times\frac{62}{100}=1116$

8. (2) Total no. of students who like English and Physics together

$=1800\times\left(\frac{27+17}{100}\right)=792$

Total no. of students who like Mathematics and Biology together

$=1800\times\left(\frac{13+12}{100}\right)=450$

∴ Required difference
= 792 – 450 = 342

9. (5) Required ratio
= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$=1800\times\frac{13}{100}\times\frac{150}{100}$
= 351

No. of students who like Hindi

$=1800\times\frac{8}{100}\times\frac{75}{100}=108$

∴ Required total
= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours
Distence travelled by first train
$= 150t$ km
Distance travelled by second train
$= 200(t-3)$ km

ATQ,
Total distance covered = 2375 km
$\Rightarrow 150t + 200(t-3) = 2375$
$\Rightarrow 350t = 2375 + 600$
$\Rightarrow 350t = 2975$
$\Rightarrow t = 8.5$ hours
∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours
= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell
$= 2\pi r = \pi d$
The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.
∴ Distance travelled in one revolution

$=\frac{7700}{3500}=\frac{11}{5}$ m.

$\Rightarrow \pi d=\frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7}\times d=\frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.
∴ Distance covered in one revolution should be doubled.
∴ New diameter of wheel should be 2 × 0.7 = 1.4 m.

13. (2) M.P of an article = ₹ 50,000
Discount given = 5% on M.P

∴ S. P $=50000\times\frac{95}{100}$
= ₹ 47,500

S.P of members

$=47,500\times\frac{85}{100}$ = ₹40,375

and additional discount for cash payment

$=40,375\times\frac{97}{100}$
= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 – 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$=\left(\frac{1}{6}+\frac{1}{10}\right)=\frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$=\left(\frac{1}{10}+\frac{1}{15}\right)=\frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$=\frac{4}{15}+\frac{1}{6}=\frac{13}{30}$

Then, in 4 hours $=2\times\frac{13}{30}$

$=\frac{13}{15}$

∴ Empty part $=1-\frac{13}{15}=\frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $=\left(\frac{2}{15}\times\frac{15}{4}\right)$

$=\frac{1}{2}$ hours

∴ Total time taken $=4+\frac{1}{2}=4+\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

పెద్దచెరువు ఆయకట్టు దిగువున ఆక్రమణలు తొలగించాలి

చింతలపూడి : పెద్దచెరువు ఆయకట్టు దిగువున పంటకాలువల ద్వారా సాగునీరు పారేందుకు ఆక్రమణలు తొలగించాలని సాగు నీటి సంఘం అధ్యక్షుడు ఆలపాటి పట్టాభి రామారావు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. కాలువ దిగువన కొంత మంది ఆక్రమించి గట్లు కట్టడం వల్ల సుమారు 20 ఎకరాల్లో పంట భూములు నీటమునిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఆక్రమణలు తొలగిస్తే తప్ప మరో మార్గం లేదని అధికారులకు తెలియజేశారు. పోటు వేసిన నీరు పోయేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. పంట కాలువ ఆక్రమణలను తొలగించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.

నేరము-శిక్ష



బెల్ట్‌షాపు నిర్వహిస్తే
ఆరు నెలల జైలు

బి.సత్యనారాయణ
ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్, చింతలపూడి

" బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. నవోదయం పథకంలో నాటు సారాను ప్రత్యేక పర్యవేక్షణతో నియంత్రించినట్టుగానే బెల్ట్‌షాపులను కూడా నియంత్రణ చేస్తున్నాం. లైసెన్సులు లేకుండా మద్యం అమ్మితే సెక్షన్ 34ఏ కింద కేసు నమోదు చేసి జైలుకు తరలిస్తాం. ఈ కేసులోఆరునెలల వరకు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. అదే విధంగా నాటు సారా తయారు చేసిన, విక్రయించిన ఐదేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. నిబంధనలు అతిక్రమించి బెల్ట్ షాపులు తెరవడంగాని, లైసెన్సు లేకుండా మద్యం అమ్మకాలు చేయొద్దు "

● చింతలపూడి

మళ్లీ నగదు కష్టాలు

◆ వరుస సెలవు దినాలతో మొదలైన ఇబ్బందులు
◆ మొదటిరోజే మూతపడ్డ ఏటీఎంలు ◆ ఖాతాదారులకు తప్పని ఇబ్బందులు

చింతలపూడి : పట్టణ, గ్రామ ప్రజలకు మళ్లీ నగదు కష్టాలు మొదలయ్యాయి. అయితే ఈ కష్టాలు పెద్ద నోట్ల రద్దుతో ఎదుర్కొనే ఇబ్బందులు కావు.. అందరికీ తెలిసిన విషయమే అయిన బ్యాంకులకు రెండో శనివారం, ఆదివారం, కృష్ణాష్టమి, ఆగస్టు 15న వరుసగా నాలుగు రోజులపాటు సెలవుదినాలు వచ్చాయి. దీంతో చింతలపూడిలోని కొన్ని ఏటీఎంలలో మొదటిరోజే నగదు లేక ఖాతాదారులు వెనుదిరగాల్సిన పరిస్థితి నెలకొంది. కృష్ణాష్టమి, స్వాతంత్ర్య దిన వేడుకల వంటి పండుగ రోజుల్లో మొదటి రోజే ఇబ్బందులు పడే విధంగా ఏటీఎంలలో సరిపడనంత నగదు పెట్టకపోవడం దారుణమని ఖాతాదారులు వాపోతున్నారు. చింతలపూడిలో పలు బ్యాంకులకు చెందిన తొమ్మిది ఏటీఎంలు ఉన్నాయి. ఇందులో కొన్ని మూతపడగా, మరికొన్ని తెరిచి ఉన్నప్పటికీ నగదు లేదు. దీంతో ఖాతాదారులు నిరాశ చెందారు. నోట్ల రద్దు తర్వాత రెండు నెలలపాటు నగదు లావాదేవీలతో ఇబ్బందులు పడిన ప్రజలు బ్యాంకులలో నిల్వలు కూడా తగ్గించారు. అయితే గ్రామీణప్రాంతాల్లో ఆన్‌లైన్ విధానాలు తక్కువగా వినియోగిస్తుంటారు. దీంతో ఏటీఎంల మీద ఆధారపడుతూ ఉంటారు. ప్రస్తుతం నగదు లేకపోవడం, పలుమార్లు కార్డులు వినియోగించుకోవడం వల్ల ఫలితం లేకపోవడంతో నిరాశపడుతున్నారు. అధికారులు ఏటీఎంలలో సరిపడినంత నగదు నిల్వలు ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.



మూతపడిన ఎస్‌బీఐ ఏటీఎం (ఇన్‌సెట్‌లో) కెనరా బ్యాంకు ఏటీఎం

ఏటీఎంలలో పూర్తిస్థాయిలో నగదు ఉంచాలి

బ్యాంకులకు వరుస సెలవులు అని ముందుగానే తెలుస్తుంది కాబట్టి అందుకు అనుగుణంగా అధికారులు సాధ్యమైనంత ఎక్కువ మొత్తంలో ఏటీఎంలలో నగదు ఉంచేలా చర్యలు తీసుకోవాలి. నోట్ల రద్దు తర్వాత ఇబ్బందుల దృష్ట్యా ఖాతాదారులకు సేవలు అందించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఏటీఎంలు కూడా పని చేసే విధంగా ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలి.

- కందుకూరి సత్తిరాజు, చింతలపూడి



ప్రతికూల పరిస్థితులను మనోధైర్యంతో ఎదుర్కోవాలి

కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్

చింతలపూడి : విద్యార్థులు ప్రతికూల పరిస్థితులను మనోధైర్యంతో ఎదుర్కోవాలని మచిలీపట్నం కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ అల్లంశెట్టి చంద్రశేఖర్ అన్నారు. శనివారం స్థానిక సాధన డిగ్రీ కళాశాలలో స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత స్థానాలు అధిరోహించడానికి లక్ష్యం ఏర్పరచుకుని చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. మరో అతిథి ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ లక్ష్యసాధనలో విద్యార్థులు నిబద్ధతతో కృషి చేస్తే ఏదైనా సాధించవచ్చని అన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి నడవడిక కలిగి ఉండాలన్నారు. ఎన్‌జీవో తాలూకా అధ్యక్షుడు ఎస్కే అబ్రార్‌హుస్సేన్ మాట్లాడుతూ యువత సమయాన్ని వృథా చేసుకోకుండా ముందుకు సాగాలన్నారు. విజయాలే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సంస్థ గౌరవాధ్యక్షుడు ఎస్కే మహిద్దీన్‌పాషా, అధ్యాపక సిబ్బంది, మన్సూరు వలీ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్

డబ్బులు వసూలు చేస్తున్న యువకుడిని అడ్డుకున్న గ్రామస్థులు



బుల్లావారిగూడెంలో యువకుడిని అడ్డుకున్న గ్రామస్థులు

లింగపాలెం : బ్యాంకులలో ఉపాధి హామీ పథకం డబ్బులు తీసుకోవాలన్నా.. పింఛన్ సొమ్ము పొందాలన్నా పాన్‌కార్డు కావాలని అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న యువకుడిని గ్రామస్థులు అడ్డుకున్నారు. శనివారం నర్సన్నపాలెం పంచాయతీ పరిధిలోని బుల్లావారిగూడెం గ్రామంలో డబ్బుల కోసం సంతకం చేసే వారు రూ. 250, వేలిముద్ర వేసేవారు రూ.300 చెల్లించాలంటూ యువకుడి హడావుడి చేశాడు. ఈ విధిగా సుమారు 40 మంది వద్ద పాన్ కార్డు కోసం నగదు వసూలు చేసినట్టు గ్రామస్థులు తెలిపారు. అయితే గ్రామంలో కొంతమంది చదువుకున్న యువకులు నగదు వసూలుకు రశీదులు ఇవ్వాలని ప్రశ్నించారు. దీంతో ఆ యువకుడు ఆధార్ కార్డు చూసుకోమని తెలియజేయడంతో అనుమానం వచ్చిన యువకులు నిలదీశారు. దెందులూరు మండలం రామారావుగూడెం గ్రామానికి చెందిన యువకుడిగా పేర్కొన్నారు. సుమారు రెండు గంటలపాటు గ్రామస్థులకు ఆ యువకుడుకి వాగ్వాదం చేటుచేసుకుంది. అనంతరం గ్రామస్థులు ఇచ్చిన డబ్బులను తిరిగి ఇచ్చేయడంతో సమస్య పరిష్కారమైందని గ్రామస్థులు తెలిపారు.

యర్రగుంటపల్లికి
లైన్‌మన్‌ను నియమించాలి

చింతలపూడి : యర్రగుంటపల్లి పరిసర గ్రామాల్లో విద్యుత్ లైన్‌మన్‌ను నియమించాలని ఓ ప్రకటనలో పౌర హక్కుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పి.ముత్తారెడ్డి పేర్కొన్నారు. గ్రామ పరిధిలో గతంలో సర్వీసులు తక్కువగా ఉన్న రోజుల్లో ఇద్దరు లైన్‌మన్‌లు ఉండేవారని, ఇప్పుడు రెండు వేల సర్వీసులు ఉన్నప్పటికీ లైన్‌మన్ లేకపోవడం వల్ల ప్రమాదాలు సంభవించినప్పుడు రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఉన్నతాధికారులు లైన్‌మన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రస్తుతం వరినాట్లు గొట్టపుబావుల కింద పూర్తయి మరో 15 రోజుల్లో పొట్ట దశకు వస్తాయని, ఆ సమయంలో విద్యుత్ సమస్యలు ఏర్పడితే రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. అధికారులు లైన్‌మన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు.

రేపు అయ్యప్పరాజుగూడెంలో
వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠ

లింగపాలెం : అయ్యప్పరాజుగూడెం గ్రామంలో సోమవారం దేవాలయంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు తెలిపారు. శని, ఆదివారాలలో దేవాలయం వద్ద వేదపండితుల మంత్రోచ్ఛరణలతో హోమాలు నిర్వహిస్తారన్నారు. సోమవారం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠకు భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామని వారు తెలిపారు.

అటూ.. ఇటూ..

17న ఏపీయూడబ్ల్యూజే
వేడుకలు ప్రారంభం

తాడేపల్లిగూడెం అర్బన్ : ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్ణయించింది. ప్రథమ్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శనివారం ప్రెస్‌క్లబ్ సమావేశం అధ్యక్షుడు యడ్లపల్లి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ మాట్లాడుతూ 1957 ఆగస్టు 17న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆవిర్భవించిందన్నారు. గత 60 ఏళ్లుగా జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమకోసం భద్రత కోసం ఎన్నో పోరాటాలు సాగించిందని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేదీన ఉదయం 8గంటలకు గాంధీ మండపం వద్ద ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తమ్మిశెట్టి రంగసురేష్, కోశాధికారి షేక్ ఖాదర్‌మోహిద్దీన్, ఉపాధ్యక్షులు ఆర్ నాగబుజ్జి. బీ భానుశ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గిద్దా శ్రీనివాస్, ఆరేటి సతీష్, కార్యవర్గం సభ్యులు ఊసా దుర్గారావు, కట్రెడ్డి శ్రీనివాస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

నేడు పద్మశ్రీ రేలంగి జయంతి

తాడేపల్లిగూడెం అర్బన్ : తెలుగు చలన చిత్ర హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య 107వ జయంతిని ఈనెల 13వ తేదీ సాయంత్రం 6గంటలకు తాడేపల్లిగూడెం లోని బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహించనున్నారు.

హలో.. హలో..
సమాచారం

హౌసింగ్ డీఈ :	70939 30591
ఐకెపి కో-ఆర్డినేటర్ :	98663 16403
ఐకేపీ ఏపీఎం :	99085 423
ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో :	97046 00526
ఐటిడిఎస్ కార్యాలయం :	08823-222256
వ్యవసాయ మార్కెట్ కార్యాలయం :	08823-222239
ఏఎస్‌డబ్ల్యువో కార్యాలయం :	08823-223789
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ :	91001 21264
ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ :	95533 23880
ప్రభుత్వాసుపత్రి :	08823-222534
గవర్నమెంటు డిగ్రీకళాశాల :	94922 34488
గవర్నమెంటు జూనియర్ కళాశాల :	08823-222208
గవర్నమెంటు ఐటీఐ :	88868 82171
సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల :	97045 98129
టీటీడీ కల్యాణ మండపం :	94400 62254

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

చింతలపూడి	: 98856 65001
కామవరపుకోట	: 98662 37516
లింగపాలెం	: 94413 89314

● సినిమాలు

చింతలపూడి :

శ్రీరత్నమినీ	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరత్న	లై
గౌరి	స్పైడర్‌మాన్
శారదామినీ	జయ జానకి నాయక

సా...గుతున్న వరి నాట్లు

దెందులూరు : దెందులూరు మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే మండలంలో దాదాపు 4 వేల ఎకరాల వరి నాట్లు పూర్తి కాగా అక్కడక్కడా నాట్లు వేస్తున్నారు. ముందుగా ఊడ్చిన వరిపొలాలు కలుపులు పట్టడంతో అటు ఊడ్పులు, ఇటు కలుపు తీత పనులు గ్రామాల్లో ముమ్మరంగా జరుగుతున్నాయి.



దెందులూరులో వరి నాట్లు వేస్తున్న కూలీలు

నేరము శిక్ష



ఇంటర్‌నెట్‌ను దుర్వినియోగం చేయకూడదు

వి. రామకోటేశ్వరరావు, సబ్ ఇనస్పెక్టర్, పెదవేగి

"పరిణతిలేని వయస్సులో బాలలు ఇంటర్‌నెట్ వినియోగంతో వక్రమార్గంలో పయనించే ప్రమాదం ఉంది. సరైన ఆలోచన లేకపోవడం, తప్పొప్పులను బేరీజు వేసే వయస్సు కాకపోవడంతో పిల్లలు ఇంటర్‌నెట్, ట్విట్టర్, ఫేస్‌బుక్‌ల వంటి సోషల్ మీడియా మోజులో పడి, పెడత్రోవ పట్టే ప్రమాదం ఉంది. పిల్లలు ఎలాంటి పనులు చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలి. ఏదైనా అనుమానం కలిగితే అప్రమత్తమై తక్షణం పిల్లలను దానినుంచి బయటకు తీసుకొచ్చే ఏర్పాటు చేయాలి. పిల్లలకు సమయం విలువను తెలియజెప్పి, జీవితంలో ఉన్నత లక్ష్యాలవైపు పయనించేలా చైతన్యపరచాలి. ఉత్తమ పౌరులుగా తయారు చేయాలి."

● పెదవేగి

వికలాంగ పింఛన్ ఇప్పించండి..

దెందులూరు : రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా వృద్ధులు, వితంతువులకు పింఛను పథకాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా వృద్ధులకు రూ.1,000, వికలాంగులకు రూ. 1,500 అందిస్తోంది. ఈ పథకంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రభుత్వం జన్మభూమి కమిటీలను నియమించింది. స్థానికంగా ఉండే ఈ కమిటీ సభ్యుల ద్వారా అర్హులందరికీ న్యాయం జరుగుతుందన్నది ప్రభుత్వ ఉద్దేశం. అయితే మండలంలో నేటికీ అర్హులైన వికలాంగులు, వితంతువులు, వృద్ధులు ప్రతీ నిత్యం పంచాయతీ కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల వద్ద పెన్షన్ల కోసం కాళ్ళు అరిగేలా తిరుగుతూ దరఖాస్తులు చేస్తూనే ఉన్నారు. కొంతమంది చనిపోయిన వారికి సైతం పెన్షన్లు ఇచ్చిన ఘటనతో జిల్లా కలెక్టర్ ఇద్దరు, ముగ్గురు కార్యదర్శులపై గతంలో వేటు వేశారు. మరోపక్క 70 సంవత్సరాలు ఉన్న వృద్ధుడికి పెన్షన్‌రాక కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న పరిస్థితి కనిపిస్తోంది. మండలంలోని కొవ్వలి గ్రామానికి చెందిన దివ్యాంగుడు నున్న సందీప్ తల్లి మేరమ్మతో కలిసి కొవ్వలి పంచాయతీ కార్యాలయంలో పెన్షన్ కోసం మళ్ళీ దరఖాస్తు చేసుకున్నాడు. ప్రభుత్వం 75 శాతం వికలాంగ సర్టిఫికెట్ ఇచ్చినప్పటికీ, తనకు వృద్ధాప్య పింఛను వస్తోందని, వికలాంగ పింఛన్ ఇప్పించాలని దివ్యాంగుడు సందీప్, అతడి తల్లి మేరమ్మ కొవ్వలి సర్పంచ్ రత్నాంజలి, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావులకు వినతి పత్రం ఇచ్చారు. మండలంలో ఇలాంటి సంఘటనలు చాలా ఉన్నాయి. ప్రభుత్వాధికారులు అర్హత ఉన్న ఎవరికైనా సరే పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు కోరుతున్నారు.



కొవ్వలి సర్పంచ్‌కు వినతిపత్రం ఇస్తున్న దివ్యాంగుడు సందీప్

'మానవత' స్వచ్ఛంద సంస్థ నూతన కార్యవర్గం ఎంపిక

పెదపాడు (పెదపాడు) : మానవత స్వచ్ఛంద సంస్థ పెదపాడు మండల నూతన కార్యవర్గం ఎంపిక, ప్రమాణ స్వీకారం శనివారం జరిగింది. శ్రీకృష్ణ గురుకుల పాఠశాల ఆవరణలో జరిగిన 2017-18 నూతన కార్యవర్గం ఎంపికలో అధ్యక్షుడిగా కుకునూరి సీతారామకృష్ణారావు, కార్యదర్శిగా ఇన్నమూరి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా భోగరాజు రామ్మోహన్, ఉపాధ్యక్షుడిగా పొలుపర్తి కన్నారావు, సంయుక్త కార్యదర్శిగా ఆళ్ల బలరామకృష్ణ, ఈసీ మెంబర్లుగా ముసునూరి రామకృష్ణ, యలమంచి సత్యనారాయణ, జుజ్జువరపు ఉమామహేశ్వరరావు, చేవూరి వెంకట్రావు ఎంపికయ్యారు. వీరితో అధ్యక్షుడు కుకునూరి సీతారామకృష్ణారావు ప్రమాణ స్వీకరణ చేయించి, సభ్యులనుద్దేశించి మాట్లాడారు. మానవత సంస్థ ఏర్పాటు చేసిన నాటి నుంచి నేటి వరకు విద్య, వైద్యం, సామాజిక, ఆర్థిక సహకారం అందించి పలువురిని ఆదుకున్నట్టు వెల్లడించారు. ఇదేవిధంగా సంఘ సభ్యులు, దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



సోమవరప్పాడులో న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొన్న జనం

సిల్టు తొలగించాలని వినతి

కొత్తూరు (పెదపాడు) : గ్రామంలో అంతర్గత రహదారుల వెంబడి, కచ్చా డ్రెయిన్లలో పేరుకుపోయిన సిల్టును తొలగించాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలో మురుగు నీరు పారేందుకు పక్కా డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల కచ్చా డ్రెయిన్లలో సిల్టు పేరుకుపోయి మురుగునీటితో పాటుగా వర్షపునీరు రోడ్లపైకి చేరుతుంది. ఇలా నిల్వ ఉన్న మురుగునీటిలో దోమల ఉధృతి పెరిగిపోయి దోమలు విజృంభిస్తున్నాయని, తాము అనారోగ్యం బారిన పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది పట్టించుకుని డ్రెయిన్లలో సిల్టు తొలగించి దోమల నివారణకు ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండాలి

పెదపాడు : గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాల్సి ఉందని పెదపాడు తహసీల్దారు జీజేఎస్‌కుమార్ తెలిపారు. పెదపాడు తహసీల్దారు కార్యాలయం వద్ద జరిగిన వివిధ రెవెన్యూ సేవలపై గ్రామ స్థాయి అధికారులతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా తహసీల్దారు కుమార్ మాట్లాడుతూ భూమిశిస్తు వసూళ్లను వేగవంతం చేయడంతో పాటుగా, పట్టాదారు పాసు పుస్తకాల జారీ, అర్హులై ఉండి కౌలుగుర్తింపు కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కౌలు గుర్తింపు కార్డులను అందజేయాలని సూచించారు. కౌలుగుర్తింపు కార్డులు ఉన్నవారికి బ్యాంకుల ద్వారా సత్వరమే రుణాలను అందజేసేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. వీటితో పాటుగా మీ సేవా ద్వారా అందే సేవలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

న్యాయ సేవా కేంద్రాలను ప్రజలు వినియోగించుకోవాలి

దెందులూరు : చట్టం దృష్టిలో అందరూ సమానమేనని, పేద, ధనిక అంటూ తేడా లేదని న్యాయసేవాకేంద్రం సభ్యురాలు చల్లపల్లి గిరిజాదేవి అన్నారు. శనివారం మండలంలోని సోమవరప్పాడులో న్యాయసేవాకేంద్రంలో ప్రభుత్వ న్యాయవాది శర్మ, సభ్యుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజాదేవి మాట్లాడుతూ గ్రామీణ శివారు ప్రాంతాల్లో సైతం న్యాయసేవలు అందించేందుకు న్యాయశాఖ న్యాయసేవా కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని వినియోగించుకోవాలని సూచించారు. పలు గ్రామాల నుంచి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.



దెందులూరు సమీపంలో వరదనీటికి మునిగిన వరిపొలాలు

నీట మునిగిన వరి చేలు

దెందులూరు : మండలంలో వరద ఉధృతికి దెందులూరు, కొవ్వలి పరిధిలో వరి పొలాలు, ఆకుమడులు నీటమునిగాయి. స్పందించిన తహసీల్దార్ సత్యనారాయణ దెందులూరు జాతీయరహదారి, పెట్రోలు బంకు సమీపంలో ఉన్న వరిపొలాలు ముంపునకు కారణాలు పరిశీలించి కిందకు వెళ్ళే తూరలు పూడుకుపోవడంతో యుద్ధప్రాతిపదికన పూడికతీసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన వెంట పలువురు అధికారుల బృందం ఉన్నారు.

కోళ్ల వ్యర్థాల వాహనం సీజ్

తోటగూడెం (పెదపాడు) : చేపల చెరువులకు మేతగా వేసేందుకు కోళ్ల వ్యర్థాలను తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేసినట్టు పెదపాడు ఎస్సై కె.రామకృష్ణ తెలిపారు. శని వారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ 37 టీసీ 4885 బొలెరో వాహనంలో కోళ్ల వ్యర్థాలను తీసుకువస్తుండగా గమనించి ఆ వాహనాన్ని సీజ్ చేసినట్టు వెల్లడించారు. కోళ్ల వ్యర్థాలను కొల్లేరు సమీపంలో గొయ్యి తీసి పూడ్పించామని చెప్పారు. ఈ ఘటనకు సంబంధించి నంద్యాల నాగరాజు అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్సై

పెదవేగిలో వాహన తనిఖీలు

పెదవేగి : రహదారిపై తిరిగే వాహనాల రికార్డులు సక్రమంగా లేకపోతే చట్టప్రకారం చర్యలు తప్పవని పెదవేగి ఎస్సై వి.రామకోటేశ్వరరావు హెచ్చరించారు. పెదవేగిలో శనివారం వాహనాల తనిఖీ చేపట్టారు. రికార్డులు సక్రమంగా లేని, హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి, యూనిఫాం ధరించని ఆటో డ్రైవర్లకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహన చోదకులు ఖచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్రవాహనదారులు ఇప్పటికీ హెల్మెట్‌లు ధరించడంలేదని, వాహన ప్రమాదాల మృతుల్లో ఎక్కువశాతం హెల్మెట్ ధరించనివారే ఉన్నారని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ద్విచక్రవాహనదారులు హెల్మెట్‌ను విధిగా ధరించాలని ఆయన సూచించారు. హెల్మెట్ శిరోభారం కాదని, వాహనదారుడి ప్రాణాలను కాపాడుతుందని గుర్తించాలని రామకోటేశ్వరరావు తెలిపారు.

అర్హులందరికీ ఎన్టీఆర్ గృహాలు

కొత్తూరు, తాళ్లగూడెం, జయపురం (పెదపాడు) : అర్హులైన వారందరికీ ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా ఎన్టీఆర్ ఇళ్ల నిర్మాణాలకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రత్యేక గ్రామ సభల అధికారులు తహసీల్దారు జీఎఎస్ కుమార్, ఎంపీడీవో ఎస్.ఆశీర్వాదం తెలిపారు. స్మార్ట్ పల్స్ సర్వేలో ఇవ్వబడిన ఎస్సీసీసీ జాబితాలలో ఇల్లు, వాకిలి లేని వారికి ఇల్లు కల్పించేందుకు గాను నిర్వహిస్తున్న గ్రామ సభలు పెదపాడు మండలం కొత్తూరు, తాళ్లగూడెం, జయపురం గ్రామాల్లో గ్రామ సభ అధ్యక్షుడు ఎంపీడీవో ఆశీర్వాదం, తహసీల్దారు జీజేఎస్‌కుమార్‌ల అధ్యక్షతన శనివారం జరిగాయి. ఈ సందర్భంగా వారు గ్రామసభలనుద్దేశించి మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ హౌసింగ్ పథకంలో ఇళ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలోనూ గ్రామసభలు నిర్వహించి అర్హులను గుర్తిసామన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు గుడిపాడు గ్రామంలో, వట్లూరు గ్రామంలో ఉదయం 10 గంటలకు, వసంతవాడ గ్రామంలో ఉదయం 10 గంటలకు ఆయా గ్రామాల పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామసభలు నిర్వహిస్తామన్నారు.

స్వయం ఉపాధి దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు..

దెందులూరు : దెందులూరు మండలంలోని స్వయం ఉపాధి ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులకు ముఖాముఖి ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని దెందులూరు ఎంపీపీ పప్పల సుశీల, జడ్పీటీసీ ముమ్మడి సక్కుకుమారి తెలిపారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వేణుగోపాల్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు స్వయంగా బయోమెట్రిక్ వేలిముద్ర ద్వారా ఇంటర్వ్యూలకు హాజరుకావాలని అన్నారు. 16వ తేదీన గోపన్నపాలెం, గంగన్నగూడెం, అక్కిరెడ్డిగూడెం, 17న మలకచర్ల, చల్లచింతలపూడి, మేదినరావుపాలెం, జోగన్నపాలెం, 18న తిమ్మనగూడెం, ముప్పవరం, కొత్తగూడెం, 19న కొవ్వలి, పోతునూరు, దోసపాడు, 21న గోపన్నపాలెం, సోమవరప్పాడు, 22న గాలాయిగూడెం, 23న రామారావుగూడెం, సానిగూడెం, శ్రీరామవరం, దెందులూరు, 24న శింగవరం, 28న మండలంలోని అన్ని సహకార సంఘం బ్యాంకుల పరిధిలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామన్నారు.



ఎంపీడీవో కార్యాలయంలో మాట్లాడుతున్న ఎంపీపీ, జడ్పీటీసీ

విద్యార్థులకు క్రీడా పోటీలు

పెదవేగి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాలల్లో ఘనంగా నిర్వహించడానికి ఉపాధ్యాయులు ఏర్పాట్లు చేస్తున్నారు. విద్యార్థులకు అంతర్గత ఆటలపోటీల నిర్వహణతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన తర్ఫీదు ఇస్తున్నారు. పెదవేగిలోని ఏపీ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో విద్యార్థులకు కోలాటం, డంబుల్స్, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలపై శిక్షణ ఇస్తున్నారు. విజయరాయిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవంనాడు బహుమతులు అందించనున్నారు.



పోటీల్లో భాగంగా షాట్‌పుట్ విసురుతున్న విద్యార్థి

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహ ం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. కాప్రారం ▸..............................
2. ఆయంల ▸..............................
3. కరంర్పూ ▸..............................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸....................
2. YRAE ▸....................
3. TECU ▸....................

పదాలు కనుక్కోండి



కాంక్రీట్ నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం




పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్




టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?

బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.


టీచర్ : !!!!!!!!

చెప్పగలరా?



విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : విలోమం జంతర్‌మంతర్ : 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్ : 1. WOOL 2. YAER 3. CUTE

జామాయిల్!

(1వ పేజీ తరువాయి)

జామాయిల్ సాగు కోసం వాటిని తొలగించి జామాయిల్ సాగుకు రైతులు దిగారు. కొంత మంది దీనిపై లాభాలను గడించినా కొంత కాలంగా నష్టాలను చవి చూస్తూ వస్తున్నారు. ప్రస్తుతం దీని పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నష్టాలను భరించ లేక ఉన్న జామాయిల్ తోటలను ఏదో ధరకు అమ్మేసి ప్రత్యామ్నాయ పంటలను వేసేందుకు రైతులు చూస్తున్నారు. జిల్లాలో వేల ఎకరాల్లో జామాయిల్ తోటలు విస్తరించి ఉన్నాయి. అయితే గిట్టుబాటు ధరలు లేక రైతాంగం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ళ తర బడి కష్టపడి సాగు చేసిన జామాయిల్ తోటలను దళా రులు తన్నుకుపోతున్నారు. తక్కువ ధరలకే రైతులను కొ ల్లగొట్టి పేపర్ మిల్లుల యజమానులకు ధారాదత్తం చే స్తున్నారు. గతేడాది నుంచి జిల్లాలో కలపను కొనుగోలు చేసే వారు కరువయ్యారు. పేపర్ మిల్లుల యజమానులు ప్రైవేట్ వ్యక్తుల వైపే మొగ్గు చూపుతుండడంతో రైతన్నకు తగిన ధర రాక నష్టపోతున్నారు. మరోవైపు మార్కెటింగ్ శాఖ రూ.కోట్లలో ఆదాయం కోల్పోతుంది.




• నర్సరీలకు తీవ్ర నష్టం

జామాయిల్ మొక్క నర్సరీలకు జంగారెడ్డిగూడెంకు మంచి పేరుంది. 2009-10 సంవత్సరం నుంచి అటు గుజరాత్, మధ్యప్రదేశ్‌తో పాటు విశాఖ, తూర్పుగోదావరి, కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల్లోని పలు ప్రాంతాల నుంచి రైతులు వచ్చి ఇక్కడ మొక్కలను కొనుగోలు చేసుకుని వెళ్లే వారు. దీంతో జంగారెడ్డిగూడెం పట్టణంలో పుట్టగొడుగుల్లా జామాయిల్ నర్సరీలు వెలిశాయి. 2010వ సంవత్సరంలో ఒక్క మొక్క రూ.6 నుంచి రూ.7లకు కొనుగోలు చేసే వారు. అప్పట్లో టన్ను జామాయిల్ పంట టన్ను రూ.6వేలకు పైగానే ఉండేది. అప్పటి నుంచి ధరలు బాగానే ఉన్నా నాలుగు సంవత్సరాల నుంచి ధరలు పడిపోయాయి. ఏక్షణంలో ఏ ధరలు ఉంటాయో తెలియని పరిస్థితుల్లో రైతులు నష్టపోతున్నారు. ప్రస్తుతం టన్ను రూ.2500 మాత్రమే ఉంది. ఇక నర్సరీలోని జామాయిల్ మొక్క ఒక్కొక్కటీ రూ.1.50లకు పడిపోయింది. ఈ ధరలకు నర్సరీలను నిర్వహించలేక యజమానులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారు. నర్సరీల నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం ఉచిత విద్యుత్‌ను అందిస్తుందని ఏపీ ప్రభుత్వం కూడా అదే స్కీమ్‌ను అమలు చేస్తే కాస్త అప్పుల ఊబిలో నుంచి ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంటుందని నర్సరీ యజమానులు అభిప్రాయపడుతున్నారు..

గతంలో ధర బాగుండేది

వల్లూరి బాబ్జి, విఘ్నేశ్వర క్లోన్స్ జంగారెడ్డిగూడెం



2004 నుంచి మొక్కలను వైజాగ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్‌తో పాటు పలు జిల్లాల రైతులు ఇక్కడ నుంచి తీసుకువెళ్ళేవారు. అప్పట్లో రోజు కూలి రూ.30లు, ఒక్క మొక్క ధర రూ.6లు, టన్ను జామాయిల్ కర్ర రూ.6వేలు. ప్రస్తుతం రోజు కూలి.రూ.120లు, ఒక మొక్క రూ.1.50లు, టన్ను కర్ర రూ.2500లుగా ఉంది.

నోటు.. నాణెం

(1వ పేజీ తరువాయి)

జనంలో తగ్గింది. వీటన్నింటికీ కేంద్రం విధించిన అనేక షరతులు ఒక కారణమైతే.. బ్యాంకులో దాచుకుంటే పన్ను కట్టాల్సి వస్తుంది. అంత బాధ ఎందుకు.. ఇంట్లోనే దాచుకుంటే ఏ గొడవ ఉండదుకదా.. అనే ఒకే ఒక్క ప్రచారం వ్యవస్థను తల్లకిందులు చేసే స్థాయికి చేరింది. ఈ జిల్లాలో పెద్ద నోట్లు రద్దయిన దరిమిలా దఫాల వారీగా ఆరు వేల కోట్లు వచ్చిపడ్డాయి. వీటిలో అత్యధికం రెండు వేల నోట్లే. మొదటి రెండు నెలల్లో బ్యాంకుల్లో డిపాజిట్ అయిన మొత్తం వెయ్యి కోట్లకు లోబడే. మిగతా ఐదు వేల కోట్లు ఇప్పటికీ బ్యాంకులకు చేరనేలేదు. వ్యాపారులు, మధ్యతరగతి కుటుంబీకులు కాస్త డబ్బు ఉన్న వారు కూడా రెండు వేల నోట్లను భద్రపరిచారు. తక్కువ సంఖ్యలో ఎక్కువ నగదు దాచుకోవడానికి వీలుంది కాబట్టి అందరూ ఇదే పనిచేశారు. ఈ దెబ్బతో మార్కెట్‌లో చలామణిలో ఉన్న నోట్లన్నీ పది నుంచి 500లోపు మాత్రమే. అక్కడక్కడ తప్ప మరెక్కడా రెండు వేల నోట్లను బయటకు తీస్తే ఒట్టు. ఉన్నంతలోనే చిల్లరతో సరిపెట్టేస్తున్న వారు అనేకమంది. దీనికితోడు పది రూపాయల నోట్లు చలామణి భారీగా పెరిగింది. పెద్ద నోట్లు రద్దయిన మొదటి నెలలో వచ్చిన కరెన్సీలో ఇదొక భాగం. ఇప్పటికీ ఈ నోట్లే వ్యాపార లావాదే వీల్లో 15 శాతం వరకు ఉంటున్నాయి. 500, రెండు వేల నోట్లను పక్కనపెట్టి 10, 20, 50 నోట్లు మనుగడ పెరిగింది. వాడకం ఆ స్థాయిలోనే ఉంది. ఇలాంటి పరిస్థితుల్లోనే కేంద్ర ప్రభుత్వం ఎప్పుడో ఒక రోజు హఠాత్తుగా రెండు వేల నోట్లను రద్దు చేయడం ఖాయం అనే ప్రచారం ఎప్పటి నుంచి మొదలైందో అప్పటి నుంచే మార్కెట్‌లో కరెన్సీ మారకం కాస్త తిరగబడింది. ఏ స్థాయిలో అంటే రెండు వేల నోట్లే ఎక్కడైనా కనిపిస్తున్నాయి. ఇప్పటిదాకా రెండు వేల నోట్లు దాచిన వారంతా ఈ ప్రచారానికి భయపడి ఉన్న నగదంతా మార్కె ట్‌లోకి చెలామణి చేస్తున్నారు. 'నిజమో, అబద్ధమో తెలియదు. రెండు వేల నోట్లను రద్దు చేస్తారంటూ ఆ నోటా ఈనోటా చెబుతూనే ఉన్నారు. అదే ప్రభుత్వం గట్టిగా చెబితే నమ్మేవారమే. కాని అటు నుంచి గట్టిగా వినిపించిన మాటంటూ లేదు. ఎందుకైనా మంచిదని ఇప్పటిదాకా మేం దాచుకున్న 90 వేల విలువైన రెండు వేల నోట్లను 500 నోట్లుగా మార్చేసుకుంటున్నాను' ఏలూరులో ఒక వ్యాపారానికి వచ్చిన వ్యక్తి చెప్పిన మాట ఇది. వ్యాపారులు సైతం రెండు వేల నోట్లపై చెలరేగుతున్న ప్రచారంతో ఇప్పటికే అలెర్ట్ అయ్యారు. ఎందుకైనా మంచిదని రోజువారీ వాడకంలో వచ్చే 500 నోట్లు పక్కనపెట్టి రెండు వేల నోట్లను బయటకు తీస్తున్నారు. ఎంతలో ఎంత మార్పు. అసలు విప్పలవిడిగా కనిపించే 500 నోట్లు ఏమవుతున్నాయని మిగతా వారు తలలు బాదుకుంటున్నారు. ప్రస్తుత వదంతులు వట్టివేనని కేంద్రం నుంచి సంకేతాలు అందుతున్నా సరే ఇప్పుడు 500 నోట్లకు వచ్చిన డిమాండ్ రెండు వేల నోట్లకు లేదు.

పది రూపాయల నాణెం కట్ :

గడచిన ఐదారు నెలలుగా వెలువడుతున్న వదంతులు సైతం పది రూపాయల నాణెంను మింగేసేలా ఉన్నాయి. అక్షరాలా ఇప్పుడు అదే జరుగుతుంది. రిటైల్ మార్కెట్‌లో ఇప్పటికీ పది రూపాయల నాణెం తమకు వద్దంటూ తిరస్కరిస్తున్న వ్యాపారులు ఎందరో. ఒకవైపు బ్యాంకు అధికారులు ఇవన్నీ వదంతులే.. ఎవరైనా పది రూపాయల నాణెంను తిరస్కరిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించే స్థాయి వరకు వచ్చింది. పాన్‌షాపులు, రిటైల్ మార్కెట్‌దారులు మాత్రం ఇంకా దిక్కులు చూస్తున్నారు. ఒకవైపు పది రూపాయల నాణెం రద్దవుతుందనే ప్రచారం ఒకవైపు, కాదుకాదు.. ఇవన్నీ అపోహలే అంటూ అధికారులు పరస్పర భిన్నవాదనలు వినిపిస్తున్నారు. అయినా పది నాణెం మాత్రం పల్లెల్లో చెల్లితే ఒట్టే. ఇప్పుడున్న పరిస్థితుల్లో అసలే నగదు కొరత వెన్నాడుతుంటే పది రూపాయల నాణెంకు కూడా వదంతుల రూపంలో ఎసరు పెట్టారు.

ముగిసిన గడువు..

(1వ పేజీ తరువాయి)

కేటాయించారు.ఎల్అండ్‌టి కంపెనీకి నిర్మాణ బాధ్య తలను అప్పగించారు. ఏపీటిడ్‌కో ఆధ్వర్యంలో ఇళ్ళను నిర్మిస్తున్నారు. అయితే ఇంటి నిర్మాణానికి వ్యయం అధికంగా అవుతుందన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమైంది. దాంతో వ్యయాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకుంది. ఏపీటిడ్‌కో తగ్గించిన ధరలను ప్రకటించింది. అయినా సరే లబ్ధిదారుల నుంచి స్పందన అంతంతమాత్రంగానే ఉంది. తగ్గించిన ధరలపై లబ్ధిదారుల్లో అవగాహన క ల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. అయినా సరే గడువు వల్ల డిడిలు చెల్లించలేదు. ఆగస్టు 15వరకు డిడిలు చెల్లించే అవకాశాన్ని కల్పించారు. అయితే శనివారం నుంచే బ్యాంకులకు సెలవులు వచ్చేశాయి. దాంతో లబ్ధిదారులు ముందుకు వచ్చినా డిడిలు చెల్లించేందుకు అవకాశం లేకుండా పోయింది. ఇప్పటిదాక 50శాతం మంది కూడా మూడు పట్టణాల్లో డిడిలు చెల్లించలేదు.

గడువు పెంచే అవకాశం

ప్రాజెక్టు పూర్తికావాలంటే లబ్ధిదారులంతా ఏదొక కేటగిరికి డిడిలు తప్పనిసరిగా చెల్లించాలి. లేదంటే ప్రాజెక్టు పూర్తయ్యే అవకాశం లేదని అధికారుల్లో గుబులు నెలకొంది. అయితే ప్రస్తుతం ఎంపికైన లబ్ధిదారులకు మరో అవకాశాన్ని ఇవ్వనున్నారు. అప్పటిలోగా డిడిలు చెల్లించకపోతే కొత్తవారికి ఆ జాబితాలో చోటు కల్పిస్తారు. ఏపీటిడ్‌కో ఆదిశగా ముందస్తు చర్యలకు ఉపక్రమించింది. కొత్తగా ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చుంటూ దిశానిర్దేశం చేసింది.పెంచిన గడువులోనూ డిడిలు సమర్పించకపోతే ఇక కొత్తవారికి అవకాశం కల్పించే దిశగా చర్యలు తీసుకోనున్నారు. వాస్తవానికి 300 కేటగిరికి చెందిన లబ్ధిదారులు రూ.500లు చెల్లిస్తే సరిపోతుంది. 365 చదరపు అడుగుల కేటగిరి లబ్ధిదారులు రూ.50 వేలు చెల్లించాలి. మొదటి విడతలో రూ.12500లు చెల్లించాల్సి ఉంటుంది. అలా నాలుగు విడతల్లో మిగిలిన మొత్తాన్ని జమచేయాలి. 430 చదరపు అడుగుల కేటగిరి లబ్ధిదారుల వంతున రూ.లక్ష జమచేయాలని నిర్ణయించారు. ప్రతీమూడునెలలకు ఒకసారి రూ.25వేల వంతున డిడి రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. అయితే లబ్ధిదారుల నుంచి ఆసక్తి లేకపోవడం పై అధికారుల్లోనూ విస్మయం వ్యక్తమవుతుంది. ఏపీటిడ్‌కో ప్రకటించిన కొత్త ధరల్లోనూ చదరపు అడుగు నిర్మాణ వ్యయం రూ.1850లకు పైగా అవుతుంది. అదికూడా భారంగానే ఉంటుందని లబ్ధిదారుల్లో ఒకింత మీమాంస నెలకొంది.

డీడీలు చెల్లించింది 50శాతం లోపే

ప్రస్తుతం పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం పట్టణాల్లో 9723 మంది లబ్ధిదారులు మాత్రమే డిడిలు చెల్లించారు. ఇది 50శాతం లోపే ఉంది. తాడేపల్లిగూడెంలో 5376 ఇళ్ళు కేటాయిస్తే ఇప్పటికి 1833 మంది మాత్రమే డిడిలు సమర్పించారు. భీమవరం పట్టణంలో 9500 మంది లబ్ధిదారులకు 4017 మంది డిడిలు చెల్లించారు. పాలకొల్లు విషయానికి వస్తే 7159 ఇళ్ళు కేటాయించారు. అందులో 3873 మంది లబ్ధిదారులు మాత్రమే డిడిలు చెల్లించినవారిలో ఉన్నారు. అయితే బ్యాంకులు తెరుచుకున్న తరువాత మళ్ళీ గడువు తేదీ ప్రకటించే అవకాశం ఉంది. ఆలోగా డిడిలు సమర్పించేందుకు అవకాశం కల్పిస్తారు. అప్పటికి లబ్ధిదారుల్లో స్పందన కొరవడితే కొత్తవారికి చోటు కల్పిస్తారు. అయితే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతీ ఇంటికి రూ.3లక్షల వంతున రాయితీ కల్పిస్తాయి. లబ్ధిదారుని వంతు మినహాయించిమిగిలిన మొత్తానికి బ్యాంకుల ద్వారా రుణంగా అందజేస్తారు.

	కేటగిరి	కొత్తధర (లక్షల్లో)	లబ్ధిదారుడి వాటా	బ్యాంకు రుణం
భీమవరం	300	5.86	రూ.500	రూ.2,85,500
	365	6.65	రూ.50వేలు	రూ.3,15,000
	430	7.54	రూ. లక్ష	రూ.3,54,000
పాలకొల్లు	300	5.83	రూ.500	రూ.2,82,500
	365	6.68	రూ.50వేలు	రూ.3,18,000
	430	7.58	రూ. లక్ష	రూ.3,58,000
టిపిగూడెం	300	5.79	రూ.500	రూ.2,78,500
	365	6.80	రూ.50వేలు	రూ.3,30,000
	430	7.67	రూ.లక్ష	రూ.3,67,000

అయ్యో..రొయ్య!



(1వ పేజీ తరువాయి)

రావడంతో 15 నుంచి 20 డిగ్రీల ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులకు గురి అవుతోందని ఆక్వా నిపుణులు చెప్పారు. దీని వల్ల కీలకమైన తెల్లమచ్చల వ్యాధి (డబ్ల్యూఎస్‌ఎస్‌వి) సోకింది. ఇంకా విబ్రియో కూడా సోకడంతో ఈ 45రోజుల మధ్య వివిధ కౌంట్‌లలో ఉన్న రొయ్యలను పట్టుబడులు పట్టేశారు. దీని వల్ల కోట్లాది రూపాయలు మధ్యలోనే ఆగిపోయింది. జూన్, జూలై నెలలోనే ఈ పరిస్థితి దాపురించింది. దీని వల్ల జిల్లాలో రోజు వారీగా పట్టుబడులలో 50శాతం తగ్గిపోయిందని అంచనా.

వచ్చే నెలలో భారీగా కొత్త సాగు..

ప్రస్తుతం సాగు బాగా మందకొడిగా ఉంది. తక్కువ మొత్తంలో పిల్లలు వేస్తున్నారు. ఈనెల ఆఖరి నుంచి మొదలై వచ్చే నెలలో భారీగా రొయ్యపిల్లలను వేయడానికి రైతులు సిద్ధమవుతున్నారు. ఇందుకు చెరువులను సిద్ధం చేస్తున్నారు. ప్రస్తుతం రొయ్యపిల్ల ధర కూడా అధికంగా 35పైసలు పలుకుతోంది. ఈ ధర కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. వచ్చే నెలకు కనీసం 25వేల ఎకరాలలో సాగు కొత్తగా ఆరంభమయ్యే అవకాశం ఉం దని అంచనా. రాష్ట్రంలో సుమారు 200హేచరీలు ప్రైవే టు రంగంలో పిల్లలను సిద్ధం చేస్తున్నాయి. ప్రభుత్వం నుంచి 2హేచరీలలోనే అందుబాటులో ఉన్నాయి. తాజా గా చెరువులలో రొయ్యలు లేకపోవటంతో రూ.50ల నుంచి రూ.60ల వరకు కిలో రొయ్యల ధర పెరిగింది.

రొయ్యల ధరలు ఇలా..

30కౌంట్ రొయ్య ధర రూ.500-రూ.520.
40కౌంట్ రొయ్య ధర రూ.400-రూ.425.
50కౌంట్ రొయ్య ధర రూ.350-రూ.360.
60కౌంట్ రొయ్య ధర రూ.340.
70కౌంట్ రొయ్య ధర రూ.320.
80కౌంట్ రొయ్య ధర రూ.300.
90కౌంట్ రొయ్య ధర రూ.270.
100కౌంట్ రొయ్య ధర రూ.250.

సీడు పట్ల జాగ్రత్త వహించాలి

కొత్తగా సీడు వేసినప్పుడు జాగ్రత్త తీసుకోవాలి. నాణ్యత చూడాలి. వాతావరణం బాగా లేదు. ఆక్సిజన్ లెవల్స్ చూడాలి. ఎకరానికి 50వేల పిల్లలు వేస్తే బాగుంటుంది.

జల్లి వెంకటేష్, ఆక్వా నిపుణుడు

ఇద్దరు సెల్‌ఫోన్ దొంగల అరెస్ట్

ఏలూరుక్రైం : ఇళ్లల్లోకి చొరబడి సెల్‌ఫోన్‌ను అపహరిస్తున్న దొంగలను ఏలూరు నగర సీఐ ఎన్.రాజశేఖర్ ఆధ్వర్యంలో వన్‌టౌన్ ఎస్ఐ కె.రామారావు అరెస్టు చేశారు. ఏలూరు లంబాడీ పేటకు చెందిన తాళాల నాగరాజు, తమ్మిశెట్టి చిరంజీవి కొంత కాలంగా ఇళ్ళల్లోకి చొరబడి సెల్‌ఫోన్లను అపహరిస్తున్నారు. వీరి ప్రవర్తనపై అనుమానం వచ్చిన ఆ ప్రాంత వాసులు ఏలూరు నగర సీఐ రాజశేఖర్‌కు సమాచారం ఇచ్చారు. సీఐ ఆదేశాల మేరకు వన్‌టౌన్ఎస్ఐ కె.రామారావు తన సిబ్బందితో నిఘా ఏర్పాటు చేసి శనివారం సాయంత్రం గజ్జలవారి చెరువు వద్ద వారిద్దరిని అరెస్టు చేసి ఒక సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

ఏలూరు క్రైం : కడుపునొప్పి బాధను భరించలేక ఒక యువకుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పెదవేగి మండలం కొప్పాక గ్రామానికి చెందిన పంతగాని రాజు కూలి పనులు చేస్తూ జీవిస్తున్నాడు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గత కొంత కాలం నుంచి కడుపునొప్పితో బాధపడుతున్న అతను శనివారం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర అస్వస్థతకు గురైన అతడిని ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై ఆసుపత్రి వైద్యులు ఎంఎల్‌సీగా కేసు నమోదు చేసి ఆసుపత్రి అవుట్ పోస్టు పోలీసులకు సమాచారం అందించారు.



క్విట్ ఇండియా వజ్రోత్సవ ర్యాలీలో పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు

క్విట్ ఇండియా వజ్రోత్సవ వేడుక

భీమవరం అర్బన్: స్వాతంత్రోద్యమ ఘట్టాలు, త్యాగధనుల త్యాగాలు చిరస్మరణీమని దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. క్విట్ ఇండియా స్థూప నిర్మాణ కమిటి ఆధ్వర్యంలో క్విట్ ఇండియా వజ్రోత్సవ ర్యాలీని మంత్రి మాణిక్యాలరావు శనివారం ప్రారంభించారు. అవినీతి జాఢ్యం, అరాచకం అణచివేయాలంటే మరో స్వాతంత్ర్యో పోరాటం వంటిది జరగాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు శ్రీనివాసవర్మ, గంటా సోదరులు హరికృష్ణ, గంటా రాజన్న, మజ్జి మహేశ్, కొప్పర్తి శ్రీనివాస్, అల్లూరి సూర్యనారాయణరాజు, ఐవీకే జగ్గరాజు, పొత్తూరి ఆంజనేయరాజులు పాల్గొన్నారు. జేపీ రోడ్డు మీదుగా ర్యాలీ సాగింది.



2కె రన్‌లో పాల్గొన్న ఎస్‌ఆర్‌కెఆర్ విద్యార్థులు

విద్యార్థుల 2కె రన్

భీమవరం ఎడ్యుకేషన్: ఎస్‌ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించడంతో పాటు విద్యార్థులు 2కె రన్ నిర్వహించారు. ముందుగా ప్రపంచ శాంతి వర్ధిలాలి అంటూ విద్యార్థులు 2కె రన్ నిర్వహించారు. అనంతరం పలువురు విద్యార్థులు రక్తదానం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ పార్థసారథి వర్మ, అధ్యాపకులు పాల్గొన్నారు.



జిల్లా పోలీసు కేంద్రలో జిమ్ పరిశీలిస్తున్న ఎస్పీ రవిప్రకాష్

పోలీసు సంక్షేమంపై దృష్టి

ఏలూరు క్రైం: జిల్లా పోలీసు కేంద్రంలో వసతిగృహాలు, ఆసుపత్రి, పోలీసు కో-ఆపరేటివ్ స్టోర్, పోలీసు సబ్సిడీ క్యాంటీన్, గ్యాస్ గోడౌన్, పోలీసు జిమ్‌ను ఎస్పీ ఎం.రవిప్రకాష్ శనివారం పరిశీలించారు. సిబ్బందికి మెరుగైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

పెరటి ద్రాక్ష



కాళ్ళకూరులో ద్రాక్ష, యాపిల్ పండిస్తున్న లక్ష్మీపతిరాజు

కాళ్ళ: శీతల ప్రాంతాలు, కొన్ని ఉష్ణమండల ప్రాంతాలకే పరిమితమైన ద్రాక్ష ప్రస్తుతం ఇంటి పెరట్లో కూడా కాచి అబ్బురపరుస్తున్నాయి. సాధారణంగా నల్లమట్టి ప్రాంతాల్లో ద్రాక్షగుత్తులు కాయడం అబ్బురం. కాళ్ళ మండలం కాళ్ళకూరు గ్రామానికి చెందిన ముదుండి లక్ష్మిపతిరాజు ఇంటి పెరట్లోని ఎర్రద్రాక్ష గుత్తుగుత్తులుగా కాచే చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఏడాది క్రితం హైదరాబాద్ నుంచి ద్రాక్ష మొక్కలను కొనుగోలు చేసి పెరట్లో నాటారు. నెల క్రితం నుంచి గుత్తుగుత్తులుగా పళ్ల కాస్తున్నాయి. 16 నుంచి 20 పళ్లతో ద్రాక్షగుత్తులు ఉన్నాయి. చిత్తూరు, తాడేపల్లిగూడెం తదితర ప్రాంతాల నుంచి యాపిల్, కమల, బారామస్ మామిడి మొక్కలను తెచ్చి నాటారు. చిత్తూరు నుంచి వచ్చిన బారామస్ మామిడి 360 రోజులు కాయలు కాస్తున్నాయి. మామిడి రకంలో సాధారణరకం ఏడాదికి ఒకసారే కాయలు కాస్తాయి. పునాసరకం సంవత్సరానికి రెండు సార్లు కాస్తాయి. బారామస్ మామిడి మాత్రం 360 రోజులు కాస్తాయని తెలిపారు.



పెరటిలో నాటిన యాపిల్ మొక్క



కమలాఫలం మొక్క



ముదుండి లక్ష్మిపతిరాజు

వెంకన్నను దర్శించుకున్న సునిల్

కాళ్ళ : కాళ్ళకూరు వేంకటేశ్వరస్వామిని సినీ హీరో సునిల్ శనివారం రాత్రి దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ అడ్డాల వెంకటగణపతిరాజు హీరో సునీల్‌కు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. ఈ సందర్భంగా సునిల్ మాట్లాడుతూ కాళ్ళకూరు వెంకటేశ్వరస్వామి ఆలయం ఆధ్యాత్మిక కేంద్రంగా ఉందన్నారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు సినీహీరో సునీల్‌తో ఫొటోలు దిగేందుకు ఎగబడ్డారు. అభిమానులతో చాలా సేపు ముచ్చటించి భీమవరం వెళ్ళారు.



వెంకన్న సన్నిధిలో సినీ నటుడు సునిల్

కిటకిటలాడిన ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల వేంకటేశ్వరస్వామిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. దేవాలయ పరిసర ప్రాంతాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లు, తలనీలాలు తీర్చుకునే కళ్యాణకట్టలు, ప్రసాదాల విక్రయకేంద్రాలు భక్తులతో కిటకిటలాడాయి. స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు. అంతరాలయ దర్శనం నిలుపుదలచేసి, లఘుదర్శనం ఏర్పాటు చేశారు. భక్తులకు ఉచిత అన్నదాన ప్రసాదం అందజేశారు. సుమారు 50 వేల మంది భక్తుల వరకు స్వామివారిని దర్శించుకున్నట్లు తెలుస్తోంది.

ఆలయ పరిసరాల్లో కిక్కిరిసిన భక్తులు





నేడు తెలుగుదేశం పార్టీ మండల సమావేశం

పెనుమంట్ర : మల్లిపూడిలో ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి కోరారు.

నేరము-శిక్ష



డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే ఐదు రోజులు జైలు శిక్ష

జి.జె.ప్రసాద్. ఎస్.ఐ. పెనుమంట్ర

‘ డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే ఐదు రోజులు జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా కోర్టు విధిస్తుంది. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. ఈ కేసుల్లో పట్టుబడిన వారిలో యువకులే ఎక్కువగా ఉంటున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారే ఎక్కువ. హెల్మెట్ లేకుండా వాహనం నడుపడం నేరం. పట్టుబడితే రూ.200 జరిమానా విధిస్తాం.దుబాయ్ పంపించి ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ’

● పెనుమంట్ర

అధ్వానంగా కొమ్ముచిక్కాల- వేడంగిపాలెం రహదారి

● ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు ● పట్టించుకోని అధికారులు

పోడూరు : కొమ్ముచిక్కాల-వేడంగిపాలెం మధ్య ఉన్న రహదారి వాహన దారులకు నరకం చూపిస్తోంది. వర్షం వస్తే రోడ్డు అధ్వానంగా మారుతోంది. కొమ్ముచిక్కాల నుంచి వేడంగిపాలెం, వేడంగి, కుమ్మరపాలెం, జిన్నూరు పాలెం, జిన్నూరు వెళ్లే ప్రయాణికులకు ఈ రహదారి చాలా దగ్గర మార్గం. వేడంగిపాలెంలో ఉన్న నిమ్మ రైతులు ఈ మార్గం గుండా నిమ్మకాయల బస్తాలు తీసుకుని మార్కెట్‌కు వెళ్తుంటారు. రోడ్డు దుస్థితిపై నిమ్మ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లంపర్రు, జిన్నూరు గ్రామాల ప్రజలు కొమ్ము చిక్కాలలో నివాసం ఉంటున్న రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖమంత్రి పితాని సత్యనారాయణను కలవడానికి ఈ రహదారి గుండా ప్రయాణిస్తుంటారు. రోడ్డు అధ్వానంగా ఉండడంతో వేడంగి, కవిటం, పి.పోలవరం మీదుగా కొమ్ముచిక్కాలకు వెళ్లాల్సి వస్తోంది. అలాగే పాలకొల్లు, భగ్గేశ్వరం, లం కలకోడేరు, కాపవరం, వాలమర్రు గ్రామాల ప్రజలు కొమ్ముచిక్కాలకు వెళ్ల డానికి సరైన మార్గం లేక ఇబ్బందులు పడుతున్నారు. వేడంగిపాలెం- కొమ్ము చిక్కాల మధ్య ఉన్న రహదారి రెండు కిలోమీటర్లు మేర గోతులు గొప్పులుతో అధ్వానంగా తయారయింది. రోడ్డు నిర్మాణం చేపడితే కొమ్ముచిక్కాల వెళ్లే ప్రయాణికులుకు దగ్గర మార్గం ఏర్పడినట్లవుతుంది. పాలకులు, అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



గోతులు గొప్పులుతో అధ్వానంగా ఉన్న కొమ్ముచిక్కాల- వేడంగిపాలెం రోడ్డు

‘హక్కుల సాధన కోసం పోరాటాలకు సిద్ధం కావాలి’

వేమవరం(ఆచంట) : ప్రజలు తమ హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కేతా గోపాలన్ అన్నారు. కామ్రేడ్ కరుటూరి సత్యనారాయణ పదో వర్ధంతి సభను వేమవరంలో శనివారం నిర్వహించారు. నాయకులు కరుటూరి స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేతా గోపాలన్ మాట్లాడుతూ కరుటూరి ప్రజా సమస్యలు, రైతు సమస్యలు, గ్రామ సమస్యలపై నిరంతర పోరాటం చేశారని, తన జీవితాన్ని పార్టీకే అంకితం చేశారని అన్నారు. కార్యక్రమంలో సీపీఎం పార్టీ సభ్యులు ఇందుకూరి సూర్యనారాయణరాజు, వాసా రామ్మోహన్‌రావు, వర ధర్మారావు, దూనబోయిన సత్యనారాయణ, పి.సత్యనారాయణ, కరుటూరి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కరుటూరి సత్యనారాయణ స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



మొక్కలు నాటుతున్న సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు

మొక్కలు జీవకోటికి ప్రాణాధారం

పెనుగొండ : మొక్కలే జీవకోటికి ప్రాణవాయువును అందించే అమృత హస్తాలని సిద్ధాంతం సర్పంచ్ బిరుదుగంటి రత్నరాజు అన్నారు. పెనుగొండ మండలం సిద్ధాంతంలో శనివారం ఆయన మొక్కలు నాటారు. ప్రతీ వ్యక్తి ఏడాదికి మూడు మొక్కలు నాటి సంరక్షిస్తే కొద్ది కాలానికే పచ్చదనం పరవళ్లు తొక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్కాచినకాపు, మాజీ ఉపసర్పంచ్ కౌరు శ్రీరామమూర్తి, కట్టా చినశ్రీను, శీలం శ్రీను, అంగన్‌వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ వాణి దంపతులకు అరుదైన కానుక

పోడూరు : చిత్రకారులు గీసే బొమ్మలు చూసి అందరూ సంతోషిస్తారు. అలాగే శుద్ధలు, బియ్యం గింజలపై గీసే బొమ్మలును చూస్తే మరింత సంతోషించడమే కాకుండా గీచిన చిత్రకారులను అభినందిస్తారు. ఇదే క్రమంలో పోడూరు ఎంపీపీ గుంటూరి వాణి ఆమె భర్త పెద్దిరాజు చిత్రాలన బియ్యం గింజలపై చెక్కి అందరినీ అబ్బురపరిచాడు నరసాపురంకు చెందిన సూక్ష్మ చిత్రకారుడు కొప్పినీడి విజయమోహన్. ఆయన శనివారం కొమ్ముచిక్కాలలో ఎంపీపీ వాణి పెద్దిరాజుకు వారి చిత్రాలు గీసిన బియ్యం గింజలను కానుకగా అందజేశారు. బియ్యం గింజలపై చెక్కిన తమ చిత్రాలను చూసి విజయ మోహన్‌ను ఎంపీపీ వాణి పెద్దిరాజు అభినందించారు. అతి చిన్న పరిమాణం సైజులో చేతితో పట్టుకోవడానికి కూడా ఇబ్బంది పడే బియ్యం గింజలపై ఎంతో నైపుణ్యంతో బొమ్మలు చెక్కడం విశేషమని వారు పేర్కొన్నారు. సూక్ష్మ చిత్రకారుడు విజయమోహన్‌ను వారు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. వృత్తి నైపుణ్యం ఉన్నవారిని ప్రభుత్వం గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. సూక్ష్మచిత్రకారుడుగా ఇప్పటికే తొమ్మిది అవార్డులు అందుకున్నానని విజయమోహన్ విలేకరులకు తెలిపారు.



ఎంపీపీ దంపతులకు చిత్రపటాలు చెక్కిన బియ్యం గింజలను అందజేస్తున్న విజయమోహన్ (ఇన్‌సెట్‌లో బియ్యం గింజలపై వాణి పెద్దిరాజుల చిత్రాలు)



పూజలు చేస్తున్న దాత నెక్కంటి సుబ్బారావు దంపతులు

ఆంజనేయునికి ప్రత్యేక పూజలు

ఆచంట : ఆచంట రామేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ దాత నెక్కంటి సుబ్బారావు దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. ఆదివారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గొడవర్తి భగవాన్, పలువురు భక్తులు పాల్గొన్నారు.

కొడమంచిలి వేంకన్నకు ప్రత్యేక పూజలు

కొడమంచిలిలో వేంచేసియున్న వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయస్వామి ఆలయాలు శనివారం భక్తులతో కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకోవాలి

ఆచంట : అమరవీరుల త్యాగాలను ప్రతీ విద్యార్థి గుర్తుంచుకోవాలని కె. శ్రీనువాస్‌బాబు అన్నారు. ఆచంట బీసీ బాలుర వసతి గృహంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఉన్నమట్ల ప్రసాద్ అధ్యక్షతన ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ హాస్టల్ వార్డెన్ కె.శ్రీనువాస్‌బాబు ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్రబోస్ వంటి వారు చేసిన త్యాగాలను నేటి విద్యార్థులు గుర్తుంచుకుని వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. డివిజన్ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లు కీలకపాత్ర పోషించారని, వారు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. ప్రతీ విద్యార్థి స్వాతంత్ర్య ఉద్యమం పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవు తాయని అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, కె.ఈశ్వర్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆచంట మండల అధికారులు ఫోన్ నంబర్లు

తహసీల్దార్ -	9491041461
ఎంపీడీవో-	9493742405
ఆర్అండ్‌బీ ఏఈ-	9440818721
హౌసింగ్ ఏఈ-	7799722472
ఎలక్ట్రికల్ ఏఈ -	9440812797
ఏఈ, డ్రెయిన్స్-	9491066980
వ్యవసాయాధికారి	8886612972
ఎస్ఐ -	9440796670
ఎంఈవో -	9949510501
మీసేవా కేంద్రం-	08814-235919

హలో .. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఆచంట	: 99891 07578
పెనుగొండ	: 94410 39222
పెనుమంట్ర	: 72879 56822
పోడూరు	: 9948713777

సినిమా గైడ్

ఆచంట :

కళ్యాణ చక్రవర్తి	లై

వల్లూరు :

విజయకృష్ణ	జయ జానకి నాయక

పెనుగొండ :

వినర్వా	డీజే

చెత్త సేకరణకు జియోట్యాగింగ్

పట్టణంలో ముమ్మరంగా సాగుతున్న ప్రక్రియ

40వేల ఇళ్లకూ అమలు చేసేందుకు చర్యలు

భీమవరం టౌన్ : పట్టణంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణపై సాంకేతిక పరిజ్ఞానం ద్వారా సమాచారాన్ని సేకరించేందుకు వీలుగా మునిసిపల్ అధికారులు ప్రతీ ఇంటిని జియో ట్యాగింగ్ చేస్తున్నారు. ఇందుకు కోసం పట్టణంలో 40వేల ఇళ్లను ట్యాగింగ్‌ను చేసే పనిలో సిబ్బంది నిమగ్నమై ఉన్నారు. ఇప్పటికే ఎంఏయూడీ ఆర్ఎఫ్ఐడీ విధానం ద్వారా పనులు చేపట్టారు. ఏవిధంగా జియోట్యాగింగ్ చెయ్యాలి అనే దానిపైన ఆ తరువాత ఎలా వినియోగించాలో అనే దానిపై ఇప్పటికే సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలో సుమారు 40 వేల ఇళ్ళు ఉన్నట్లుగా అధికారులు నిర్ధారించుకుని దాని ప్రకారం చేపట్టారు. ఇంటి ముందు భాగాన్ని జియో ట్యాగింగ్ చేస్తున్నారు.

ఈ విధానం వల్ల ఉపయోగం ఇలా!

జియో ట్యాగింగ్ పూర్తయిన తరువాత ప్రతీ ఇంటికి ఆర్ఎఫ్ఐడి ట్యాగ్‌ను ఇస్తారు. దీనిని ప్రతీ రోజు ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేసే కార్మికులు సెల్‌ఫోన్ ద్వారా స్కానింగ్ చెయ్యాలి. దీనివల్ల ఆ ఇంటి నుంచి చెత్త సేకరణ చేసిన తరువాత స్కానింగ్ చేస్తే ఆవివరాలు కంప్యూటర్‌లో నమోదవుతాయి. ఇలా ప్రతీ ఇంటి నుంచి చెయ్యవలసి ఉంటుంది. ఏ ప్రాంతంలోనైనా చెత్త సేకరించకపోతే వెంటనే అధికారులకు తెలిసిపోతుంది. మునిసిపాలిటీలో వార్డులను 117 పాకెట్‌లుగా విభజించారు. ప్రతీ పాకెట్‌కు 350 ఇళ్లు ఉంటాయి. ఆ పాకెట్టుకు కేటాయించిన కార్మికులు చెత్తను సేకరించాల్సి ఉంటుంది. దాంతో పాటు ఆర్ఎఫ్ఐడి నెంబర్‌ను స్కానింగ్ చెయ్యాల్సి ఉంటుంది. దీంతో ఇంటింటి నుంచి చెత్త సేకరణ పూర్తి స్థాయిలో అమలు జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. త్వరలో ఈ విధానం అమలులోకి రానుందని అధికారులు చెబుతున్నారు.


ఇంటిని జియోట్యాగింగ్ చేస్తున్న సిబ్బంది

ఆర్టీసీ సమాచారం..

హైదరాబాద్ వెళ్ళే సర్వీసులు :

రాత్రి 8గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కైకలూరు, 9గంటలకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి), గం.9.30ని.లకు బీహెచ్ఈఎల్ వయా కలిదిండి, రాత్రి గం.8.15ని.లకు బీహెచ్ఈఎల్ (గరుడ, ఏపీ), జీడిమెట్ల రాత్రి గం.8.15ని.లకు, ఈసీఐఎల్, రాత్రి 9గంటలకు..

విజయవాడ : ప్రతీ 20నిమిషాలకు బస్ సర్వీస్ కలదు.

విశాఖపట్టణం : ఉదయం గం.6.30ని.లకు, ఉదయం గం.7.30ని.లకు, రాత్రి గం.8.45ని.లకు, గం.9.10ని.లకు, గం.10.10ని.లకు, గం.10.40ని.లకు. సాయంత్రం గం.5.45ని.లకు బత్తిలి(వయా విశాఖపట్టణం).

తిరుపతి : ఇంద్ర ఏసీ సాయంత్రం 6గంటలకు. ఉదయం గం.10.30ని.లకు.

ప్రతీ ఆదివారం తెల్లవారుజామున 5గంటలకు తూర్పు గోదావరి జిల్లా **'వెల్ల'**కు బస్సు ఉంది. ప్రతీ శనివారం ఉదయం గం.4.30ని.లకు ద్వారకాతిరుమలకు బస్సు ఉంది.

డిపో మేనేజర్ గిరిధర్‌కుమార్ సెల్ నెం : 9959225485, ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ ఎంక్వైరీ 08816239100, రిజర్వేషన్ కౌంటర్ నెంబరు 9666089036.

మావుళ్లమ్మ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభం

హాజరైన మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే అంజిబాబు, ఎంపీ గంగరాజు, తదితరులు


శిలాఫలాకాన్ని ప్రారంభిస్తున్న మంత్రి మాణిక్యాలరావు, ఎమ్మెల్యే అంజిబాబు

భీమవరం టౌన్ : మావుళ్ళమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో ఉండి రోడ్డులో దేవస్థానానికి ఉన్న స్థలంలో 5కోట్ల 45 లక్షల రూపాయలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌ను దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ఇటువంటి కాంప్లెక్స్‌లను నిర్మించిన దేవస్థానం అధికారులను, పాలకవర్గాన్ని ఆయన అభినందించారు. అమ్మవారి ఆలయానికి ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు ఆలయానికి ఎదురుగా ఉన్న రెవెన్యూ స్థలాన్ని దేవస్థానానికి అప్పగించడానికి ఆయన చేసిన కృషి అమోఘమని అన్నారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి పాలకవర్గం, అధికారులు కృషి చేస్తున్నారని వారిని కొనియాడారు. అనంతరం ఎంపీ గోకరాజు గంగరాజు, తదితరులు మాట్లాడారు. ముందుగా అమ్మవారి చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం కాంప్లెక్స్‌ను అతిథులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కొటికలపూడి గోవిందరావు(చినబాబు), వైస్ చైర్మన్ ముదునూరి సూర్యనారాయణరాజు, ఏఎంసీ చైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, కౌన్సిలర్ ములుగుర్తి వెంకట్రామయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నల్లం సూర్యచక్రధరరావు, నూనె ఉదయభాస్కర్ కుమర్, నెప్రూ, గోకరాజు నర్సింహరాజు, గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు), దేవస్థానం పాలకవర్గ అధ్యక్షుడు కార్మూరి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోండి..

డివిజన్ పరిధిలో విద్యుత్ సమస్యలు తలెత్తితే విద్యుత్ అధికారుల సెల్ నెంబర్లలో సంప్రదించి పరిష్కరించుకోండి..

టోల్‌ఫ్రీ నెం	1912
లోడ్ మోనటరింగ్ నెం	: 9493177632
ఏడీఈ	: 9440812724,
ఏడీఈ కార్యాలయం	: 958816-222755
భీమవరం డి1 ఏఏఈ	: 9440812780
కార్యాలయం	: 958816-233233
భీమవరం డి2 ఏఏఈ	: 9440812785
కార్యాలయం	: 958816-223448
భీమవరం డి3 ఏఏఈ	: 9440817661
కార్యాలయం	: 958816-234511
భీమవరం రూరల్ ఏఏఈ	: 9440812786
కార్యాలయం	: 958816-233233
భీమవరం డీఈఈ	: 9440812707
వీరవాసరం ఏఈ	: 9440812792
పాలకోడేరు ఏఈ	: 9440812783
ఆకివీడు ఏడీఈ	:9440812725,9440812782
ఉండి ఏడీఈ	: 9440812781
కాళ్ళ ఏఏఈ	: 9440812784

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడదాం

భీమవరం అర్బన్ : మొక్కలు నాటండి.. పెంచండి.. వృక్షాలను జాతికి అందించండి.. ప్రజారోగ్యాన్ని కాపాడండి.. స్వచ్ఛ భారత్ పాటించండి అంటూ బ్యాంక్ కాలనీలో కాలనీవాసులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, మొక్కలు నాటారు. శనివారం చెరుకువాడ రంగసాయి, జిడివి ఫౌండేషన్, ఇన్నర్ వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ జాతీయ సమన్వయకర్త పురిగెళ్ళ రఘురామ్ ముఖ్య అతిథిగా విచ్చేసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ బాల బాలికలు మొక్కలు నాటుతూ ఇంటింటా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రవేశపెట్టి స్వచ్ఛభారత్ దేశవ్యాప్తంగా విశేష స్పందన ఉందన్నారు. కేంద్ర సెన్సార్ బోర్డ్ సభ్యుడు కంతేటి వెంకట్రాజు, ఇన్నర్ వీల్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు గంధం శ్రీదేవి జిడివి ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ ఖన్నాలు పర్యావరణ పరిరక్షణపై వివరించారు. పురపాలక సంఘం సౌజన్యంతో 26మొక్కలు నాటామని, జిడివి ఫౌండేషన్ 200 మొక్కలు నాటే కుండీలు 500 మొక్కలు అందిస్తున్నారని రంగసాయి తెలిపారు. కార్యక్రమంలో మైతా బత్తుల ఐజక్ బాబు, చెల్లబోయిన గోవింద్, జిడివి ఫౌండేషన్ అధ్యక్షుడు జి.రాజెష్ ఖన్నా, ఈపీ శేషు, బెనర్జీ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న జీడీవీ ఫౌండేషన్, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు

మదర్‌థెరిస్సా అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విక్టర్ దేవరాజ్‌కు డాక్టరేట్

భీమవరం : మదర్‌థెరిస్సా ఇంటర్నేషనల్ అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్, ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ పిళ్ళా విక్టర్ దేవరాజ్‌కు హైదరాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ ది న్యూలైఫ్ థియోలాజికల్ కాలేజ్ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రకటించారు. అమెరికాకు చెందిన న్యూయార్క్‌లోని సెమినరీ యూనివర్శిటీ అనుబంధంగా పని చేస్తున్న ఈ కళాశాల ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో దేవరాజ్‌కు ఈ డాక్టరేట్‌ను అందజేస్తుంది. గతంలో ఇంటర్నేషనల్ జాతీయ అవార్డు, అబ్దుల్ కలాం మెమోరియల్ ట్రస్ట్ అవార్డును పొందిన విక్టర్ దేవరాజ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. భీమవరం మునిసిపల్ కార్యాలయంలో ఉద్యోగ పదవి విరమణ చేసిన తరువాత అలయన్స్ క్లబ్ ద్వారా సేవలు చేస్తున్నందుకు ఆయనకు ఈ అవార్డు లభించాయి. దేవరాజ్‌కు ఎమ్మెల్యే అంజిబాబు, మునిసిపల్ చైర్మన్ కొలికలపూడి గోవిందరావు(చినబాబు), కమిషనర్ నాగనరసింహరావు, తదితరులు అభినందనలు తెలిపారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ	**దర్శకుడు**
పద్మాలయ కాంప్లెక్స్ :	**గౌతమ్‌నంద, గ్రీన్‌కార్డులు**
నటరాజ్	**దువ్వాడ జగన్నాధమ్**
కిషోర్ హబ్	**ఫిదా, జబ్ హర్రీ మెట్ సెజల్**
విజయలక్ష్మి కాంప్లెక్స్ :	**నిన్నుకోరి , నక్షత్రం**
గీతా మల్టీప్లెక్స్ :	**గౌతమ్‌నంద, ఫిదా, నిన్నుకోరి, జబ్ హర్రీ మెట్ సెజల్**

రూ.1.5 లక్షల విలువైన వెండి పాదుకలు అందజేత

భీమవరం టౌన్ : హౌసింగ్ బోర్డు కాలనీలోని పద్మావతి వెంకటేశ్వర స్వామివారి మందిరంలోని స్వామివారికి సుమారు లక్షా50 వేల రూపాయిలు విలువ కలిగిన వెండి పాదుకలు, పూజా సామగ్రిని అందజేశారు. కొత్త సీతారామయ్య, అనురాధ వారి కుమారులు కొత్త శంకర్ దంపతులు వీటిని అందజేశారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు పురిఘళ్ళ రఘురామ్ మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం భగవత్ సంకల్పాలని, నిర్మించిన వాటిని పరిరక్షించుకోవడం, నిత్య పూజలు నిర్వహించడం భగవంతుడి ఆశీస్సులు ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో కంతేటి వెంకట్రాజు, కుక్కల బాల వెంకట రత్నం, చెరుకువాడ రంగసాయి, కడలి వెంకటేశ్వరరావు, అల్లు రామారావు, గొన్నాబత్తుల మల్లేశ్వరరావు, ఫణి, శ్రీనివాసాచార్యులు పాల్గొన్నారు.


వెండి సామగ్రిని అందజేస్తున్న దాతలు

విద్యా సంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలి

భీమవరం ఎడ్యుకేషన్ : విద్యార్థి సంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలని భీమవరం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మణికంఠ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో శనివారం సంఘటిత విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలను కలిగినటువంటి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూ విద్యాసంస్థల్లో సంఘపరివార్ జోక్యం, పాఠశాలల్లో మతపరమైన అంశాలు చేర్చడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం విద్యాసంస్థల్లో ఎన్నికలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్, డేవిడ్, సూర్య, అఖిల్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

సా...గుతున్న వరి నాట్లు..!

పూర్తిస్థాయిలో నీరందక సాగు పనుల్లో జాప్యం

వీరవాసరంలో మండలంలో వరి నాట్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఆగస్టు నెల సగభాగం పూర్తయినప్పటికీ వరి నాట్లు పూర్తి కాలేదు. ఎన్నడూ లేని విధంగా సార్వా సాగుకు సంబంధించి జూన్ మొదటి వారం నాటికే కాలువలకు నీటిని విడుదల చేశారు. ముందస్తు వ్యవసాయ ప్రణాళిక అమలు చేసే దిశగా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకుంది. ప్రారంభం నుంచే మందకొడిగా ప్రారంభమైన వరి నాట్లు తదుపరి ఏరువాక ముహూర్తాలు చూసుకుని రైతులు నారుమడులకు సిద్ధమయ్యారు. నారుమడులు వేసే సమయానికి నీరు లేకపోయినా బోర్లు ద్వారానే పంట బోదెల ద్వారా వచ్చే అరకొర నీటితోనే నారుమడులు వేశారు. మండలంలో జలవనరుల శాఖ రైతులకు నీటిని అందించడంలో చేసిన జాప్యం నేటికీ రైతులను వెంటాడుతూనే ఉంది. ఇంకా రైతులు వరినాట్లను వేసే దిశగానే ఉన్నారు. తొలి దశ నాట్లు వేసిన రైతులు తొలి దఫా మందులను వేస్తున్నప్పటికీ ఇంకా మండలంలోని వివిధ ఆయుకట్టు భూముల్లో వరి నాట్లు జరుగుతూనే ఉన్నాయి. మండలం మీద ముందస్తుగా యంత్ర సాయంతోనే వరి నాట్లు వేశారు. తరువాత స్థానం వెదజల్లే పద్ధతిలో సాగు ప్రారంభించారు. కూలీల మీద ఆధారపడిన ఆయకట్టు భూముల్లో నేటికీ ఈ నాట్లు సాగుతూనే ఉన్నాయి. ఆగస్టు నెలాఖరుకు వరి నాట్లు పూర్తిస్థాయిలో పూర్తయ్యే అవకాశాలున్నాయి. **- వీరవాసరం**


వరి నాట్ల కోసం సిద్ధం చేసిన వరి చేను

నేరము-శిక్ష



వాహనదారులు నిబంధనలు పాటించాలి

యిర్రింకి గోపినాథ్ కృష్ణ న్యాయవాది

వాహనాలు నడిపేవారి వెంట అన్ని రకాల అనుమతులు ఉండాలి. లేని పక్షంలో కొత్తగా వచ్చిన చట్టాలతో జరిమానాలు, శిక్షలు పడే అవకాశాలు ఉన్నాయి. వాహనంతోపాటు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్, రోడ్డు ట్యాక్స్, సీబుక్ వెంట ఉండాలి. లేకపోతే మెదటి సారి జరిమానా విధిస్తారు. రెండోసారి ఇవి లేకుండా దొరికితే జైలు శిక్ష విధిస్తారు. అందువల్ల ప్రతీ ఒక్కరూ అవగాహన కల్పించుకోవాలి. ప్రస్తుతం యువత వాహనాలను నడుపుతున్నారు. ఇందులో చాలా మందికి డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్నారు. అందువల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉంది అందువల్ల ప్రతీ ఒక్కరూ లైసెన్స్ తీసుకోవాలి. అంతే కాకుండా వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించండి.. క్షేమంగా ఇళ్లకు చేరుకోండి

● భీమవరం టౌన్





సదస్సులో మాట్లాడుతున్న జిల్లా యువజన సర్వీసుల విభాగం సీఈవో కె.శ్రీనివాస్... విద్యార్థుల డాన్స్

'ఎస్ఆర్‌కెఆర్'లో యువజన దినోత్సవం

భీమవరం ఎడ్యుకేషన్ : యువతలో ఆత్మవిశ్వాసం పెంపొందించుకున్నప్పుడే ఏ రంగంలోనైనా ప్రతిభ కనబరచవచ్చునని జిల్లా యువజన సర్వీసుల విభాగం సీఈవో కె.శ్రీనివాస్ అన్నారు. ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం అంతర్జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ యువత అభ్యున్నతికి ప్రభుత్వం యువజన సర్వీసులు విభాగం ద్వారా ఎన్నో పథకాలు ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. 15సంవత్సరాల నుంచి 35సంవత్సరాల వయస్సు వరకు ఈ సర్వీసులను ఉపయోగించుకోవచ్చునని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ పార్థసారథి వర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమపై ఎంతో విశ్వాసంతో కళాశాలను అంతర్జాతీయ యువజన దినోత్సవానికి ఎంపిక చేసుకోవడం జరిగిందని, దీనిని విద్యార్థులు మంచి అవకాశమన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో అలరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మురళీ రంగరాజు, ఎస్వి.రంగరాజు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంపై అవగాహన

కొణితివాడలో మొక్కలు నాటిన ప్రముఖులు

వీరవాసరం : వనం-మనం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ సామాజిక వన పథకంలో పెంచిన మొక్కలను కొణితివాడ గ్రామ పరిధిలో పలుచోట్ల మొక్కలు నాటారు. శనివారం జడ్పీహైస్కూల్, సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహం ఆవరణలో ఈ మొక్కలను నాటి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యావరణ పరిరక్షణకు, కాలుష్యనివారణకు మొక్కలు ఏ విధంగా దోహదపడుతున్నాయి. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల ఎటువంటి అనర్థాలు సంభవిస్తున్నాయి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రతీ విద్యార్థి రెండు మొక్కలను నాటి వాటిని పెంచి పోషించే బాధ్యతను కూడా స్వీకరిస్తే వనం-మనం లక్ష్యం సార్థకమవుతుందని, వాతావరణ కాలుష్యం పరిష్కారమవుతుందని తెలియచేశారు. కొణితివాడ సామాజిక వన పథకంలో పెంచిన మొక్కలు నేరేడు, గానుగ, వేప, తురాయి మొక్కలను వసతి గృహ ఆవరణలోను, హైస్కూల్ ఆవరణలోను, క్రీడాస్థలంలోను పెంచారు. సర్పంచ్ యరకరాజు వెంకటసుబ్రహ్మణ్యంరాజు(చినబాబు), ఏఎంసీ డైరెక్టర్ గొలగాని సత్యనారాయణ, నాగరాజు శ్రీనివాసరాజు, నరసాపురం రేంజ్ ఫారెస్ట్ అధికారి వి.రత్నకుమార్ తదితరులు ఈ మొక్కలను నాటారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ

మద్యం విక్రయాలు

దాడులతో సరిపెడుతున్న అధికారులు

భీమవరం క్రైం : బెల్టు షాపులపై నిఘా పెట్టి రద్దు చేశామంటూ ప్రచారాలు చేసే అధికారులు కొన్నిచోట్ల చూసిచూడనట్టుగా వ్యవహరిస్తున్నారనేది జగమెరిగిన సత్యం. ఉదయం 10గంటల నుంచి రాత్రి 10గంటల వరకు మద్యం అమ్మకాలు జరగాలని సమయం దాటి విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే విక్రయాలు చేసే షాపుల లైసెన్స్‌లు రద్దు చేస్తామని సుమారు రెండు నెలలుగా అధికారులు ప్రచారం చేయడం, కొన్నిచోట్ల దాడులు చేయడం తెలిసిన విషయమే. అయితే అధికారులకు తెలియకుండా కొన్నిచోట్ల అక్రమంగా మద్యం అమ్మకాలు జరుగుతున్నాయని కొంతమంది చెబుతున్నారు. ఆ ప్రదేశాలకు అధికారులు తనిఖీలకు వెళ్ళే సమయంలో ముందస్తు సమాచారంతో అక్కడి నుంచి పరారు కావడం, మళ్ళీ మరుసటి రోజు యథావిధిగా విక్రయాలు కొనసాగించడం జరుగుతుందని చెబుతున్నారు. రాత్రి 10గంటలు దాటిన అనంతరం ఒక రిక్షావాలా వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో రిక్షాను ఆపి రోడ్డుపై అడ్డంగా నిద్రించడం చూస్తుంటే రాత్రి 10గంటలు దాటిన తరువాత కూడా మద్యం అమ్మకాలు ఏ విధంగా కొనసాగుతున్నాయో అర్థమవుతున్నాయి. రోడ్డుపై తలపెట్టి పడుకున్న రిక్షావాలాను ఎంత వారించి లేపినా మద్యం మత్తులో తాను ఇక్కడే నిద్రిస్తానని, ఎవరు తనకు చెప్పక్కర్లేదని బదులివ్వడం గమనార్హం. ప్రభుత్వం చేపట్టిన నిబంధనలు ఎంత వరకు ఫలిస్తున్నాయో అనేది ఈ రిక్షావాలాను చూస్తేనే అర్థమవుతుంది.

సినిమా గైడ్ :

వీరవాసరం :

వీరహనుమాన్	నేనేరాజు నేనేమంత్రి, జయజానకీ నాయక
రామకృష్ణ (కొణితివాడ)	నేనేరాజు నేనేమంత్రి

నీటి పథకాలున్నా.. ఉపయోగం సున్నా..!

భీమవరం రూరల్ : తాగేనీరు.. స్వచ్ఛత లేకుంటే ఈ కాలంలోనే రోగాలు ప్రబలేది.. మంచాన పడేది.. దీనిపై అవగాహన చెందిన గ్రామ ప్రజలు స్వచ్ఛమైన నీరు తాగేందుకే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దీంతో మంచినీటి టిన్‌లు, వాటర్ ప్లాంట్‌ల నీటిపైనే దృష్టి సారించారు. 20లీటర్ల టిన్ రూ.35లు పెట్టి కొనుగోలు చేయడానికైనా వెనుకాడడం లేదు. గ్రామాల్లో కొన్నిచోట్ల ఉన్న వాటర్ ప్లాంట్‌ల ద్వారా టిన్ రూ.5ల నుంచి రూ.10 వరకు ధర పెట్టి కొనుగోలు చేసుకుంటున్నారు. అయితే గ్రామాల్లో మంచినీటి పథకాల నుంచి మంచినీటి కుళాయిల ద్వారా తాగునీటిని మాత్రం తాగేందుకు ఎవరు ఉపయోగించడం లేదనే గ్రామస్థులు చెబుతున్నారు. ఎందుకంటే స్వచ్ఛమైన నీరు ఎప్పుడూ రాదని, వర్షాకాలంలో అయితే వాసన కలిగిన స్వచ్ఛత లేని నీరు కూడా ఎక్కువ ప్రాంతాల్లో వస్తుందని, దీంతో ఫిల్టర్ అయిన నీటినే కొనుగోలు చేసుకుని మరీ తాగుతున్నామని అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి పథకాల్లో ఫిల్టర్ బెడ్‌ల మరమ్మతులు, చెరువుల్లో పసరు నీరు, వీటన్నింటిమూలంగా స్వచ్ఛమైన నీరు ఎప్పుడూ రావడంలేదని గ్రామస్థులే అంటున్నారు.



రాయితీపై యంత్ర పరికరాలు

ద్వారకాతిరుమల : రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ యంత్ర పరికరాలను రైతులకు అందజేస్తున్నట్టు వ్యవసాయాధికారి కె.కమల్‌రాజ్ తెలిపారు. వ్యవసాయ యంత్ర పరికరాలైన పవర్ టిల్లర్స్, రోటావేటర్స్, తైవాన్ స్ప్రెయర్లు, ట్రాక్టర్ ద్వారా నడిచే యంత్రాలు, డిస్క్, కల్టీవేటర్లను రాయితీపై అందజేస్తున్నట్టు తెలిపారు. అవసరమైన రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, బ్యాంకు ఖాతా, ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఫొటోలతో సహా రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న ఎంపీఈవోలను సంప్రదించాలని వ్యవసాయాధికారి కమల్‌రాజ్ తెలిపారు. రైతులు యంత్ర పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆధునిక పద్ధతుల్లో సాగు పనులు చేపట్టాలని అధికారులు రైతులను కోరారు.

నేరము-శిక్ష



ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే 12 ఏళ్ల జైలు శిక్ష

పి.వాసు, ఎస్ఐ, దేవరపల్లి

విద్యార్థులు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే ఐపీసీ 354 కింద ఏడేళ్లు, 509 కింద మూడేళ్లు, మైనర్లను వేధిస్తే 12 ఏళ్ల వరకు జైలు శిక్ష తప్పదు. కాలేజీల వద్ద, పాఠశాలల వద్ద, పబ్లిక్ స్థలాల్లో, ఇతరత్రా సందర్భాల్లో ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవు. విద్యార్థులైతే కళాశాల సస్పెండ్ చేయిస్తాం. విద్యార్థులకు వారానికి ఒకసారి ఆయా కళాశాలల యాజమాన్యాలు కౌన్సెలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. లేదంటే కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులపై కేసు నమోదు చేసే అవకాశం ఉంది.

● దేవరపల్లి



ప్రయాణం భారం..

ప్రయాణికులను దోచేస్తున్న ప్రైవేట్ బస్సుల యాజమాన్యం
వరుస సెలవులతో బస్సులు బిజీబిజీ

నల్లజర్ల : వరుసగా వచ్చిన సెలవులతో సంతోషం కంటే.. సొంత ఊరు ప్రయాణం చేయాలంటే బస్సు చార్జీల మోతతో ప్రయాణికులు హడలిపోతున్నారు. హైదరాబాద్, బెంగళూరు, ఇతర పట్టణాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, విద్యార్థులకు సెలవులు కావడంతో శుక్రవారం రాత్రి నుంచి తమ స్వ గ్రామాలకు చేరుకునేందుకు ప్రైవేటు బస్సులను ఆశ్రయించగా ఆయా యాజమాన్యాలు చుక్కలు చూపిస్తున్నారు. మొన్నటి వరకు రూ.600 రూపాయలు ఉన్న టిక్కెట్ ప్రస్తుతం రూ.1800 పెంచేశారు. ప్రైవేటు బస్సు యాజమాన్యాలన్నీ సిండికేట్‌గా మారి పెంచిన రేట్లను బరితెగించి ఆన్‌లైన్‌లో పెట్టడం విశేషం.. ఇష్టారాజ్యంగా టిక్కెట్ల ధరలు పెంచి వెబ్ సైట్‌లలో పెట్టినప్పటికీ రవాణా శాఖ అధికారులు ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు. ప్రధానంగా ఉభయ గోదావరి జిల్లాలోనే అధికంగా ప్రైవేటు బస్సుల యాజమాన్యాలు ఉన్నాయి. నిత్యం వేల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. అదును చూసి ప్రైవేటు యాజమాన్యం ప్రయాణికులపై భారం మోపుతోంది..

ఇష్టాసారంగా పెంచడం సరికాదు..



ఇష్టాసారంగా వ్యవహరిస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై అధికారులు చర్యలు తీసుకోవాలి.. అధికారులు మామూళ్ల మత్తులు జోగుతుంటే ప్రైవేటు యాజమాన్యాలు ఇలాగే వ్యవహరిస్తాయి.. ప్రయాణికులను నిలువ దోపిడీ చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాల తీరు మారాలి..

శ్రీనివాస్, ప్రయాణికుడు

సంక్రాంతి సీజన్‌లో రూ.1200

సంక్రాంతి సీజన్‌లో సైతం ప్రైవేటు బస్సు యాజమాన్యాలు రూ.1200 వసూలు చేశారు. ప్రస్తుతం భారీగా ధరలు పెంచడంతో ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంత ధర పెట్టి టిక్కెట్ కొనుగోలు చేయలేక కొంత మంది తమ ప్రయాణాలను వాయిదా వేసుకున్నట్టు హైదరాబాద్‌లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఫోన్‌లో వాపోతున్నారు.



మొక్కను నాటుతున్న ఎంపీడీవో కృష్ణప్రసాద్

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

గోపాలపురం : పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో కె.ఆర్.ఎస్. కృష్ణప్రసాద్ అన్నారు.పార్ల్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని వాదాలగుంటలో ప్రత్యేక ప్రాథమిక పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ కె. విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఫారెస్ట్ శాఖాధికారి పోశారావు ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికి వెళ్లి మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చిడిపి శ్రీను, సుమన్,పిల్లి కన్నయ్య, సంస్థ సభ్యులు ఎ.వెంకట్రావు, శ్యాంబాబు, ప్రధానోపాధ్యాయుడు కృష్ణ పాల్గొన్నారు.

నేడు టీడీపీ మండల సమావేశం

గోపాలపురం : టీడీపీ మండల సమావేశానికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని మండలాధ్యక్ష, కార్యదర్శులు మేరి సుధాకర్, ముప్పిడి అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం మండలంలోని కరిచర్లగూడెంలో మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తామన్నారు. సమావేశంలో గత నెలలో ప్రతిపాదించిన సమస్యలపై సమీక్ష నిర్వహిస్తామన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని వారు కోరారు.

'తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

దేవరపల్లి : గ్రామీణ తపాలా ఉద్యోగుల కోసం నియమించిన కమలేష్ చంద్ర కమిటీ సిఫారసులను వెంటనే అమలు పర్చాలని తంతి తపాలా శాఖ ఈడీ ఉద్యోగుల జిల్లా కార్యదర్శి ఎస్.నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం దేవరపల్లి శివాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుంచి జరగనున్న నిరవధిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ తపాలా ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని, కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పింఛన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఓ.ఎస్.వి.ప్రసాద్‌రాజు, శ్యాంబాబు, పడమటి సత్యనారాయణ, శివరామకృష్ణ, ఎస్.కె.రాజా సాహెబ్, శ్రీనివాస్, ఎస్.కె.షరీఫ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

దివ్య దర్శనం భక్తుల్లో ఆనందం

దేవరపల్లి : రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన దివ్యదర్శనం కార్యక్రమం వల్ల పుణ్యక్షేత్రాలను ఉచితంగా దర్శించుకునే అవకాశం వచ్చిందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.దివ్యదర్శనం కార్యక్రమంలో భాగంగా విజయవాడ, జొన్నవాడ, శ్రీకాళహస్తి, పెద్ద తిరుపతి, అహోబిలం క్షేత్రాలను దర్శించగలిగామన్నారు. గౌరీపట్నం సర్పంచ్ కొనకలూరి సౌదామణి మాట్లాడుతూ ఈ విధమైన యాత్రల ద్వారా దళితులు హిందూ మతం విశిష్ఠతను తెలుసుకోగల్గుతారని, మరిన్ని పర్యాయాలు ఈ విధంగా తీసుకెళ్తే రాష్ట్ర ప్రభుత్వానికి మేలు చేకూరుతుందన్నారు.



నిమ్మకాయల ధరలు : ద్వారకాతిరుమల		
నిన్నటి ధర	కనిష్ఠం	గరిష్ఠం
ఒక కేజీ	8.00	12.00
50 కేజీల బస్తా..		
	400	600

స్వాతంత్ర్య దినోత్సవ వారోత్సవాలు

నల్లజర్ల : ప్రతి విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని ఏకేఆర్‌జీ విద్యాసంస్థల చైర్మన్ చావా రామకృష్ణ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వారోత్సవాలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా చావా మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలి. దేశ నాయకుల చరిత్రను తెలుసుకుని వారి స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. అనంతరం స్వాతంత్ర్య ఉద్యమాలను నాటిక ద్వారా తెలియజేశారు. భారత మాతకు స్వర నీరాజనం చేశారు. చిన్నారులు అంతా బృంద గానంతో జాతీయ గీతాలను ఆలపించారు. గెలుపు సాధించిన విద్యార్థులను చైర్మన్ చావా రామకృష్ణ, ప్రిన్సిపాల్ జి.పద్మజ అభినందించారు.



విద్యార్థినీ విద్యార్థులతో చావా రామకృష్ణ

17 నుంచి పవిత్రోత్సవాలు

ద్వారకాతిరుమల : లక్ష్మీపురం గ్రామంలో ఉన్న శ్రీజగన్నాథ వెంకటేశ్వరస్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్టు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వేండ్ర త్రినాథరావు తెలిపారు. ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకు ఈ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నల్లజర్ల	: 98667 44751
గోపాలపురం	: 94410 52929
ద్వారకాతిరుమల	: 99511 78597
దేవరపల్లి	: 94404 02036

సినిమా గైడ్

దేవరపల్లి :

త్రినాథ్	నేనే రాజు నేనే మంత్రి
రామనాథ్	జయ జానకి నాయకా

యర్నగూడెం :

నల్లజర్ల :

శ్రీనివాస	లై

అనంతపల్లి :

అన్నపూర్ణ	లై


ఘాటెక్కిన ఉల్లి

రైతు బజార్‌లో కిలో రూ.30
బహిరంగ మార్కెట్‌లో రూ.50

ఏలూరు టూటౌన్: వంటింట్లో ఉల్లి ఉండాలంటే జేబుకు చిల్లు పడుతుంది. 15 రోజుల క్రితం వరకు 10, 12 రూపాయలున్న ఉల్లిపాయలు దాదాపు 50 రూపాయలకు చేరింది. రైతు బజార్‌లో రూ. ధర పలుకుతుండగా బహిరంగ మార్కెట్‌లో రూ.40 నుంచి రూ. 50 వరకు విక్రయిస్తున్నారు. 15 రోజుల నుండి ప్రతీరోజూ ఎంతో కొంత ధర పెరుగుతూనే ఉంది. ఎందుకు పెరుగుతుందో ప్రజలకు అర్ధంకావడంలేదు. కొంతమంది ఉత్పత్తి తగ్గిందని, మరికొంతమంది డిమాండ్ పెరిగిందని చెబుతున్నారు. ఉల్లిపాయలు ఎక్కువగా ఉత్పత్తి చేసే పశ్చిమబెంగాల్, మహారాష్ట్రతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గిందని, కోల్‌కతాలో డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఉన్న ఉల్లిపాయలన్నింటిని గోడౌన్లలో దాచి ధర పెంచుతున్నారని కొం దరు చెబుతున్నారు. అధిక లాభాలు దండుకోవడానికి ఏటా ఇలాగే చేస్తారని వినియోగదారులు మండిపడుతున్నారు. రెండు నెలల క్రితమే ఉల్లిపాయలన్నింటిని గోడౌన్లకు వ్యాపారులు తరలించినట్టు తెలుస్తుంది. అధికారులు తగిన చర్యలు చేపట్టి ఉల్లి ధరలు తగ్గే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు. నిత్యావసర వస్తువులు పెరగకుండా ధరల నియంత్రణకు చట్టం తేవాలని అభిప్రాయపడుతున్నారు.



మద్ది ఆంజనేయ స్వామికి అభిషేకాలు



జంగారెడ్డిగూడెం : గుర్వాయిగూడెం మద్ది ఆంజనేయస్వామికి శనివారం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచే సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 108ప్రదక్షిణలు, తలనీలాలు, అన్నప్రాసన, వాహనపూజలతో మొక్కులను తీర్చుకుని స్వామి వారికి అత్యంత ప్రీతికరమైన తమలపాకులతో పూజలు నిర్వహించారు. తాడేపల్లిగూడేనికి చెందిన కె.శారద బృందం సీతా కల్యాణం అంశంపై బుర్రకథ నిర్వహించారు. భక్తుల సౌకర్యాలను ఆలయ ఈవో పెన్మెత్స విశ్వనాథరాజు, చైర్మన్ ఇందుకూరి రంగరాజు పర్యవేక్షించారు.

యథేచ్ఛగా గుట్కా అమ్మకాలు..



నిషేధ ఆజ్ఞలు ఉల్లంఘన - ఆరోగ్యం పాడుచేసుకుంటున్న యువత

గుట్కా ప్యాకెట్లను కేంద్ర ప్రభుత్వం నిషేధించింది. వీటి వల్ల క్యాన్సర్ వంటి రోగాలు, ప్రాణాంతక వ్యాధులు వస్తున్నాయని ప్రజల ఆరోగ్య దృష్ట్యా మార్కెట్‌లో వీటిని కన్పించకుండా చేయాలని నిషేధించింది. వీటి అమ్మకాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి.పట్టణంలో అన్ని బడ్డీకొట్లల్లో గుట్కా ప్యాకెట్ల విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. చాలా దుకాణాల్లో బహిరంగంగానే విక్రయిస్తున్నారు. నియంత్రించాల్సిన అధికారులు మామూళ్లమత్తులో జోగుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని వ్యాపారులు వీటిని తయారీ సంస్థల నుంచి నేరుగా తెచ్చుకుంటున్నారు.

గతంలో తయారీ కేంద్రాలపై దాడులు..

జంగారెడ్డిగూడెంలోనే గుట్కా తయారీ కేంద్రాలపై గతంలో పోలీసులు దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇక్కడ లభించిన గుట్కాను చూసి జిల్లా అంతటా ఆశ్చర్యపోయారు. ఆ తరువాత పట్టణంలో కొద్ది రోజులు గుట్కా కన్పించకున్నా.. మార్కెట్‌లో ఉన్న గుట్కా స్టాక్‌ను పట్టి మరలా పట్టణంలోనే తయారీ కేంద్రాలను ప్రారంభించారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ స్థాయిలో మళ్లీ తయారీదారులు రెచ్చిపోవడంతో యువత గుట్కా నోట్లో వేసుకుని నమలడం ఫ్యాషన్ అయిపోయింది. క్రమేణా దానికి బానిసై ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఉదయం లేచి రాత్రి పడుకునేంత వరకు నోట్లో గుట్కా వేసుకునే వారు ఎంతో మంది ఉన్నారు. తెలిసీ తెలియని వయస్సులో సరదాగా అలవాటు చేసుకుని ప్రాణాల మీదుకు తెచ్చుకుంటున్న వారు ఎందరో ఉన్నారు..

అధిక మొత్తంలో నిల్వలు

పట్టణంలోని పలు ప్రాంతాలకు చెందిన బడా వ్యాపారులు వీటిని అధిక మొత్తంలో దిగుమతి చేసుకుని నిల్వ చేస్తూ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల చిల్లర వ్యాపారులకు విక్రయిస్తున్నట్టు సమాచారం.. గుట్కా, ఖైనీలను నిల్వ చేసి దుకాణదారులకు విక్రయిస్తున్న పెద్ద వ్యాపారుల లాభార్జన మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విరజిల్లుతున్నాయి. ఎక్కువ మార్జిన్ లాభం ఉండటంతో రిస్క్ ఉన్నా వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అధికారులకు తెలిసినా చూసీచూడనట్టు వ్యవహరించడమే ఈ వ్యాపారాల జోరుకు కారణం.

- జంగారెడ్డిగూడెం

వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



జంగారెడ్డిగూడెం : గోకుల పారిజాతగిరి వేంకటేశ్వర స్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉ దయం 5గంటల నుంచి భాలభోగ నివేదన, తీర్థప్రసాద గోష్టిని ఆలయ ప్రధానార్చకుడు నల్లూరి రవికుమార్ ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కారింగుల రామకృష్ణమూర్తి, రామనాగరత్నం దంపతులు, కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ జరిపించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిక్కిన సత్యన్నారాయణ, సభ్యులు పొన్నాడ సత్యన్నారాయణ, అన్నాప్రగడ వీరరాఘవరావు, ఇళ్ళ రామోహనరావు, బోడ వెంకటేశ్వరరావు, తోట రామకృష్ణ, గుళ్ళపూడి శ్రీదేవి, అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎంఎస్ఎస్ సంగమేశ్వర శర్మ తెలిపారు.

నేరము-శిక్ష



హెల్మెట్ ధరించాలి

ఎం.కేశవరావు, ఎస్ఐ, జంగారెడ్డిగూడెం

"హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే సెక్షన్ 177 ప్రకారం రూ.135 జరిమానా విధించాలి. ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి. వాహనాలు ఆయా వాహనదారుల పేరున రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి.. కారుల్లో ప్రయాణించే వారు సీట్ బెల్టు ధరించాలి. సీట్ బెల్టు ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా సేఫ్‌గా బయటపడవచ్చు.. అందువల్ల సీట్ బెల్టుపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి ఒక్కరూ వాహన చట్టం నిబంధనలు పాటించాలి."

● జంగారెడ్డిగూడెం టౌన్

విద్యానికేతన్‌లో వేడుకగా కృష్ణాష్టమి

జంగారెడ్డిగూడెం : విద్యానికేతన్ విద్యా సంస్థలలో కృష్ణాష్టమిని శనివారం వేడుకగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణులు, గోపికలుగా వేషధారణతో అలరించారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల నృత్యాలు ఆహూతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యానికేతన్ విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ సింహాద్రీ మనోజ్ కుమార్, సీఏవో కె.రమేష్, అకడమిక్ ఇన్‌చార్జ్ రాంబాబు, పీఆర్‌వో జగదీష్, తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారుల ఆటాపాట



ఆస్పత్రిలో వైద్యం పొందుతున్న అంబు

విద్యుత్ షాక్‌తో బాలుడికి గాయాలు

జంగారెడ్డిగూడెం : క్రికెట్ బాలు కోసం వెళ్లిన ఒక బాలుడికి విద్యుత్ తీగలు తగలడంతో షాక్‌కొట్టి తీవ్ర గాయాలపాలయ్యాడు. పట్టణంలోని పాత బస్టాండ్ జగ్జీవన్ నగర్‌కు చెందిన పాల అంబు తన స్నేహితులతో కలిసి శనివారం ఇంటి సమీపంలోని ఖాళీ స్థలంలో క్రికెట్ ఆడుతున్నాడు. ఆటలో భాగంగా బాలు పక్కనే ఉన్న ఒక గోడ అవతల పడింది. గోడను దాటే క్రమంలో ఎక్కి నిలబడటంతో ఆ పైన ఉన్న 11కేవీ విద్యుత్ తీగ తగిలింది. విద్యుత్ షాక్‌తో తీవ్ర గాయాలవడంతో స్థానికులు గమనించి అంబును స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

డ్రెయినేజీ సమస్యను పరిష్కరించండి

జంగారెడ్డిగూడెం టౌన్ : 11వ వార్డులోని డ్రెయినేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలని డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి మునపర్తి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డులోని ఆంజనేయస్వామి గుడి వద్ద డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రెయినేజీకి అనుసంధానంగా ఉన్న అపార్ట్ మెంట్‌లు, ఆస్పత్రుల నుంచి వస్తున్న వ్యర్థాలు, శిశువుల మృతదేహాలను సైతం ఈ డ్రెయినేజీలోనే పడేస్తున్నారన్నారు. ఈ విషపూరిత నీటి వల్ల స్థానికులు అనేక రకాల రోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. స్వచ్ఛ జంగారెడ్డిగూడెం అని నగర పంచాయతీ పారిశుధ్యం విషయంలో అభివృద్ధి పథంలో నడుస్తోందన్నారని, కాని ప్రజలు కొంతకాలంగా పడుతున్న సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా నగర పంచాయతీ అధికారులు స్పందించి వెంటనే డ్రెయినేజీ సమస్యను పరిష్కరించాలన్నారు. లేదంటే డీవైఎఫ్ఐ పట్టణ కమిటీ నిరంతరం ఆందోళన చేస్తుందన్నారు.



సమస్య పరిష్కారం కోరుతూ ధర్నా చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు వంగా రామగోపాల ప్రసాదరెడ్డి, మండలాధ్యక్ష, కార్యదర్శులు గాడి శ్రీనివాసరావు, మాబుసుభాని, పట్టణాధ్యక్షుడు కట్టుంగ సుబ్రహ్మణ్యం శంకర్, ప్రజలు పాల్గొన్నారు.

కుక్కునూరు సమాచారం..



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

కస్తూర్రి బా పాఠశాలలో వనం- మనం

కుక్కునూరు : కుక్కునూరులో కస్తూర్రి బా పాఠశాలలో శనివారం అటవీశాఖ అధ్వర్యంలో వనం - మనం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో దాదాపు 100కు పైగా మొక్కలను నాటారు. అనంతరం చెట్ల ఆవశ్యకతపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క అయినా నాటాలని పిలుపునిచ్చారు. అటవీ శాఖ అధికారి టి.నరసింహరావు, డీఆర్వో వెంకటేశ్వరరావు, అశోక్ కుమార్, పాఠశాల హెచ్ఎం కృపామణి పాల్గొన్నారు.

సినిమా గైడ్

జంగారెడ్డిగూడెం :

లక్ష్మి	ఫిదా
సౌభాగ్య	నిన్నుకోరి
,, స్క్రీన్-2	వైరస్
శ్రీ పద్మ	వాసుకి
శ్రీ రాజరాజేశ్వరి	గౌతమ్‌నంద

17న చేపట్టే ధర్నాను జయప్రదం చేయండి

జంగారెడ్డిగూడెం టౌన్ : సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 17న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి డేగా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గరగపర్రు దళితులపై విధించిన సాంఘిక బహిష్కరణను ఎత్తివేయాలని, బాధితులకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని కోరుతూ ఈ నెల 17న ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో ఘర్షణ తలెత్తడం బాధాకరమన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చెరువు గట్టుపై నెలకొల్పాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. సమావేశంలో సీపీఐ మండల కార్యదర్శి బూరుగుపల్లి సూరిబాబు, కొయ్యలగూడెం, మండల కార్యదర్శి జమ్మి శ్రీను, వసంతరావు, బాల ఏసు, కృష్ణ చైతన్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డేగ ప్రభాకర్

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

జంగారెడ్డిగూడెం	: 9603519823
,, టౌన్	: 9866666757
కుక్కునూరు	: 9440255016
వేలేరుపాడు	: 9440242054



నేరము-శిక్ష



బెట్టింగ్‌లతో భవిష్యత్తును
నాశనం చేసుకోవద్దు

కే.అశోక్‌కుమార్, ఎస్ఐ, తాళ్ళపూడి

"నేరాలకు పాల్పడిన వారెంతటివారికైనా శిక్ష తప్పదు. ప్రధానంగా యువత మత్తు పానీయాలకు అలవాటుపడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారు. క్రికెట్ బెట్టింగ్‌లతో కుటుంబాలు నష్టపోవడమే కాకుండా ప్రాణాలను సైతం బలిగొంటున్నాయి. మండలంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గింది. ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడకుండా ప్రధాన కూడళ్లలో గస్తీ ముమ్మరం చేశాం. ట్రాఫిక్‌ను నియంత్రించడానికి బీట్‌లు నిర్వహిస్తున్నాం. పేకాట, కోడి పందాలు జరగకుండా నిఘా పెట్టాం. రాత్రి సమయాలలో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశాం. వాహనచోదకులు విధిగా హెల్మెట్‌లు ధరించాలి. రికార్డులు వెంట ఉండాలి. లేకపోతే అనవసరంగా అపరాధ రుసుం చెల్లించాల్సి వస్తుంది. అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై పోలీసులకు సమాచారం అందించండి. గోప్యంగా ఉంచుతాం."

● తాళ్ళపూడి

ఆర్టీసీ సమాచారం..

● ఉదయం 8గంటలకు కొవ్వూరు-ఇచ్ఛాపురం(డీలక్స్ సర్వీసు వయా విశాఖ, టెక్కలి)
● రాత్రి 7-15కు కొవ్వూరు-హైదరాబాద్,(బీహెచ్ఈఎల్) రిజర్వేషన్ సౌకర్యం కలదు.
● ఉదయం 5-15కు, మధ్యాహ్నం 2-15కు కొవ్వూరు నుంచి విజయవాడ
● ఉదయం 7-20కు, కొవ్వూరు-భద్రాచలం
● ఉదయం 9-15, రాత్రి 9-15కు కొవ్వూరు నుంచి రాజమండ్రి, గుంటూరు మీదుగా మాచర్ల
● ఆర్టీసీ ఎంక్వయిరీ.. 08813-231514

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కొవ్వూరు	: 94900 86600
తాళ్లపూడి	: 94410 87274
చాగల్లు	: 94404 15499

సినిమా గైడ్

కొవ్వూరు :

గాయత్రి	జయ జానకి నాయక
అనన్య	లై, నేనే రాజు.. నేనే మంత్రి

చాగల్లు :

వెంకటకృష్ణ	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	జయ జానకి నాయక

జిల్లాస్థాయికి దీటుగా స్వాతంత్ర్య వేడుకలు

అధికారుల సమీక్షలో ఆర్డీవో బి.శ్రీనివాసరావు



స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న ఆర్డీవో

కొవ్వూరు టౌన్ : పట్టణంలో ఈనెల 15న జిల్లా స్థాయి వేడుకలను తలపించే విధంగా స్వాతంత్ర్య వేడుకలు నిర్వహిస్తున్నట్టు ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్కృత పాఠశాల క్రీడా ప్రాంగణంలో వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మూడేళ్లుగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతోపాటు రాబోయే రెండేళ్లలో చేపట్టనున్న కార్యక్రమాలను మంత్రి జవహర్ తెలియజేస్తారన్నారు. ఈ వేడుకల్లో మంత్రి జవహర్ జాతీయ పతాకావిష్కరణ, సందేశంతోపాటు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు. వీటితోపాటు లబ్ధిదారులకు వివిధ ప్రభుత్వ పథకాలలో రాయితీలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమాల్లో వివిధ ప్రభుత్వ శాఖలు చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తెలియజేసే విధంగా ప్రత్యేక శకటాలు ఏర్పాటు చేస్తారన్నారు. వాటిలో గృహ నిర్మాణం, గ్రామీణ నీటి పారుదల, వ్యవసాయ శాఖ శకటాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఐసీడీఎస్ వ్యవసాయ శాఖ ఉద్యాన, పంచాయతీ రాజ్, పురపాలక సంఘం, విద్య, రహదారులు భవనాల శాఖలు ప్రగతిని తెలిపే ఛాయాచిత్ర ప్రదర్శన, స్టాల్స్ ఏర్పాటు చేస్తారన్నారు. సమావేశంలో ఆర్అండ్‌బీ డీఈ శ్రీకాంత్, తహసీల్దార్ విజయకుమార్, ఎం.మెరికమ్మ, ఎంపీడీవోలు జ్యోతిర్మయి, కె.పురుషోత్తమరావు, కమిషనర్ టి.నాగేంద్రకుమార్, ఆర్డీవో కార్యాలయ పరిపాలనాధికారి దేవకీదేవి, ఏఎస్‌వో విజయకుమార్ పాల్గొన్నారు.

రాధాకృష్ణులకు...
నామ సంకీర్తన





శ్రీకృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకుని గౌడీయ మఠంలో ఏర్పాటు చేసిన అలంకరణలు

కొవ్వూరు టౌన్ : శ్రీ రామానంద గౌడీయ మఠంలో శ్రీకృష్ణ జయంతి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం మఠ ఉపాచార్యులు త్రిదండి శ్రీమద్భక్తి సుధీర దామోదర మహరాజ్ ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు నామ సంకీర్తన నిర్వహించారు. అనంతరం యనమండ్ర లలితా సరస్వతిచే వీణా కచేరి, కృష్ణా జిల్లా అగిరిపల్లికి చెందిన నేమూరి సూర్యనారాయణ శర్మచే బృందావన లీలావర్ణనంపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దళిత సంక్షేమానికి కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న దళిత నాయకులు

కొవ్వూరు : సమాజంలో దళితుల సంక్షేమాన్ని పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని దళిత సేన పోరాట సమితి నాయకులు నేకూరి ఆశీర్వాదం అన్నారు. శనివారం స్థానిక మెరక వీధి గంటాడ అప్పారావు నివాసంలో దళిత సేన పోరాట సమితి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశీర్వాదం మాట్లాడుతూ ప్రస్తుత పాలకవర్గాలు ఎస్సీ, ఎస్టీ ఓట్లతో గెలిచి అధికారంలోకి వచ్చిన తరువాత వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. హెచ్‌ఐవీ రోగులు, వికలాంగులు, వితంతువులకు కార్పొరేషన్‌ల ద్వారా చిరు వ్యాపారాలు చేసుకునే వారికి రుణాలు మంజూరు చేయాల్సి ఉండగా సిఫార్సులు మేరకు మంజూరు చేస్తున్నారన్నారు. అర్హత గల ప్రతీ ఒక్కరికి కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలన్నారు. లేనిచో జిల్లా ఎస్సీ కార్పొరేషన్ వద్ద ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి రమణ, కాకర్ల రామలక్ష్మి, గంటాడ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి తనయుడి ప్రచారం



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న ఆశీష్‌లాల్

కొవ్వూరు : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం ఖాయమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ తనయుడు కొత్తపల్లి ఆశీష్‌లాల్ అన్నారు. ఐదు రోజులుగా నంద్యాల పట్టణంలో ఆశీష్‌లాల్ టీడీపీ తరుపున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో పరిశీలకుడు దొరబాబుతో ఐదు రోజుల ప్రచారంలో ప్రజల స్పందనపై చర్చించారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు టీజీ.వెంకటేష్‌తో సమావేశమై ప్రచారంలో తీసుకోవాల్సిన అంశాలు సూచనలు, సలహాలు స్వీకరించారు. సాయంత్రం మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డితో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మహిళలను, వృద్ధులకు కలిసి ఓట్లు అభ్యర్థించారు. గడచిన మూడు సంవత్సరాలుగా టీడీపీ చేస్తున్న అభివృద్ధికి ఈ ఉప ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. ఆశీష్‌లాల్‌తోపాటు కొవ్వూరు పట్టణానికి చెందిన కంఠమణి చరణ్, ఆర్. రాజేష్‌కుమార్, కె.నవీన్, తదితరులు ఉన్నారు.



ఔరంగబాద్ ఇసుక ర్యాంపును తనిఖీ చేస్తున్న ఆర్డీవో శ్రీనివాసరావు

ఔరంగబాద్ ఇసుక ర్యాంప్ మూత

అధిక ధరకు ఇసుక విక్రయాలపై ఆర్డీవో తనిఖీలు

కొవ్వూరు టౌన్ : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకకు అదనపు ధర వసూలు చేయడంపై ఔరంగబాద్ ఇసుక ర్యాంప్‌ను తాత్కాలికంగా మూసివేసినట్టు ఆర్డీవో బి.శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని 16వ వార్డు ఔరంగబాద్ ఇసుక ర్యాంప్‌ను యూనిట్ రూ.800కు విక్రయించాల్సి ఉండగా, రూ.1400 చొప్పున విక్రయిస్తున్నారని ఫిర్యాదులు రావడంతో శనివారం రెవెన్యూ, పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. ర్యాంప్‌లో అధిక ధరలు వసూలు చేయడంతో ర్యాంప్‌ను తాత్కాలికంగా మూసేయాలని ఆర్డీవో పోలీసు అధికారులను ఆదేశించారు. అధిక ధరకు విక్రయాలు చేస్తున్నారంటూ లారీ డ్రైవర్లు, కాంట్రాక్టర్ నుంచి ఫిర్యాదులు రావడంతో శనివారం రెవెన్యూ, మునిసిపల్, పోలీసులు అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో అధిక ధరలకు ఇసుక విక్రయిస్తున్నారని రుజువు కావడంతో తాత్కాలికంగా ర్యాంప్‌లో ఇసుక తవ్వకాలు నిలుపుదల చేస్తున్నామన్నారు. చట్టపరమైన చర్యలు పూర్తయిన తరువాత ఉన్నతాధికారుల ఆదేశాలు మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. అధిక ధరలు వసూలు చేస్తున్నవారిపై కేసులు నమోదు చేస్తున్నామన్నారు. దాడుల్లో తహసీల్దార్ కె. విజయకుమార్, కమిషనర్ నాగేంద్రకుమార్, పట్టణ ఎస్ఐ సతీష్ జానా, మునిసిపల్ ఆర్ఐ సర్వేశ్వరరావు, రెవెన్యూ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ చోరీపై కేసు

కొవ్వూరు : మోటారు సైకిల్ దొంగతనంపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్ఐ సతీష్ జానా తెలిపారు. కొవ్వూరు పోస్టాఫీసు వీధికి చెందిన పునానపండ వీర వెంకట శివ ప్రసాద్ ఈ నెల 2వ తేదీన కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పక్కన ఉన్న గొల్లపల్లి జగన్నాధం ఇంటికి మోటారు సైకిల్‌ను వేసుకుని వెళ్లి ఇంటి బయట తాళం వేసి బైక్ పార్కు చేశారు. కొద్ది సేపటికి తిరిగి వచ్చేసరికి తాళం వేసిన మోటారు సైకిల్ కనిపించలేదని ఎవరో దొంగిలించినట్టు భావించి శనివారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

కొవ్వూరు : రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలైనట్టు పట్టణ ఎస్ఐ సతీష్ జానా తెలిపారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం స్థానిక బాపూజీ నగర్‌కు చెందిన డి.విజయశ్రీ ఈ నెల 11వ తేదీన తన మోటారు సైకిల్‌పై రాజమండ్రి వెళుతుండగా రోడ్డు కమ్ రైలు బ్రిడ్జిపై ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విజయశ్రీకి కుడి కాలు, కుడి చేతికి గాయాల అయ్యాయి. గాయపడిన విజయశ్రీని 108లో రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ విజయశ్రీ అందించిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

అనుమానాస్పద వ్యక్తిపై కేసు

కొవ్వూరు : అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి మండల తహసీల్దార్ కోర్టులో హాజరు పరిచినట్టు పట్టణ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల 11వ తేదీ తెల్లవారు జామున 4 గంటల 40 నిముషాలకు కొవ్వూరు బస్టాండ్ సెంటర్‌లో సీతానగరం మండలం మిర్తిపాడు కు చెందిన నాదెళ్ల జానకిరామ్ అలియాజ్‌రాజు అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. అదే సమయంలో పట్టణ హెడ్ కానిస్టేబుల్ నాగ భూషణం అనుమానంతో ఆయనతో మాట్లాడగా నేరం చేయడానికి ఉపయోగించడానికి ఉన్న వస్తువులు కలిగి ఉండడంతో వాటిని స్వాధీనం చేసుకుని మండల తహసీల్దార్ కోర్టులో హాజరు పరిచినట్టు పట్టణ పోలీసులు తెలిపారు.

నేడు బహుజన రచయితల కవి సమ్మేళనం

చాగల్లు : బహుజన రచయితల ఆధ్వర్యంలో ఆదివారం తాడేపల్లి గూడెంలోని అంబేద్కర్ భవనంలో జరిగే కవి సమ్మేళనంను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కో-కన్వీనర్ నేలపూరి రత్నాజీ తెలిపారు. గరగపర్రులో దళితుల వెలి నిరసన సభ, కవి సమ్మేళనం జరుగుతుందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి పలువురు రచయితలు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జడ్పీ హైస్కూల్‌కు అదనపు పోస్టులు

చాగల్లు : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు అదనంగా నాలుగు ఉపాధ్యాయ పోస్టులు మంజూరయ్యాయని ప్రధానోపాధ్యాయుడు పి.అనిల్‌కుమార్ తెలిపారు. ఉపాధ్యాయుల సాధారణ బదిలీల్లో భాగంగా పాఠశాల నుంచి 17 మంది బదిలీ కాగా 21మంది కొత్తగా వచ్చినట్టు చెప్పారు. లెక్కలు, ఇంగ్లీషు సబ్జెక్టులకు అదనంగా పోస్టులు మంజూరు కావడం వల్ల విద్యార్థులకు మరింత ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

అధిక ధరకు ఇసుక విక్రయాలు

ముగ్గురిపై కేసు నమోదు

కొవ్వూరు : ఇసుక అధిక ధరలకు విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్టు పట్టణ ఎస్‌ఐ జి.సతీష్ తెలిపారు. ఔరంగబాద్ ఇసుక ర్యాంప్‌లో శనివారం ఇసుక ర్యాంప్ పర్యవేక్షణ కమిటీ సభ్యుడు, వేములూరు వీఆర్వో అయినాల దుర్గారావు ర్యాంప్ పర్యవేక్షణకు వెళ్లారు. ఈ సందర్భంగా ర్యాంప్‌లో కందికట్ల శ్రీను అనే లారీ డ్రైవర్ వద్ద షేక్ ఇబ్రహీం అనే వ్యక్తి, మరో ఇరువురు యూనిట్ ధర రూ.800 కంటే అదనంగా వసూలు చేస్తున్నారని గుర్తించారు. దీనిపై వీఆర్వో దుర్గారావు అందించిన ఫిర్యాదుపై ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

మహిళపై దాడి ఘటనపై కేసు

తాళ్ళపూడి : మహిళపై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ కె.అశోక్‌కుమార్ తెలిపారు. తిరుగుడుమెట్ట గ్రామానికి చెందిన అయినాల లక్ష్మి అను మహిళకు మరో కొంతమందికి సరిహద్దుల తగాదాలు ఉన్నాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఇంటి యజమాని లక్ష్మిపై ఆరుగురు వ్యక్తులు దాడి చేయడంతో ఆమెకు గాయాలయ్యాయని అన్నారు. దీంతో కొవ్వూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్నారు. ఆస్పత్రిలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ తెలిపారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు

ఉండ్రాజవరం : మండలంలో పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా మోర్త, పాలంగి, ఉండ్రాజవరం తదితర గ్రామాల్లో పంచాయతీ సిబ్బంది పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్ల పక్కనున్న చెత్త చెదారాలను ప్రొక్లెయిన్‌లతో తొలగించి డంపింగ్ యార్డులకు తరలించారు. డ్రెయిన్‌లలో సిల్టును తొలగించారు.



తాడిపర్రులో సత్రం ప్రారంభోత్సవానికి పూజలు నిర్వహిస్తున్న రామకృష్ణ దంపతులు

తాడిపర్రులో సత్రం ప్రారంభం

ఉండ్రాజవరం : మండలంలోని తాడిపర్రు గ్రామానికి చెందిన పోడూరి రామకృష్ణ తన తండ్రి పోడూరి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం రూ.12 లక్షలతో నిర్మించిన సత్రాన్ని శనివారం ప్రారంభించారు. తొలుత ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలి

న్యాయ సలహా కేంద్రం న్యాయవాది కామన మునిస్వామి

ఉండ్రాజవరం : కోర్టు వివాదంలో ఉన్న స్థలంలో నిర్మాణాలు చేస్తే చట్టప్రకారం నేరమని ఉండ్రాజవరం న్యాయ సలహా కేంద్రం న్యాయవాది కామన ముని స్వామి తెలిపారు. ఉండ్రాజవరంలో శనివారం నిర్వహించిన ఉచిత న్యాయ సలహా సమావేశంలో గ్రామానికి చెందిన అనిత అనే మహిళ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పైవిధంగా స్పందించారు. అనిత న్యాయవాదికి సమస్యను వివరిస్తూ సరిహద్దుదారులు తనపై స్థల వివాదంపై కోర్టులో వేసిన దావాపై న్యాయమూర్తి తనకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని, సరిహద్దుదారుడు కోర్టు తీర్పునకు వ్యతిరేకంగా తన స్థలంలో దౌర్జన్యంగా ప్రవేశించి నష్టం కలిగించారని తెలిపారు. తాను ఒంటరి మహిళ అయినందు వల్ల ఏమి చేయలేకపోతున్నాని ఆమె తెలిపింది. దీనిపై మునిస్వామి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే జైలు శిక్ష పడుతుందని అన్నారు. అనుమతి లేకుండా స్థలంలో ప్రవేశించి నష్టపరచి మహిళను అగౌరపరిచినందుకు పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సలహా ఇచ్చారు. కార్యక్రమానికి చివటం, మోర్త, తాడిపర్రు, చిలకపాడు, పాలంగి గ్రామాల నుంచి ప్రజలు వచ్చి న్యాయ సలహాలు పొందారు.



ఉండ్రాజవరం న్యాయ సలహా కేంద్రంలో ప్రజలు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న న్యాయవాది మునిస్వామి

సారా హుషార్...!



ఊపందుకున్న సారా తయారీ..
అరికట్టాలంటున్న మండల ప్రజలు
బెల్టు షాపుల మూసివేత ఎఫెక్ట్

తాళ్ళపూడి : బెల్టు షాపులు మూతపడడంతో నాటు సారా తయారీ ఊపందుకుంది. తాళ్ళపూడిలో గుట్టుచప్పుడు కాకుండా సారా విక్రయాలు సాగుతున్నాయి. 'నవోదయం' పేరుతో సారా తయారీని నిర్మూలించడానికి ఎక్సైజ్ శాఖ విశేషంగా కృషి చేసింది. ఎక్కడైతే తయారీ కేంద్రాలున్నాయో గుర్తించి అక్కడ స్థావరాలు ఏర్పాటు చేసి పగడ్బందీగా అరికట్టారు. ఈ మేరకు ఆయా గ్రామాల్లో సారా తయారీదారులతో సమావేశాలు నిర్వహించి తయారీని మానుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అనుమానితులపై బైండోవర్ కేసులు నమోదు చేయించారు. నిన్న మొన్నటి వరకు మండలంలో పూర్తిస్థాయిలో మద్యం దుకాణాలు ప్రారంభం కాకపోవడం బెల్టు షాపులపై అధికారులు కొరడా ఝుళిపించి బంద్ చేయించడంతో సారా తయారీకి రెక్కలు వచ్చాయి. మద్యం దుకాణాలు ఉదయం తొమ్మిది గంటలు వరకు తెరవకపోవడం సమయానికి రాత్రి కట్టేయడంతో మద్యం ప్రియులు విలవిలలాడిపోతున్నారు. ఇదే అదునుగా చూసుకుని సారా తయారీకి తిరిగి నడుం బిగించారు. విచ్చలవిడిగా తెల్లవార్లూ సారా అమ్మకాలు జరుపుతున్నారు. నాటు సారా సేవించి కేవలం తాళ్ళపూడి, ప్రక్కలంకలో గతంలో పలువురు మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. విచ్చలవిడిగా సారా దొరుకుతుండడంతో స్తోమత లేని వారంతా నాటు సారా వైపు మొగ్గు చూపుతున్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడే నాటు సారా తయారీని అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

పోలీస్‌స్టేషన్‌ను పరిశీలించిన డీఎస్పీ

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం పోలీసు స్టేషన్‌ను కొవ్వూరు డీఎస్పీ ఎస్. వెంకటేశ్వరరావు శనివారం సందర్శించారు. స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో సీఐ చింతా రాంబాబు, ఎస్‌ఐ గంగాధర్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఉండ్రాజవరం : ఉండ్రాజవరం సెంటర్‌లో శనివారం సాయంత్రం ఎస్‌.ఐ కె.గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేశారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్‌.ఐ మాట్లాడుతూ మైనర్‌లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు.

పోలీస్‌స్టేషన్ ప్రారంభమెప్పుడో....?

పెరవలి : పెరవలి లాకుల సమీపంలో రూ.60 లక్షలతో నిర్మించిన పోలీసు స్టేషన్ భవనం ప్రారంభానికి నోచుకోవడం లేదు. నిర్మాణ పనులు పూర్తై సంవత్సరం కావస్తున్నా భవనం ప్రారంభించడానికి అధికారులు కాలయాపన చేస్తున్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా ఏర్పాటు చేసిన పోలీసు స్టేషన్‌లోనే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. అరకొర సౌకర్యాలతో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహించలేకపోతున్నామని సిబ్బంది వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనాన్ని ప్రారంభించాలని సిబ్బంది కోరుతున్నారు.

రక్తదానంతో ప్రాణదానం

అటూ..ఇటూ...

రెడ్‌క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు

ఏలూరు క్రైం: రక్తదానం చేయడం వలన నలుగురి ప్రాణాలు కాపాడవచ్చని, ఇలాంటి సేవా కార్యక్రమానికి మాజీ సైనికులు రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని రెడ్‌క్రాస్ చైర్మన్, ఎమ్మెల్సీ రాము సూర్యారావు అన్నారు. ఆలిండియా మాజీ సైనికులు, ప్రస్తుత బ్యాంకు ఉద్యోగుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆవరణలోని రెడ్‌క్రాస్‌లో రక్తదానం చేశారు. చైర్మన్ రాము సూర్యారావు మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఎదుటివారి ప్రాణాలు నిలపడమే కాకుండా తమ శరీరంలో కూడా కొత్త రక్తం తయారై ఉత్సాహవంతగా జీవించగలరని అన్నారు. దేశానికి అత్యున్నత సేవలు చేసిన మాజీ సైనికులు ప్రస్తుతం ఆర్థిక లావాదేవీ కార్యకలాపాలతో ఎన్నో ఒత్తిళ్లతో ఉన్నప్పటికి వారు సేవ చేయాలనే పట్టుదలతో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని, వారి ని అందరూ ఆదర్శంగా తీసుకుని రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద సేవా సంస్థలు కూడా ఇలాంటి కార్యక్రమాలు చేపట్టాలని, 18 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వయస్సు గల వారు రక్తదానం చేయవచ్చన్నారు.



రక్తదాతను అభినందిస్తున్న ఎమ్మెల్సీ సూర్యారావు

మాజీ సైనిక ఉద్యోగుల కార్యదర్శి జీఎస్ఎన్.ప్రకాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని దేశంలో ఉన్న మాజీ సైనిక ఉద్యోగులందరూ అన్ని ప్రాంతాల్లో రక్తదానం చేస్తున్నారని, దీనిలో భాగంగా తాము కూడా రక్తదానం చేస్తున్నామన్నారు. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నామని తెలిపారు. రక్తదానం చేసి న వారిని చైర్మన్ రాము సూర్యారావు అభినందించారు. మాజీ సైనికులైన బ్యాంకు ఉద్యోగులు పి.రమేష్, నూతనకుమార్, సుబ్బారావు(శ్రీరామ్‌నగర్ ఎస్‌బిఐ బ్రాంచ్), ఫిరోజ్, రాంప్రసాద్, సూర్యనారాయణ, ప్రసాద్, భాస్కర్, సుబ్రహ్మణ్యం, శ్రీనివాస్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ ప్రసాద్, జిల్లా రక్త సేకరణ అధికారి చిట్టిబాబు పాల్గొన్నారు.

డిటెన్షన్ యోచన ఉపసంహరించుకోవాలి

ఎస్‌టీఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు షేక్ సాబ్జి

ఎస్‌టీఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవ వేడుక

ఏలూరు అర్బన్: స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌టీఎఫ్ఐ) 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఎస్‌టీఎఫ్ఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు షేక్ సాబ్జి పతాకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యారంగం లో డిటెన్షన్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలనే ఆలోచన ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డిటె న్షన్ విధానానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపడతామని ప్రకటించారు. విద్యను హక్కుగా చేయడానికి దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు ఎస్‌టీఎఫ్ఐ ఆధ్వర్యంలో చే యడం జరిగిందన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్లను నియమించడానికి అవసరమైన నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.జయకర్, ఆర్.రవికుమార్, బి.గోపిమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



నేరము - శిక్ష



ప్రయాణికుల రక్షణకు పెద్ద పీట

వసంతరావు, రైల్వే ఎస్సై

"రైళ్లలో ప్రయాణికుల రక్షణకు పెద్ద పీట వేయడంతో పాటుగా రైల్వే ఆస్తులను పరిరక్షించడం మా ప్రధాన విధి. రైళ్లలో జరిగే దొంగతనాల నివారణకు చర్యలు చేపడుతూనే రైల్వే ప్రయాణికులను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. మహిళా ప్రయాణికులు విలువైన ఆభరణాలు వేసుకుని రైళ్లలో ప్రయాణించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అపరిచిత వ్యక్తులు ఇచ్చే తినుబండారాలను తీసుకోకూడదు."

● నిడదవోలు రూరల్

'సేవాభావం పెంపొందించుకోవాలి'

నిడదవోలు : విద్యార్థి దశ నుంచే సేవాభావం పెంపొందించుకుని సమాజానికి సేవలు అందించాలని అగ్నిమాపకశాఖాధికారి జె.శ్రీనివాసరెడ్డి అన్నారు. నిడదవోలు పట్టణంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులతో రోట రీక్లబ్ ఆధ్వర్యంలో అవయవదానంపై నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అనేక రకాల కాలుష్యాలతో మనుషులు రోగాల భారిన పడి అవయవాలు పాడై ఆరోగ్య పరంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, అటువంటి వారికి అవయవదానంతో మాత్రమే పునర్జన్మను ప్రసాదించగలుగుతామని అన్నారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ నేటి సమాజంలో అన్ని దానమలలో కెల్లా అవయవదానం ఎంతో విలువైనదని, దానిపై సమాజంలో అవగాహన కలిగించేందుకు రోటరీ ఇంటర్నేషనల్ అవగాహన ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తోం దన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యాసరపు రామకృష్ణ, పోలదాసు శ్రీనివాసరావు, జవ్వాది పృధ్వీరాజ్, గోపిరెడ్డి శ్రీనివాస్, బి.రాజారామ్‌మోహన్‌రాయ్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డేవిడ్‌రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ ప్రారంభిస్తున్న అగ్నిమాపకశాఖాధికారి జె.శ్రీనివాసరెడ్డి

వైద్య శిబిరాలకు దాతలు సహకరించాలి

నిడదవోలు : రోటరీక్లబ్ నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగపరచుకోవాలని విద్యుత్‌శాఖ డివిజినల్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్ అన్నారు. నిడదవోలు పట్టణంలో రోటరీ ఆడిటోరియమ్‌లో శనివారం శిరపరపు రామారావు జ్ఞాపకార్థం వారి కుమారుడు శిరపరపు భద్రం ఆర్థిక సహకారంతో ఉచిత హోమియో వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారం భించిన విద్యుత్‌శాఖ డివిజినల్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్ మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతీ నెలా ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తూ పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న రోటరీక్లబ్ సభ్యులు అభినందనీయులన్నారు. రోట రీక్లబ్ అధ్యక్షుడు నీలం నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ రోటరీక్లబ్ నిర్వహిస్తున్న ఉచిత హోమియో వైద్య శిబిరాలకు దాతలు సహకారం అందించి పేదలకు మరిన్ని సేవలు అందించే విధంగా ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి యాసరపు రామకృష్ణ, పోలదాసు శ్రీనివాసరావు, జవ్వాది పృధ్వీరాజ్, సానెపు వెంకట సుబ్బారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గాజుల రంగారావు, చిక్కాల రాజ, కామిశెట్టి వెంకట సత్యనారాయణ, కొత్త తులసీరామకృష్ణ, గిద్దా వేణుబాబు, అల్లు రామలింగయ్య హోమియో కళాశాల వైద్యులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న విద్యుత్‌శాఖ డివిజినల్ ఇంజనీర్ కె.తిలక్ కుమార్

అమరవీరుల త్యాగాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకం

నిడదవోలు : జాతీయ నాయకుల వేషధారణల ద్వారా విద్యార్థులలో ఎంతో స్ఫూర్తి కలుగుతుందని రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.పద్మజారాణి అన్నారు. నిడదవోలు పట్టణంలోని రవీంద్రభారతి పాఠశాలలో శనివారం చిన్నారులతో జాతీయ నాయకులు వేషధారణల (ఫ్యాన్సీడ్రస్) పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రవీంద్రభారతి పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.పద్మజారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంచేందుకు జాతీయ నాయకుల వేషధారణల పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా జాతీయ నాయకుల చరిత్రను తెలియజేస్తే విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపు తాయన్నారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు వేసిన సుభాస్ చంద్రబోస్, ఝాన్సీ లక్ష్మీభాయ్, రాణీ రుద్రమదేవి, మదర్‌థెరిస్సా వేషధారణలు పలువురుని ఆకర్షించాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు

పండుగలు విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంపొందిస్తాయి

నిడదవోలు : విద్యార్థులతో నూతన ఉత్సాహాన్ని నింపేందుకు పండుగలు వేడుకలు నిర్వహిస్తూ విజ్ఞానాన్ని పెంచే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని లాల్ బహదూర్ శాస్త్రి మున్సిపల్ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారు. నిడదవోలు పట్టణంలోని లాల్ బహుదూర్ శాస్త్రి మున్సిపల్ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమిని పురస్కరించుకుని విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పండుగలలోని ఔన్నత్యం ఇలాంటి వేడుకల ద్వారా విద్యార్థులకు సులువుగా అర్థమవుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్స్ రంగా మధుసూధనరావు, గంగుల వీరవేణి, తిరుపతి సత్యనారాయణ, సీహెచ్ లక్ష్మి, ఎస్కే జరీనా, హరిత, మమత, మాధవి, పద్మావతి, డి.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



లాల్ బహుదూర్ శాస్త్రి మున్సిపల్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

మున్సిపల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిడదవోలు : నిడదవోలు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 15వ తేది మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు 71వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహిస్తామని మున్సిపల్ కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు. కార్యక్రమానికి శాసనసభ్యులు బూరుగుపల్లి శేషారావు, మున్సిపల్ చైర్మన్ బొబ్బా కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరవుతారని కమిషనర్ జి.కృష్ణమోహన్ తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నిడదవోలు	: 83410 21222
నిడదవోలు రూరల్	: 9491713669
పెరవలి	: 9493448995
ఉండ్రాజవరం	: 98664 24817

సినిమా గైడ్

నిడదవోలు :

వీరభద్ర	లై
గణపతి	నేనే రాజు నేనే మంత్రి
రాధాకృష్ణ	జయజానకీ నాయక

16 నుంచి స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

సమిశ్రగూడెం (నిడదవోలు రూరల్) : 2017 -18 ఆర్థిక సంవత్సరానికిగాను వివిధ కార్పొరేషన్ల నుంచి రుణాలు పొందేందుకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు 16వ తేదీ నుంచి 30వ తేదీవరకు సమిశ్రగూడెం మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలో బ్యాంకర్లచే స్వయం ఉపాధి సోపాన ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని మండల అభివృద్ధి అధికారి అబ్బిరి ఆంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా బ్యాంకర్లు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హత గల లబ్ధిదారులను ఎంపిక చేస్తాయన్నారు. ఆగష్టు 16 ఉదయం 10 గంటలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, 17 ఉదయం 10 గంటలకు కో-ఆపరేటివ్ బ్యాంక్, 18 ఉదయం 10 గంటలకు ఇండియన్ బ్యాంక్ నిడద వోలు, మధ్యాహ్నం 2 గంటలకు ఇండియన్ బ్యాంక్ వేలివెన్ను, 19 ఉదయం 10 గంటలకు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, మధ్యాహ్నం 2 గంటలకు కరూర్ వైశ్యా బ్యాంక్ , 21 ఉదయం 10 గంటలకు ఎస్‌బీఐ, 22 ఉదయం 10 గంటలకు ఎస్‌బీహెచ్, 23 ఉదయం 10 గంటలకు బ్యాంక్ ఆఫ్ ఇండియా, మధ్యాహ్నం 2 గంటలకు యూనియన్ బ్యాంక్, 24 ఉదయం 10 గంటలకు ఆంధ్రాబ్యాంక్, మధ్యాహ్నం 2 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ పురు షోత్తపల్లి , 28 ఉదయం 10 గంటలకు చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ కోరు మామిడి, 30 ఉదయం 10 గంటలకు కెనరా బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని ఆంజనేయులు తెలిపారు. ఎస్సీ కార్పొ రేషన్‌కు 153, బీసీ కార్పొరేషన్‌కు 137, ఓసీ కార్పొరేషన్‌కు 120, ఎస్టీ కార్పొరేషన్‌కు 6, ముస్లిం మైనార్టీస్‌కు 8 మంది నిరుద్యోగ యువ కులు రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న ప్రతీ లబ్ధిదారుడు వారు ఎంపిక చేసుకున్న బ్యాంక్ ఇంటర్వ్యూ రోజున మాత్రమే హాజరవ్వాలని, ప్రతీ లబ్ధిదారుడు ఆన్‌లైన్ అప్లికేషన్‌తోపాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, కుల ధృవీకరణపత్రం, విద్యార్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు మూడు సెట్లు జిరాక్స్ కాపీలతో ఇంటర్వ్యూకు రావాలని ఆంజనేయులు తెలిపారు.

రేపు సామూహిక ధ్యాన కార్యక్రమం

నిడదవోలు : నిడదవోలు పట్టణంలో ఈ నెల 14వ తేది సోమవారం సాయంత్రం 4.30 గంటల నుంచి నందిన ఛారిటబుల్ ట్రస్ట్‌లో ధ్యానం - వ్యక్తిత్వ వికాసం అనే అంశంపై వేణుగాన సామూహిక ధ్యానం నిర్వహిస్తామని స్పిరి చ్యువల్ సొసైటీ ప్రతినిధి ఎమ్.ఎ.ప్రసాద్ తెలిపారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

నిడదవోలు : ఆర్టీసీ డిపోలో శుక్రవారం బస్సును వెనుకకు మళ్లిస్తుండగా జ్యోతి కాలనీకి చెందిన పొడుగు వీరభద్రరావుకు గాయాలయ్యాయి. వెంటనే ఆయనను రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై జి.సతీష్ తెలిపారు.

అటూ..ఇటూ

బయోమెట్రిక్ హాజరు నుంచి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలి

ఏలూరు టూటౌన్: బయోమెట్రిక్ హాజరు నుంచి అంగన్‌వాడీ కార్యకర్తలకు మినహాయింపు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజా రామ్మోహన్‌రాయ్ కోరారు. అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యాలయంలో శనివారం సమావేశం జరిగింది. రాయ్ మాట్లాడుతూ అంగన్‌వాడీలను బయోమెట్రిక్ హాజరు వేయాలని ఒత్తిడి చేయడం తగదన్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్ళి హాజరు వేయాల్సి రావడంతో సమయం, డబ్బు వృధా అవుతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్న అమృతహస్తం పథకంలో లబ్ధిదారుల ఇంటికే రేషన్ పంపించాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు నగదు, కూరగాయలు, ఇతర సరుకులు ఇవ్వకుండా ఎలా వండిపెడతారని ప్రశ్నించారు. యూనియన్ గౌరవ అధ్యక్షురాలు కె.విజయలక్ష్మి మాట్లాడుతూ బకాయి వేతనాలు, అద్దెలు వెంటనే చెల్లించాలన్నారు. కనీస వేతనం 10,500 రూపాయలు అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీఎన్‌వీడీ.ప్రసాద్, ఎస్‌కె.షకీలాబాను, పి.అరుణ, యు.మేరీలత, వరలక్ష్మి, పద్మావతి, ఎం.మంగాయమ్మ, ఎస్.కె.నాగూర్ పాల్గొన్నారు.



నేరము-శిక్ష



సోషల్ మీడియాలో అనుమతి లేకుండా ఫొటోలు పెడితే ఏడాది జైలు

చదలవాడ జ్ఞాన ప్రకాష్
సీనియర్ న్యాయవాది

"ఇటీవల సోషల్ మీడియా ప్రభావం పెరుగుతోంది. దీని ద్వారా సైబర్ నేరాల సంఖ్య కూడా పెరుగుతోంది. ఇప్పటివరకు మెట్రోపాలిటన్ సిటీలకే పరిమితమైన ఈ సంస్కృతి పట్టణ, గ్రామాలకు విస్తరిస్తోంది. సదు వ్యక్తుల అనుమతి లేకుండా ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లల ఫొటోలు సోషల్ మీడియా పెడితే ఏడాది జైలు, ఐదువేల వరకు జరిమానా విధిస్తారు. పెట్టిన ఫొటోలో తీవ్రత... అంటే స్త్రీని అవమానపరచడం ఉద్దేశ్య పూర్వకంగా చేసినట్టు రుజువయితే శిక్ష తీవ్రత పెరుగుతుంది."

● నరసాపురం అర్బన్

పగలే వెన్నెలాయే..

◆ పట్టణంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తం ◆ లక్షల్లో విద్యుత్ బిల్లు
◆ కొన్ని వీధుల్లో వెలగని లైట్లు ◆ శ్రద్ధ చూపని అధికారులు

పట్టణంలో వీధి దీపాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. కొన్నిచోట్ల పగలు రేయి తేడా లేకుండా వీధి దీపాలు వెలుగుతున్నాయి. మరికొన్ని వార్డుల్లో అంధకారం నెలకొంది. ప్రైవేట్ కాంట్రాక్టుకు నిర్వహణ బాధ్యతలను అప్పగించడం వల్లే బాధ్యత లేకుండా పోయిందన్న విమర్శలు వెల్లువెత్తున్నాయి.
- నరసాపురం

మూడున్నర కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న పట్టణ పరిధిలో సుమారు మూడు వేలకు పైగా వీధి దీపాలున్నాయి. వీటిని ఇటీవల ఎల్ఈడీగా మార్చారు. స్టీమర్ రోడ్, స్టేషన్‌రోడ్, మిషన్ హైస్కూల్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ఉంది. ఇక గోదావరి బండ్‌పై మూడున్నర కిలోమీటర్ల మేర విద్యుత్ స్తంభాలున్నాయి. ఇక అన్ని ప్రధాన రహదార్లు, కూడళ్లలో ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేశారు. గతంలో మున్సిపాలిటీ సిబ్బంది నిర్వహణ బాధ్యతలు చేపట్టేవారు. సాయంత్రం ఆరు గంటలకు లైట్లను ఆన్‌చేసి ఉదయం 5.30 గంటలకు కట్టి వేసేవారు. ఎక్కడైన లైట్లు వెలిగితే పురపాలక సంఘానికి ఫిర్యాదు చేస్తే అధికారులు స్పందించే వారు. దీని వల్ల సిబ్బందిలో భయం ఉండేది. ఎల్ఈడీ అయిన తరువాత నిర్వహణ బాధ్యతంతా కాంట్రాక్టుకే అప్పగించారు. సంబంధింత కాంట్రాక్టరు ప్రధాన సెంటర్లలో టైమర్లు ఏర్పాటు చేసుకున్నారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఆటోమెటిక్‌గా అవే అన్ ఆఫ్ అవుతాయి. అయితే వీటిలో సాంకేతిక లోపం తలెత్తింది. ఈ కారణంగా కొన్ని చోట్ల ఉదయం 11 గంటల వరకు లైట్లు వెలుగుతున్నాయి. ఎవరైన స్పందిస్తే తప్ప కట్టడం లేదు. గత రెండు నెలల నుంచి ఇదే పద్ధతి కొనసాగుతోంది. ఎల్ఈడీ కాంతుల ద్వారా విద్యుత్‌ను ఆదా చేయాలని వీధి దీపాలను మారిస్తే నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల విద్యుత్ బిల్లు ఎక్కువగా వస్తోంది. ప్రతినెల పురపాలక సంఘం విద్యుత్ దీపాలకు రూ 3 లక్షల మేర బిల్లు చెల్లిస్తుంది.



స్మృతివనం రోడ్డులో వెలుగుతున్న వీధిలైట్లు (ఇన్‌సెట్‌లో) స్టీమర్‌రోడ్‌లో వీధి లైట్లు

ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు తరువాత బిల్లు మొత్తం తగ్గాల్సి ఉంది. అయితే నిర్వహణ సక్రమంగా లేకపోవడం వల్ల అంతే మొత్తంలో బిల్లు వస్తుంది.

చాలాచోట్ల పగలే లైట్లు వెలుగుతున్నాయి

పట్టణ పరిధిలో ఇటీవల కాలంలో ఉదయం పూట కూడా లైట్లు వెలుగుతున్నాయి. శనివారం స్టీమర్‌రోడ్‌లో ఉదయం 11 గంటల వరకు సెంట్రల్ లైట్లు ఆర్పలేదు. గోదావరి బండ్‌పై కూడా అప్పుడప్పుడు ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీని వల్ల పురపాలకానికి విద్యుత్ భారం అధికమవుతోంది.



- దివి సత్యన్, వ్యాపారి



నరసాపురం నుంచి రైళ్ల వివరాలు

నెంబర్	రైలు పేరు	సమయం
77265	నిడదవోలు	ఉ. 4.20
57382	గుంటూరు (ఫాస్ట్ ప్యాసింజర్)	ఉ. 6.05
77203	గుడివాడ	ఉ. 7.45
17241	విశాఖ (సింహాద్రి ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.00
17213	నాగర్‌సోల్ (ఎక్స్‌ప్రెస్)	ఉ. 10.25
57316	గుంటూరు ప్యాసింజర్	మ. 12.40
77025	భీమవరం	మ. 3.55
17404	తిరుపతి ఎక్స్‌ప్రెస్	సా. 5.15
17255	హైద్రాబాద్ ఎక్స్‌ప్రెస్	రా. 6.55
77241	రాజమండ్రి	రా. 7.45
57264	విశాఖ పాస్ట్‌ప్యాసింజర్	రా. 11.05

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

నరసాపురం : 99854 08990
,, రూరల్ : 80087 07494
నరసాపురం అర్బన్ : 9491018919
మొగల్తూరు : 92474 93435

సినిమా గైడ్ :

నరసాపురం :

అన్నపూర్ణ	నేనే రాజు నేనే మంత్రి
రాజరాజేశ్వరి	జయ జానకీ నాయక
కనకదుర్గ	లై

మొగల్తూరు :

శ్రీదేవి జానకి	జయ జానకీ నాయక
శ్రీదేవి జానకి మినీ	లై

తూర్పుతాళ్ళు వినాయకస్వామి
నూతన ఆలయం ప్రారంభం

నరసాపురం రూరల్ : మండలంలోని తూర్పుతాళ్ళు గుత్తులవారి మెరకలో నూతనంగా నిర్మించిన వరసిద్ధి వినాయకస్వామి వారిని శనివారం ఎమ్మెల్యే మాధవనాయుడు దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు ఆయన సాధారంగా అహ్వానించి సన్మానించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన భారీ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు స్వామి వారి ప్రసాదాలను వడ్డించారు. కార్యక్రమంలో రాయుడు శ్రీరాములు, కొండేటి వెంకటసుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



వినాయకుడిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే మాధవనాయుడు

ఇన్‌స్పైర్ అవార్డుకు 'శ్రీసూర్య' విద్యార్థుల ఎంపిక

నరసాపురం టౌన్ : పట్టణంలోని శ్రీసూర్య కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఇన్‌స్పైర్ అవార్డులకు ఎంపికైనట్టు కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ తెలిపారు. ఇంటర్మీడియెట్ ఎంపీసీ విభాగంలో నక్కా సాయిదుర్గవరప్రసాద్ 989 మార్కులు, పోతుల యామిని 988, యాతం పావని పద్మశ్రీ 983 మార్కులు సాధించారన్నారు. ఈ అవార్డు కింద ఎంపికైన వీరికి కేంద్ర ప్రభుత్వం ఏడాదికి ప్రతి విద్యార్థికి రూ. 80వేలు చొప్పున ప్రోత్సాహం అందిస్తుందన్నారు. అవార్డులకు ఎంపికైన విద్యార్థులను శనివారం కళాశాల చైర్మన్ ఘంటశాల సూర్యనారాయణ, అకాడమిక్ డైరెక్టర్ పేరాల మోహన్, అడ్వైజర్ ఎంఏవీ ప్రసాద్, ప్రిన్సిపాల్ దువ్వూరి రామ్మూర్తి, అధ్యాపకులు రామచంద్రరెడ్డి, వి. శ్రీనివాస్ తదితరులు అభినందించారు.



ఎన్. సాయిదుర్గవరప్రసాద్ పి.యామిని వై.పావనిపద్మశ్రీ

రూ 5.20 కోట్లతో గట్టు పనులు

నరసాపురం టౌన్ : సబ్ డివిజన్ పరిధిలోని 42 కిలోమీటర్ల మేర ఉన్న గోదావరి గట్టును ముంపును తట్టుకునే విధంగా ఏటిగట్టును పటిష్ఠపరుస్తున్నట్టు ఆ శాఖ ఏఈ సుబ్బారావు తెలిపారు. 2012 వరదల సమయంలో గట్టు పూర్తిగా దెబ్బతిందన్నారు. ఈ కారణంగా బురుగుపల్లి గట్టు భారీగా కోతకు గురయిందన్నారు. చాలా చోట్ల గట్టు బలహీన పడిందన్నారు. దీన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి రూ. 5.20 కోట్లు మేర ప్రతిపాదనలు పంపామన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతిరాగానే షట్టర్ల పనులతో పాటు గట్టును మరింత అభివృద్ధిపరుస్తామన్నారు. ముస్కేపాలెం వద్ద 1.50 కోట్లతో రెండు షట్టర్లను ఏర్పాటు చేస్తామన్నారు. గోదావరి ఉధృతి తగ్గిన తరువాత వీటిని అమరుస్తామన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత
సాయిబాబుకు అభినందనలు

నరసాపురం రూరల్ : ఎల్‌బీచర్ల గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న నల్లి సాయిబాబుకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఉత్తమ విద్యాబోధన, పలు సేవా కార్యక్రమాలను పరిగణనలోకి తీసుకుని అటా ఇండియా, తానా యుఏస్ఏ వారిచే ఉత్తమ టీచర్‌గా ఎంపికయ్యారు. ఈ అవార్డును ఇటీవల భద్రాచలంలో సభ్యులు ఆయనకు అందించారు. ఆయనకు అవార్డు లభించడం పట్ల శనివారం పాఠశాల ప్రిన్సిపాల్ బీఆర్‌కే మూర్తి, వైఎస్ ప్రిన్సిపాల్ బి. పూర్ణచంద్రరారావు, సూపరింటెండెంట్ మాణిక్యాలరావు, పలువురు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

సంక్షిప్త సమాచారం..

నేడు అవయవదాన అవగాహన సదస్సు

నరసాపురం : పట్టణంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవయువదాన అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు క్లబ్ అధ్యక్షుడు విజయకుమార్ తెలిపారు. ఉదయం 10 గంటలకు సాయిబాబా అన్నదాన వీవర్స్ కమ్యూనిటీ హాల్లో సదస్సు జరుగుతుందన్నారు. ఐఎంఏ వైద్యులు హాజరై అవయువ దానంపై అవగాహన కల్పిస్తారన్నారు. ఉదయం 6 గంటలకు రోటరీ, వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ఆయన తెలపారు.

వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణపై సర్వే

నరసాపురం టౌన్ : మండలంలో నిర్మించుకున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్వహణపై గ్రామాల్లో సర్వే చేపడుతున్నట్టు ఎంపీడీవో కన్నమనాయుడు తెలిపారు. మండలానికి 5,300 గొడ్లు మంజూరయ్యాయన్నారు. వీటితో పాటు గ్రామాల్లోని నివాసాల్లో ఉన్న దొడ్లను కూడా సర్వే చేస్తామన్నారు. లబ్ధిదారులు కట్టుకున్నారా.. లేదా, ఇంకా ఎవరైనా కట్టుకోని పక్షంలో వారి వివరాలను నమోదు చేస్తున్నామన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్, కార్యదర్శులు ట్యాబ్‌ల సాయంతో ఫొటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు.

మూడు గ్రామాల్లో సాగునీటి ఎద్దడి

నరసాపురం టౌన్ : సీతారాంపురం, రాజుగారితోట, కొప్పర్రు గ్రామాల్లో సాగునీటి ఎద్దడి ఉందని ఏవో డాక్టర్ రహీమ్ తెలిపారు. పంట కాల్వల్లో నీటి లెవెల్స్ తక్కువగా ఉండడం వల్ల పంట బోదెల్లోకి సక్రమంగా నీరు చేరడం లేదన్నారు. దీని వల్ల ఈ మూడు ప్రాంతాల్లో సాగునీటి ఎద్దడి తలెత్తిందన్నారు. ఇప్పటికే దీనిపై ఇరిగేషన్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. కాల్వలో నీటి లెవెల్స్ పెంచి సాగునీటిని అందిస్తామని ఇరిగేషన్ అధికారులు తెలియజేసినట్టు ఆయన తెలిపారు.

త్వరలో ఆధునికీకరణ బిల్లులు

నరసాపురం టౌన్ : డెల్టా ఆధునికీకరణలో చేపట్టిన పనులకు కాంట్రాక్టర్లకు త్వరలో బిల్లులను చెల్లిస్తామని ఇరిగేషన్ డీఈ వెంకటనారాయణ తెలిపారు. డివిజన్ పరిధిలో మొత్తం రూ 3.50 కోట్లు మేర పనులు చేపట్టారన్నారు. వీటికి సంబంధించిన బిల్లును తయారు చేసి ప్రభుత్వానికి నివేదించామన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయగానే కాంట్రాక్టర్లకు అందిస్తామన్నారు.


మొగల్తూరులో తరచూ నిలిచిపోతున్న ట్రాఫిక్
గోతులమయంగా జాతీయ రహదారి

మొగల్తూరులో ట్రా'ఫికర్'

స్థానికుల వెతలు • గోతులమయంగా నరసాపురం-కాళీపట్నం రహదారి

మొగల్తూరు : జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. విస్తరణకు సంబంధించిన వాహనాల సంచారం, మార్కెట్‌లో పెరిగిన వాహనాల సంఖ్య, ఆటో సర్వీసుల కారణంగా మొగల్తూరు పంచాయతీ పరిధిలో నిరంతరం ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. జాతీయ రహదారికి గుర్తించిన మార్గాన్ని అభివృద్ధి చేస్తున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న అసలు ప్రధాన రహదారి గోతులమయంగా మారింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ప్రమాదాలకు గురవుతున్నాయి. నరసాపురం నుంచి కాళీపట్నం వరకు గల ప్రస్తుత రహదారిలో ఇదే పరిస్థితి నెలకొంది. నరసాపురం నుంచి మొగల్తూరు మీదుగా కృష్ణా జిల్లా మచిలీపట్నం వరకూ జాతీయ రహదారి విస్తరించడంతో వాహనాల రద్దీ విపరీతంగా పెరిగింది. నరసాపురం, భీమవరం, పాలకొల్లుకు చెందిన విద్యాసంస్థల బస్సులతో ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటున్నాయి. ప్రస్తుతం ఉన్న రహదారి ఇరుకుగా ఉండడంతో వాహనాలు నిలిచిపోతున్నాయి. మొగల్తూరు పాతకాలువ సెంటర్ నుంచి పెద్దమిల్లు సెంటర్‌కు రెండు కిమీటర్లు దూరం ప్రయాణించాలంటే వాహనదారులకు ఉదయం, సాయంత్రం సమయాల్లో సుమారు 40 నిమిషాలు పడుతుందని స్థానికులు, ప్రయాణికులు ఆవేదన చెందున్నారు. ఈ రహదారిపై గోతులు లేకుండా తక్షణమే రోడ్డు పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించాలి

జాతీయ రహదారి విస్తరణ పనుల కారణంగా మొగల్తూరులో పెరిగిన ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకుని క్రమబద్ధీకరణ ఏర్పాట్లు చేయాలి. మొగల్తూరు పాతకాలువ సెంటర్, గాంధీ బొమ్మల సెంటర్‌లో పోలీస్ బందోబస్తు నిర్వహించి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించాలి.

-తన్నీడి గిరి, శేరేపాలెం



రహదారిపై గోతులు పూడ్చాలి

నరసాపురం నుంచి కాళీపట్నం వరకు ప్రస్తుతం విస్తరించి ఉన్న జాతీయ రహదారి గోతులు, గొప్పులతో ఉంది. తక్షణమే సంబంధిత అధికారులు రహదారి విస్తరణ పనులతో పాటు ప్రస్తుత రహదారిని పునరుద్ధరించాలి.

-లక్కు బాలాజీ, మొగల్తూరు



ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరస్వామి

శ్రీవారికి అభిషేకాలు

మొగల్తూరు: స్థానిక దయాల్ దాస్‌పేటలోని కేతకిపుర సామ్రాజ్య కలియుగ భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా స్వామికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

మోసగించాడంటూ ఫిర్యాదు

పాలకొల్లు అర్బన్: ఇంటి స్థలం అమ్ముతానని చెప్పి రూ. 2.40 లక్షలు తీసుకుని తనను హౌసింగ్ బోర్డు ప్రాంతానికి చెందిన చాగంటి అంజిబాబు మోసం చేసినట్టు హౌసింగ్ బోర్డు కాలనీలో నివసిస్తున్న చెల్లబోయిన సత్యనారాయణ పట్టణ సీఐ బి కృష్ణకుమార్‌కు శనివారం ఫిర్యాదు చేశారు. పట్టణంలోని బెజవాడ కోడు ఏరియాలో రెండు సెంట్ల స్థలం ఉందని, అమ్ముతానని అంజిబాబు చెప్పడంతో గత ఏడాది రూ. 2.4 లక్షలు ఇచ్చానని, దీనిపై ఎన్నిసార్లు అడిగినా అంజిబాబు సమాధానం చెప్పకపోవడంతో తాను ఎంక్వైరీ చేయగా ఆ స్థలం ప్రభుత్వ భూమిగా తేలిందని, తన సొమ్ము ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినా అంజిబాబు సరైన సమాధానం ఇవ్వకపోవడంతో బాధితుడు సత్యనారాయణ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడని సీఐ బి కృష్ణకుమార్ తెలిపారు. దీనిపై పట్టణ సీఐ బి కృష్ణకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

దేవునిపై భయభక్తులు కలిగి ఉండాలి



కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల

ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు

లూథరన్ చర్చి ప్రారంభం

యలమంచిలి: దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉంటే ఉన్నతులుగా ఎదుగుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. శనివారం మండలంలోని ఏనుగువానిలంక గ్రామంలో ఇటీవల నిర్మించిన లూథరన్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ నిమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, చర్చిని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలపర్తి కుమార్ రత్నం, పాస్టర్ కెఎఫ్ పరదేశిబాబు, ఎంఎఎస్ మార్టిన్, కె విజయరాజు, సంఘ సభ్యులు పట్టా దేవరాజు, వర్గీస్ డానియేలు, డి విల్సన్‌బాబు, స్థానికులు పాలూరి హనుమంత్, పాలూరి ప్రసాద్, గుబ్బల ఏడుకొండలు, చింతా సత్తిబాబు, చింతా నరసింహస్వామి, కడలి పురుషోత్తం, నారిన సాయి, నల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

యలమంచిలి: మండలంలోని ఏనుగువానిలంక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గుబ్బల మల్లేశ్వరరావు కుటుంబ సభ్యులను శనివారం పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అదేవిధంగా గుండెపోటుతో మృతి చెందిన చింతా మారియ్య కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట దొంగా వాసు, పాలూరి హనుమంత్, పాలూరి రాంప్రసాద్, గుబ్బల ఏడుకొండలు, చింతా సత్తిబాబు, చింతా నరసింహ స్వామి, కడలి పురుషోత్తం, నారిన సాయి, నల్లి జాన్ తదితరులు పాల్గొన్నారు.

బస్ ఎక్కాలంటే 2 కి.మీ నడవాల్సిందే!



చెట్టు నీడనే విద్యార్థినులు

- బస్ వచ్చినా ఆగదు
- చెట్టు నీడే బస్టాప్
- విద్యార్థుల ఆవేదన
- శిరగాలపల్లిలో ప్రయాణ ప్రయాస

యలమంచిలి : శిరగాలపల్లి నుంచి పాలకొల్లు వెళ్లాలంటే 2 కి.మీ నడచుకుని వచ్చి ఆర్టీసీ బస్ ఎక్కాలి. వారికి బస్‌షెల్టర్ లేదు. ఎండైనా వానైనా రోడ్డు పక్కన, చెట్ల కిందే బస్సుకోసం వేచి ఉండాల్సి వస్తుందని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక వేళ వర్షమైనా, ఎండయినా అధికంగా ఉందని సమీపంలో ఉన్న వినాయకుడి గుడిలోకి వెళితే బస్సు వచ్చి ఆగకుండా వెళ్లిపోతుందని పలువురు విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా పలువురు వ్యాపారస్తులు, రోగులు షెల్టర్ సదుపాయం లేక బస్సు కోసం వేచి ఉండలేక అనేక ఇబ్బందులు పడుతు న్నారు. సంబంధిత పంచాయితీ అధికారులుగాని, పాలకులుగాని, స్వచ్ఛంద సంస్థలుగాని ముందుకు వచ్చి ప్రయాణికులకు వీలుగా షెల్టరు నిర్మిస్తే ప్రజలు ఇబ్బందులకు గురవరని శిరగాలపల్లి వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ఆర్టీసీ అధికారులు స్పందించి బస్ నిలుపుదల చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

అధ్వానంగా నరసాపురం బస్టాండ్ రోడ్డు

నరసాపురం టౌన్ : పట్టణంలోని బస్టాండ్ రోడ్డు అధ్వానంగా మారింది. ఈ కారణంగా డిపో సమీపంలో పెద్ద పెద్ద గోతులు ఏర్పడ్డాయి. దీంతో కొద్దిపాటి వర్షం వచ్చినా చెరువల్లా తలపిస్తున్నాయి. మరో వైపు ప్రయాణికులు ఈ మార్గం గుండా బస్టాండ్‌కు వెళ్లలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో తరచూ ఈ ప్రాంతం లో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అధికారులు స్పందించి గోతులను పూడ్చాల ని ప్రయాణికులు కోరుతున్నారు.

పీఆర్సీ బకాయిలను విడుదల చేయాలి

విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు

పాలకొల్లు అర్బన్ : పీఆర్సీ బకాయిలను 10 నెలలు నుంచి పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం డివిజన్ కార్యదర్శి ఎస్.భాస్కరరాజు కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు కరువు భత్యం జీవో నెం. 140ను ఆగష్టు 11వ తేదీన విడుదల చేయడం అభినందనీయమని ఆయన తెలిపారు. పెరిగిన జీతభత్యాలు 2016 జూలై 1 నుంచి 2017 ఆగస్టు 31వ తేదీ వరకు పీఎఫ్‌లో జమ చేయనున్నారని, సెప్టెంబర్ నెల నుంచి నగదు రూపంలో అక్టోబర్ 1వ తేదీన చెల్లించడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని కరువు భత్యం శాతం 8 నుంచి 22 శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమన్నారు. ఇంకా రెండు విడతలుగా కరువు భత్యం బకాయిలు మంజూరు చేయాలని ఆయన కోరారు.



నేరము శిక్ష



డ్రైవింగ్ లైసెన్స్, సీ బుక్ లేకుంటే జరిమానా

బి. సురేంద్ర కుమార్, ఎస్ఐ, యలమంచిలి

మండలంలో ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. ఎవరైనా మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే వారిపై కేసులు నమోదు చేస్తున్నాం. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ వాడటం వల్ల ప్రమాదం జరిగినా ప్రాణాపాయం ఉండదు. అందు వల్ల హెల్మెట్ ధరించాలి. ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన సీ బుక్, ఇన్సూరెన్స్, డ్రైవర్ డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా తమవెంట ఉంచుకోవాలి. వీటిలో ఏ ఒక్కటి లేకపోయినా వాహనదారుపై కేసులు నమోదు చేస్తున్నాం. ఈ విధంగా కేసు నమోదుకాబడిన వ్యక్తి సమీపంలోని మీసేవా కేంద్రాల్లో జరిమానా చెల్లించాల్సి ఉంది.

● యలమంచిలి

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

పాలకొల్లు : 99854 11548
పాలకొల్లు అర్బన్ : 97053 46813
పాలకొల్లు టౌన్ : 9966374187
పాలకొల్లు రూరల్ : 92485 25459
యలమంచిలి : 94915 55894

సినిమా గైడ్ :

పాలకొల్లు :

శ్రీ అన్నపూర్ణ	ఫిదా
శ్రీనివాస	అంధగాడు
శ్రీనివాస మినీ	నిన్ను కోరి
శ్రీనివాసా డిజిటల్	నక్షత్రం
రంజని	దర్శకుడు
దాసరి మినీ	నేనే రాజు నేనే మంత్రి
మారుతి	నిన్ను కోరి

పాత భవనం నిర్మించరు.. కొత్త దానికి ప్రతిపాదనలా?



అసంపూర్తిగా నిలిచిన అంగన్‌వాడీ భవనం

- కాజ పడమరలో మోక్షంలేని అంగన్‌వాడీ భవనం..
- కొత్త భవనానికి ప్రతిపాదనలు?
- గ్రామస్తులు ఆగ్రహం

యలమంచిలి: కాజ (పడమర)లో లక్షలాది రూపాయలు వెచ్చించి గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టిన అంగన్వాడీ భవనం అసంపూర్తిగా నిలిచింది. ప్రస్తుత ప్రభుత్వం లక్షలాది రూపాయల నిధులు మంజూరు చేసి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలు చేయడం ఎంతవరకు సమంజసమని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కొత్త భవనానికి మంజూరైన నిధుల్లో సగం వెచ్చిస్తే పాత భవనం అన్ని మౌలిక వసతులతో పూర్తవుతుందని గ్రామస్తులు అంటున్నారు. మండలంలో కలగంపూడి, కాజ తూర్పు, మేడపాడు, దొడ్డిపట్ల ఇంకా పలు గ్రామాల్లో అసంపూర్తి నిర్మాణంలో ఉన్న భవనాలను సైతం పూర్తిచేయాలని కోరుతున్నారు. కాజ (పడమర)లో కొత్తగా మంజూరైన నిధులు పాత భవనానికి వెచ్చించాలని కోరుతున్నారు.



పాత అంగన్‌వాడీ భవనం పూర్తిచేయండి

గతంలో నిర్మించి వదిలేసిన ఆ భవనాన్ని ఆధునీకరించి చిన్నారులకు ఉపయోగపడేలా చేస్తే చాలు. ఉన్న భవనంకే దిక్కులేదు మరలా కొత్త భవనం నిర్మాణం చేపట్టి పూర్తిచేసే అవకాశాలు ఉన్నాయా..?

- గుబ్బల వేణుగోపాలస్వామి, కాజ పడమర

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తి కొనసాగించాలి



పతాకాన్ని ఆవిష్కరిస్తున్న అనుపమ

సంఘటిత విద్యార్థి ఉద్యమ కమిటీ పట్టణ అధ్యక్షురాలు అనుపమ

పాలకొల్లు అర్బన్: స్వాతంత్ర్య ఉద్యమ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సంఘటిత విద్యార్థి ఉద్యమ కమిటీ పట్టణ అధ్యక్షురాలు వివిఎస్ అనుపమ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ సబితా జూనియర్ మహిళా కళాశాల ఆవరణలో శనివారం సంఘటిత విద్యార్థి ఉద్యమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో అనుపమ ముఖ్య అతిథిగా పాల్గొని స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం నినాదాలతో ఉన్న పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి. యుగంధర్ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12 బ్రిటిష్ పాలన నుంచి స్వాతంత్ర్యం కోసం విద్యార్థులు సంఘటితమై విద్యార్థి సంఘాలను ఏర్పరచుకున్నారని తెలిపారు. కాలానుగుణంగా ఆ సంఘమే ఎస్ఎఫ్ఐగా ఆవిర్భవించిందని యుగంధర్ పేర్కొన్నారు. నేటికీ పేదలకు స్వాతంత్ర్య ఫలాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం విద్యలో తెస్తున్న మార్పులు తిరోగమన బావజాలంతో ఉన్నాయని, దీనిని ఎదుర్కొనేందుకు విద్యార్థులు సంఘటితం కావల్సి ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఎస్. ప్రసాద్, వి. మోహన్, జి. పవన్, విద్యార్థినులు పాల్గొన్నారు.



రిజర్వు స్థలాన్ని పరిశీలిస్తున్న యడ్ల తాతాజీ

ఆక్రమణలో మునిసిపల్ స్థలం

కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు తాతాజీ

పాలకొల్లు అర్బన్: మున్సిపల్ రిజర్వు స్థలాలు ఆక్రమణలకు గురి అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమని కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు యడ్ల తాతాజీ ఆరోపించారు. పట్టణంలోని 12వ వార్డు సూర్యతేజ నగర్ లో సర్వే నెం. 936లో రిజర్వు స్థలం 14 సెంట్లు ఉందని, అయితే ఈ స్థలంలో జన్మభూమి కమిటీ సభ్యుడు సుమారు 200 గజాలు స్థలానికి ఫెన్సింగ్ వేసి అందులో షెడ్డు నిర్మించుకున్నారని తాతాజీ ఆరోపించారు. శనివారం ఆయన ఆ స్థలాన్ని వైసీపీ నాయకులతో కలసి పరిశీలించారు. స్థలాన్ని తక్షణం పురపాలక సంఘానికి స్వాధీనం పరచాలని తాతాజీ డిమాండ్ చేశారు. తాతాజీ వెంట వైసీపీ నాయకులు చినిమిల్లి గణపతిరావు, రాపాక శివకుమార్, పసుపులేటి వీరాస్వామి, సనమండ శాస్త్రి, శీలం సూరిబాబు, సత్యశ్రీను ఉన్నారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పి రాజేష్‌ఖన్నా

రేపు 'సర్వోన్నతునితో సంపూర్ణ రాత్రి'

పాలకొల్లు అర్బన్: దేశ రక్షణ కోసం ప్రత్యేకంగా ఈ నెల 14వ తేదీ రాత్రి 7 గంటల నుంచి 15వ తేదీ ఉదయం 6 గంటల వరకూ సర్వోన్నతునితో సంపూర్ణ రాత్రి పేరుతో ఏఎంసీ ఆవరణలో 500 మంది దైవజనులతో ప్రత్యేక ప్రార్థనల కార్యక్రమాన్ని చేపట్టినట్టు నిర్వాహకుడు పి. రాజేష్‌ఖన్నా తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సందేశాన్ని విజయవాడకు చెందిన పాస్టర్ జి. దేవరాజు అందిస్తారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాలన చేస్తున్న వారి శ్రేయస్సు కోసం, అధికారుల కోసం, యేరూషలేము క్షేమం కోసం సమాహిక ప్రార్థనలు చేయడం జరుగుతుందని వక్తలు తెలిపారు. సమావేశంలో రామానుజుల పెదమధు, ఇల్లూరి పెర్సిపాల్, మామిడిశెట్టి కరుణాకర్, వలవల నాని, పాస్టర్ దేవదానం, సీమన్స్, డి ఎస్తేరు రాణి తదితరులు మాట్లాడారు. ప్రార్థనల అనంతరం 15వ తేదీ ఉదయం ఏఎంసీ ఆవరణలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు.



విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్న మహిళలు

శ్రీవారికి ప్రత్యేక పూజలు

పాలకొల్లు అర్బన్: స్థానిక డైలీ మార్కెట్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని తులసి మాలలతో అలంకరించారు. సుప్రభాత సేవ, తోమాల సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు శేషాచార్యులు మాట్లాడుతూ గత నెల తొలి ఏకాదశి నుంచి ప్రతి రోజు భక్తులు విష్ణు సహస్రనామ పారాయణం చేస్తున్నారని, కోటి విష్ణుసహస్రనామ పారాయణం పూర్తి చేయాలని సంకల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతీ రోజు ఉంటుంది కాబట్టి ఆసక్తి కలిగిన భక్తులు పాల్గొన వచ్చునని చెప్పారు. కార్యక్రమంలో ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, పాలక మండలి చైర్మన్ వైటీఎన్ సత్యనారాయణ, ట్రస్టీలు, భక్తులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని కెనాల్ రోడ్డు, శంభన్న అగ్రహారంలోని శ్రీవారి ఆలయాల్లోనూ స్వామివారికి ప్రత్యేక పూజలు జరిగాయి.

నేడు ఉచిత గుండె, నేత్ర వైద్య పరీక్షా శిబిరం

పాలకొల్లు అర్బన్: స్థానిక వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం గం. 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకూ బివిఆర్ఎం బాలికల హైస్కూల్లో ఉచిత కార్డియాక్ (గుండె సంబంధిత), నేత్రవైద్య పరీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్టు వాకర్స్ క్లబ్ టి సుధాకరరావు, కార్యదర్శి పీర్ సాహెబ్ తెలిపారు. ఈ వైద్య పరీక్షలను విజయవాడకు చెందిన హెల్త్ హాస్పిటల్స్ వైద్య బృందం, పాలకొల్లు ఆర్ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య నిపుణులు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.


నేడు ఉచిత దంత వైద్య పరీక్ష శిబిరం

పాలకొల్లు అర్బన్: స్థానిక పెన్షనర్ల భవనంలో తణుకు స్మైల్ సూపర్ స్పెషాలిటీ దంత ఆసుపత్రి వైద్య బృందంచే ఉచిత దంత వైద్యపరీక్షా శిబిరం ఏర్పాటుచేసినట్టు పెన్షనర్ల సంఘ సంయుక్త కార్యదర్శి దాట్ల రామకృష్ణంరాజు తెలిపారు. పాలకొల్లు పరిసర గ్రామాల్లోని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, వర్కింగ్ జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఉచిత దంత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామకృష్ణంరాజు విజ్ఞప్తి చేశారు.

మహిళలపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై కేసు

టి.నర్సాపురం : సరిహద్దు తగాదాల విషయంలో మహిళలపై దౌర్జన్యం చేసిన వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కె.నాగేంద్రప్రసాద్ విలేకరులకు తెలిపారు. టి.నర్సాపురం గ్రామానికి చెందిన కొక్కిరిగడ్డ దీప్తి తన ఇంటి కంచె సరిచేస్తుండగా సరిహద్దు దారుడైన చిన్నం ఏసేబు ఇంటి వైపుకు కంచె రావడంతో గొడవ పడ్డారు. దీప్తి ఇంటిలోకి యేసేబు వచ్చి ఆమె తల్లిని నెట్టివేశాడు. అనంతరం దీప్తిపై కత్తి విసరగా అది గురి తప్పి ఆమె పెంపుడు కుక్కకు గాయమైంది. దీప్తి ఇచ్చిన ఫిర్యాదుతో ఏసేబుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేరము–శిక్ష



డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే ఐదు రోజులు జైలు శిక్ష

కె. నాగేశ్వరరావు, ఏఎస్‌ఐ, కొయ్యలగూడెం

డ్రంకెన్ డ్రైవ్‌లో దొరికితే ఐదు రోజులు జైలు శిక్ష, రూ.2 వేలు జరిమానా కోర్టు విధిస్తుంది. మద్యం సేవించి వాహనాలు నడపకూడదు. ఈ కేసుల్లో పట్టుబడిన వారిలో యువకులే ఎక్కువగా ఉంటున్నారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారే ఎక్కువ. హెల్మెట్ లేకుండా వాహనం నడుపడం నేరం. పట్టుబడితే రూ.200 జరిమానా విధిస్తాం.

● కొయ్యలగూడెం

మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్టు

టి.నర్సాపురం : మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కేసులో వ్యక్తిని శనివారం అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ కె.నాగేంద్రప్రసాద్ విలేకరులకు తెలిపారు. తూర్పుగూడెంకు చెందిన గెద్దల శ్రీను ఈనెల 10వ తేదీన అదే గ్రామానికి చెందిన మహిళపై అసభ్యంగా ప్రవర్తించాడు. ఆమె ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్.ఐ కేసు నమోదు చేశారు. ఈ సంఘటనలో నిందితుడు గెద్దల శ్రీనును శనివారం ఉదయం అరెస్టు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు.

కాసు బంగారం విరాళం

కొయ్యలగూడెం : కొయ్యలగూడెం కనక దుర్గమ్మ అమ్మవారికి బంగారు కిరీటం చేయిస్తున్నామని ఆలయ కమిటీ అధ్యక్షుడు మంతెన సోమరాజు తెలిపారు. కిరీటానికి తన వంతు సాయంగా కొయ్యలగూడెంకు చెందిన గన్నమని బాపిరాజు దంపతులు కాసు బంగారాన్ని శనివారం ఆలయ కమిటీ ఛైర్మన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ అమ్మవారికి కిరీటం చేయించడానికి సంకల్పించామని దాతల సహకారించాలని కోరారు. అమ్మవారికి 40 కాసులతో కిరీటం చేయిస్తామన్నారు. కిరీటానికి దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చిట్రాజు, తదితరులు పాల్గొన్నారు.

మలాథియాన్ స్ప్రేయింగ్

బుట్టాయగూడెం : గిరిజన గ్రామాలైన లంకపాకల, రాచూరు, కాపవరం గ్రామాల్లో మలేరియా జ్వరాలు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా మలాథియాన్ మందును శనివారంస్ప్రేయింగ్ చేయించామని ఇన్‌చార్జి డీఎంవో డాక్టర్ వంశీలాల్‌రాథోడ్ తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా దోమల మందును ఇళ్ల లోపల స్ప్రేయింగ్ చేయించుకోవాలని అన్నారు.

సాగునీటి కష్టాలు తీర్చండి

అధికారులకు రైతుల మొర


పోలవరం : కొత్తూరు చెరువు ఆయకట్టులో సాగు నీరు లేక నాట్లు వేసుకోలేకపోతున్నామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదావరి నుంచి కృష్ణా డెల్టా వరకు గోదావరి నీరు వెళ్తున్నా పోలవరంలో పంటలకు మాత్రం సాగు నీరు అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలవరం మండలానికి ప్రధాన నీటి వనరైన కొత్తూరు చెరువులోకి సాగు నీరు రాకపోవడంతో దాని ఆయకట్టు పరిధిలో ఉన్న పొలాల్లో రైతులు వరినాట్లు వేయలేదు. ఇటీవల కుడి కాలువ నుంచి 4 మోటార్లు ఏర్పాటు చేసి గోదావరి నీటిని కొత్తూరు చెరువులోకి తోడే విధంగా మైనర్ ఇరిగేషన్ అధికారులు మోటార్లు ఏర్పాటు చేశారు. అయితే నాలుగు రోజుల తర్వాత మోటార్లను నిలిపివేశారు. దాంతో చెరువులోకి నీరు రాక, మరో పక్క వర్షాలు కురవక చెరువు ఆయకట్టు కింద ఉన్న భూములకు సాగు నీరు అందడం లేదు. చెరువు ఆయకట్టులో 1500 ఎకరాల్లో నాట్లు వేయలేదని రైతులు కొణతాల ప్రసాద్ ఆధ్వర్యంలో మోటార్ల వద్దకు వెళ్లారు. అక్కడ ఎవరు లేకపోవడంతో మోటార్లు నిలిపివేసి ఉన్నాయి. రైతులు అనిశెట్టి శ్రీనివాస్, వీరబాబు తదితరులు మాట్లాడుతూ తక్షణమే అధికారులు స్పందించి మోటార్ల ద్వారా సాగు నీరు కొత్తూరు చెరువులోకి మరలించాలని అన్నారు. ఇప్పటికే నాట్లు వేయడం ఆలస్యమైందని, ఉన్న మోటార్లకు మరో రెండు మోటార్లు అదనంగా చేర్చి సాగు నీరు అందించాలని రైతులు కోరుతున్నారు.



మోటార్లను పరిశీలిస్తున్న రైతులు

సెలవు దినాల్లోనూ ఉపాధి పనులే

జీలుగుమిల్లి : శనివారం నుంచి మంగళవారం వరకు జిల్లాలో పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవులు రావటంతో సిబ్బంది లేక వెలవెలబోతున్నాయి. ఉద్యోగులంతా బంధుమిత్రులు గడుపుతున్నారు. కొంతమంది దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న పనులపై దృష్టి పెట్టారు. ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు జరగటంతో పలువురు ఉపాధ్యాయులు ఇంటి పనులు చక్కబెట్టుకుంటున్నారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేసే సిబ్బందికి మాత్రం తమకు పని వత్తిడి తగ్గటం లేదని వాపోతున్నారు. శనివారం కూడా జీలుగుమిల్లి ఎన్‌ఆర్‌ఈజీఎస్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లు విధులు నిర్వహించారు. వీరికి సాంకేతిక, క్షేత్రసహాయకులు (టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్‌లు) దక్కరుండి సహకారం అందిస్తున్నారు. కూలీల డేటా ఎంట్రీ, బ్యాంకు ఎకౌంట్, ఆధార్ అనుసందానం, ఎంబుక్‌ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.



ఉపాధిహామీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు మున్నీర్

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

కొయ్యలగూడెం : ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎండీ మున్నీర్ విమర్శించారు. కొయ్యలగూడెంలో శనివారం నిర్వహించిన సీపీఐ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరలేదని అన్నారు. స్విస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనం నేటికీ బయటకు రాలేదని అన్నారు. కౌలు రైతులకు రుణాలు ఇప్పిస్తామని అధి కారులు కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప రుణాలు మంజూరు చేయడం లేదన్నారు. కౌలు రైతుల రుణాల కోసం ఈనెల 17వ తేదీన ఏలూరులో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నా ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జమ్మి శ్రీనివాస్, దుగ్గిరాల నారాయణరావు, పి.ఆంజనేయరాజు, వై.గాంధీ, జక్కు వీరాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా పేదల పాలిట వరం

టి.నర్సాపురం : చంద్రన్న బీమా పథకం పేదల పాలిట వరమని టి.నర్సాపురం సర్పంచ్ జోనుబోయిన సోంబాబు అన్నారు. మెట్టగూడెం గ్రామానికి చెందిన బళ్ల నాగబాబు ఇటీవల మృతి చెందడంతో ఆయన భార్య గాయత్రికి రూ.5వేలు చంద్రన్న బీమాను చెక్కును సర్పంచ్ సోంబాబు శనివారం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, వాటిని అందరూ సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.గాయత్రికి చంద్రన్న బీమా కింద రావాల్సిన రూ.25 వేలు త్వరగా అందించడానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పెద్దిన సత్యనారాయణ, పండూరి పోతురాజు, వెంకటేశ్వరరావు, బాలిన వెంకటేశ్వరరావు, సీహెచ్ లక్ష్మి, బీమా మిత్ర సుజాత తదితరులు పాల్గొన్నారు.



చెక్కును అందజేస్తున్న సర్పంచ్ సోంబాబు



సదస్సులో మాట్లాడుతున్న డీఎస్పీ రవికుమార్

కష్టపడితేనే ఫలితం దక్కుతుంది

బుట్టాయగూడెం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో అవకాశాలు అంత సులువుగా దొరకవని, వాటిని అందిపుచ్చుకోవాలంటే బాగా కష్టపడాలని పోలవరం డీఎస్పీ రవికుమార్ అన్నారు. బుట్టాయగూడెంలో శనివారం పోలీస్ యువ చైతన్య సదస్సు, ఉద్యోగ విజయ సాధన అవగాహన శిబిరంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎవరైతే నిరంతరం శ్రమిస్తారో వారినే ఉపాధి అవకాశాలు వరిస్తాయని, యువతీ, యువకులు చాలా మంది సమయాన్ని వృథా చేసుకుంటూ చివరకు నిరుద్యోగుల మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రణాళికలు లేని చదువులు నిష్ప్రయోజమని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలన్నారు. అవ కాశాలు లేవనడం సరికాదని, నోటిఫికేషన్లను చూసి యువత నిరుత్సాహానికి గురవుతామని, అక్కడే మన ఓటమికి పునాది పడుతుందని అన్నారు. పుట్టుకతో ఎవరూ మేధావులు కారని, మేధావులుగా మనమే తయారు కావాలని అన్నారు. కార్యక్రమానికి ఎస్సై జి.కాళిచరణ్ అధ్యక్షత వహించగా సీఐ కె.బాల రాజు, విద్యారోహిణి ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ, వసుధా ఫౌండేషన్ కాళి రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు అందుతున్నాయా

బుట్టాయగూడెం : అటవీ ప్రాంతంలోని రేపల్లె, రేగులపాడు, లంకపాకల కొండరెడ్డి గ్రామాల్లో శనివారం ట్రైనీ కలెక్టర్ చేతన్ పర్యటించి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు కురుస్తున్నందున ద్విచక్రవాహనంపై ఆయన గ్రామాలను సందర్శించారు. రేపల్లె-రేగులపాడు కొండరెడ్లతో మాట్లాడి ఆహారపు అలవాట్లు, జీవన విధానం, పంటల సాగు, వ్యవసాయం, ఏఏ పంటలను పం డిస్తారు, విద్య, వైద్యం, ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతు న్నాయా..? లేదా.? అని అడిగి తెలుసుకున్నారు. కొండపోడు భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్నామని, కంది, జొన్న, సోళ్ల పంటలను సాగు చేస్తామని, కొండలపై జీడి తోటలను సాగు చేసి ఫల సాయంతో జీవనం సాగిస్తున్నామని కొండరెడ్లు ఆయన దృష్టిని తెచ్చారు. సంవత్సరంలో నాలుగు నెలలు మాత్రమే వెదురు నరుకు పనులు ఉంటాయని, తర్వాత కాలంలో అటవీ ఫల సాయంపైనే ఆధారపడతామని అన్నారు. అంగనవాడీ కేంద్రాల పని తీరును ట్రైనీ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మారుమూల ప్రాంతంలో ఉన్న కేంద్రాల్లో పౌష్ఠికాహారం ప్రతీ రోజు ఇస్తున్నారా..? లేదా..? ఎలా ఇస్తున్నారు, పాలు, గుడ్లు ఎక్కడి నుంచి తెచ్చి ఇస్తారు తదితర అంశా లను అడుగగా బాగానే అందుతున్నాయని కొండరెడ్లు తెలిపారు. వాహనంపై ఇతర గ్రామాల నుంచి పాలను తెచ్చి ఇస్తామని టీచర్ తెలపగా రెడ్లు వాస్తవమేనని అన్నారు. వైద్యం విషయాన్ని ప్రస్తావించగా ఏఎన్‌ఎం గ్రామాలకు వస్తుందని, మందులు ఇచ్చి వెళు తుందని కొండరెడ్లు తెలిపారు. వర్షాకాలంలో అత్యవసర సమయాల్లో వైద్యం ఎలా అందుతుందని, మందులు ఎలా వస్తాయని ట్రైనీ కలెక్టర్ కొండరెడ్లను అడిగారు. గతంలో రెండు, మూడు రోజు లకు సరిపడ మందులను గ్రామంలో ఉంచేవారని, ప్రస్తుతం అలా చేయడం లేదని అన్నారు. ఏఎన్‌ఎం గ్రామానికి వస్తేనే మందులు ఇస్తారని తెలిపారు. కొండరెడ్లు సాగు చేస్తున్న కొండపోడు భూములను, గ్రామంలోని చేతి పంపుల పనితీరును, ఆహారపు అలవాట్లను ట్రైనీ కలెక్టర్ చేతన్ పరిశీలించారు. ఆయన వెంట వెలుగు ఏపీఎం ఎ.రామారావు, అలివేరు సర్పంచ్ కె.గోవిందరాజు ఉన్నారు.



గిరిజనులతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ చేతన్



నేరము శిక్ష



మహిళలను గౌరవించాలి

గుబ్బల శ్రీనివాస్, ఎస్ఐ, ఇరగవరం

"హిందూ సంప్రదాయం ప్రకారం మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే 294 సెక్షన్ కింద కేసు నమోదు చేస్తాం. బహిరంగ ప్రదేశాల్లో అశ్లీలంగా డ్యాన్సులు చేసినా..వ్యభిచరించినా ఈ కేసు నమోదు చేస్తాం. అయితే ప్రస్తుతం ఈ సెక్షన్ కేసులు తగ్గుముఖం పట్టాయి. అంతే కాకుండా వరకట్న వేధింపుల కేసులో భర్తతో పాటు అత్తమామలు, ఆడపడుచు అందరిని అదుపులోకి తీసుకుని నాన్ బెయిల్ బుల్ కేసులు పెట్టేవాళ్లం. ప్రస్తుతం అందులో కొద్దిగా మార్పులు చేశారు."

● ఇరగవరం

ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం

తణుకు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ శనివారం ఎన్నికల ప్రచారం చేశారు.ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధే పార్టీ విజయానికి దోహద పడుతుందని తెలిపారు.తణుకు నుంచి పలువురుకార్యకర్తలు ఎమ్మెల్యే వెంట ఉన్నారు.పార్టీ ఆదేశాల మేరకు బ్రహ్మానంద రెడ్డి విజయానికి విస్తృత ప్రచారం చేస్తున్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తణుకు	:	9985411556
తణుకు టౌన్	:	9652889592
తణుకు అర్బన్	:	9966228918
అత్తిలి	:	9848964821
ఇరగవరం	:	9652889592

సినిమా గైడ్

తణుకు :	
లక్ష్మి	జయ జానకి నాయక
మినీ లక్ష్మి	లై
నరేంద్ర	మరకతమణి
మినీ నరేంద్ర	నేనే రాజు..నేనే మంత్రి
శ్రీచిత్ర	గౌతమ్ నంద
వెంకటేశ్వర	జయ జానకి నాయక
ప్రత్యూష	దర్శకుడు
ప్రత్యూష మినీ	ఫిదా
అత్తిలి :	
వెంకట్రామ	శమంతకమణి
కనకదుర్గ	నిన్ను కోరి

ఆ జంక్షన్ అంటే ఒకటే టెన్షన్.. టెన్షన్.. అంతా ఖాళీగా ఉన్నట్టే కనిపిస్తోంది.. అయితే ఆదమరుపుగా వెళ్లామా ప్రమాదం జరగడం ఖాయం.. ఎందుకంటే వచ్చే బస్సు.. వెళ్లే బస్సు.. వచ్చే వాహనాలు.. వెళ్లే వాహనాలు.. దీంతో ఆ జంక్షన్‌కు రావాలంటేనే వాహనదారులు భయపడిపోతున్నారు. ఇంతకీ ఎక్కడదంటారా.. అదే పైడిపర్రు జంక్షన్.. కనీసం ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో వాహనదారులు ఇష్టం వచ్చినట్టు వచ్చి ప్రమాదాలకు కారణమవుతున్నారు.



పైడిపర్రు జంక్షన్

జంక్షన్.. టెన్షన్!

తణుకు : ఆర్‌వోబీ ఇరువైపులా ఉన్న జంక్షన్లు ప్రమాదాలకు నిలయంగా మారాయి. పట్టణంలో నుంచి వెళ్లే వాహనాలకు, పట్టణంలోకి వచ్చే వాహనాలకు ప్రధానంగా ఆర్‌వోబీ మధ్యలో ఇరువైపులా వారధిగా ఉంది. అయితే ఇరువైపులా కూడా వాహన నియంత్రణకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతీ రోజూ వందలాది వాహనాలు వివిధ గ్రామాల నుంచి పట్టణంలోకి వస్తుంటాయి. అదే విధంగా పట్టణంలో నుంచి ఇతర గ్రామాలకు వెళుతుంటాయి. ముఖ్యంగా రైల్వేస్టేషన్, బస్ స్టేషన్‌కు వెళ్లాలంటే ఇరువైపులా కూడా ఆర్‌వోబి మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. దీంతోనే సమస్యలు ఏర్పడుతున్నాయి.

అటూ..ఇటూ హడావుడి..

గ్రామాల నుంచి వచ్చే వాహనదారులు పట్టణంలోకి ప్రవేశించగానే సజ్జాపురం వైపు వెళ్లాలన్నా.. రైల్వే స్టేషన్‌కు వెళ్లాలన్నా ఓవర్‌బ్రిడ్జి చివరి భాగంలో మలుపు తిరగాల్సి ఉంటుంది. ఇదే సమయంలో పట్టణం నుంచి వంతెన మీదుగా గ్రామాలకు వెళ్లాల్సిన వారు వంతెన మీదుగా వెళ్లడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇరువైపులా వాహనాలు వేగంగా రావడం జరుగుతుంది. మూడు వైపులా వాహనాలు రావడం ఎవరు ఎటువైపు వెళుతున్నారో తెలియకుండా ఉండడం వల్ల కూడా ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. ప్రతీ రోజూ ఏదో ఒక సందర్భంలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అయితే ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడం వల్ల ఊపిరి పీల్చుకుంటున్నారు. ఆర్‌వోబి చివర పైడిపర్రు జంక్షన్‌లోకూడా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ముఖ్యంగా ఆర్‌టీసీ బస్సులు జంక్షన్‌లో ఐలాండ్ చుట్టు తిరుగుతూ బస్టాండ్‌లోకి వెళ్లాలి. అదేవిధంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులుకూడా అదేవిధంగా వెళ్లడం వల్ల వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మూడు రోడ్ల జంక్షన్ కావడం వల్ల పైడిపర్రు, బస్టాండ్, తేతలి వైపు వెళ్లే వారికి కూడా ఇబ్బందులు తప్పడం లేదు.ఇరువైపులా కూడా ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడంతో ప్రమాదాల జంక్షన్‌గా మారింది.

ప్రమాదాల జంక్షన్ పైడిపర్రు

పెరుగుతున్న ట్రాఫిక్

ముంచుతున్న మూడు జంక్షన్ల కూడలి

ట్రాఫిక్ సిగ్నల్స్ లేక ప్రమాదాలు

అయినా పట్టించుకోని అధికారులు

జంక్షన్‌కు రావాలంటేనే భయమేస్తోంది : నాగేశ్వరరావు, పైడిపర్రు

నిత్యం ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీ కావడం తో ఈ జంక్షన్ మీదుగా వెళ్లడానికి చాలా భయంగా ఉంటుంది. వాహనాలు ఎటువైపు వస్తున్నాయో ఎటు వైపు వెళుతున్నాయో అర్థం కావడం లేదు.ఈ జంక్షన్ దాటి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంటుంది.

సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి : కె.మధు, తేతలి

తేతలి రోడ్డు నుంచి బ్రిడ్జిపైకి రావాలంటే భయం భయంగా ఉంటుంది. వాహనాలు ఎలా వెళుతున్నాయో అర్థం కాకుండా ఉంది. ఇక్కడ ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదానికి గురికాక తప్పదు.ఎవరికి ఇష్టం వచ్చినట్టు వారు వస్తుంటారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి.



విరాళం అందజేస్తున్న సీపీఐ నాయకుడు సత్యనారాయణ

ప్రజా సమస్యలపై పోరాటం ఆగదు

సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు

తణుకు : రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి రాబోయే రోజు ల్లో మరింత ఉద్య మాలను నిర్మించాల్సిన కర్తవ్యం కమ్యూనిస్టు పార్టీపై ఉందని సీపీఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు అన్నారు.సీపీఐ విరాళాల సేకరణ కార్య క్రమాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడారు. సమస్య లపై అలుపెరగని పోరాటం చేస్తు న్నామన్నారు. వంక సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో మిగులు భూము లను పేదలకు పంపిణీ చేయాలన్నారు.మాజీ ఎమ్మెల్యే వంక సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా గౌరవా ధ్యక్షుడు వంక నాగమణి దంపతులు పార్టీకి పది వేల రూపాయలు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కోరాడ సుధీర్‌బాబు, నాయకులు గుబ్బల వెంకటేశ్వరరావు,బొద్దాని మురళీకృష్ణ, పెన్మెత్స రవితేజ వర్మ, నమ్మిరాజు, విడదాసి అశోక్,అరవింద్ పాల్గొన్నారు.

వాసవీ మాతకు శ్రావణ మాస సారె

తణుకు: పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరికి శ్రీ వాసవీ ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శ్రావణ మాసం సారె సమర్పించారు.మహిళలు సారెతో మేళ తాళాల మధ్య ఊరేగింపుగా బయలుదేరి కన్యకాపరమేశ్వరి ప్రార్థనా మందిరంలో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. మహిళా సంఘం అధ్యక్షురాలు తుమ్మలపల్లి పద్మిని, సెక్ర టరీ చీమకుర్తిచంద్రకళ, కోశాధికారి శేషకుమారి,ఆలయ అధ్యక్షుడు గమిని రాజ తదితరులు పాల్గొన్నారు.



సారె తీసుకెళుతున్న ఆర్య వైశ్య మహిళలు

అటూ..ఇటూ

ఉల్లి ఘాటు..



ఏలూరు టూటౌన్ : వంటింట్లో ఉల్లి ఉండాలంటే జేబుకు చిల్లు పడుతుంది. 15 రోజుల క్రితం వరకు 10, 12 రూపాయలున్న ఉల్లిపాయలు దాదాపు 40 రూపాయలకు చేరింది. రైతు బజార్‌లో రూ.30 ధర పలుకుతుండగా బహిరంగ మార్కెట్‌లో రూ.35 నుంచి రూ. 40 వరకు విక్రయిస్తున్నారు. 15 రోజుల నుంచి ప్రతీరోజూ ఎంతో కొంత ధర పెరుగుతూనే ఉంది. ఎందుకు పెరుగుతుందో ప్రజలకు అర్థంకావడంలేదు. ఉల్లిపాయలు ఎక్కువగా ఉత్పత్తి చేసే పశ్చిమబెంగాల్, మహారాష్ట్రతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉత్పత్తి తగ్గిందని, కోల్‌కతాలో డిమాండ్ పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు.హోల్‌సేల్ వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి ఉన్న ఉల్లిపాయలన్నింటిని గోడౌన్లలో దాచి ధర పెంచుతున్నారని కొందరు చెబుతున్నారు. అధిక లాభాలు దండుకోవడానికి ఏటా ఇలాగే చేస్తారని వినియోగదారులు మండిపడుతున్నారు. రెండు నెలల క్రితమే ఉల్లిపాయలన్నింటిని గొడౌన్లకు వ్యాపారులు తరలించినట్టు తెలుస్తుంది. అధికారులు తగిన చర్యలు చేపట్టి ఉల్లి ధరలు తగ్గే విధంగా కృషి చేయాలని కోరుతున్నారు. నిత్యావసర వస్తువులు పెరగకుండా ధరల నియంత్రణకు చట్టం తేవాలని అభిప్రాయపడుతున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ వెంకటేశ్వరరావు

తల్లిపాలు శ్రేయస్కరం

యర్రాయిచెరువు (ఇరగవరం) : పుట్టిన బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని యర్రాయిచెరువు సర్పంచ్ జుత్తిగ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం యర్రాయిచెరువు గ్రామంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమంలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా కార్యకర్తలు, బాలింతలు పాల్గొన్నారు.

రహదారి అధ్వానం

ఆరవల్లి - దంతిపల్లి వాసులకు తప్పని ఇబ్బందులు
పట్టించుకోని ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు

అత్తిలి : ఆరవల్లి నుంచి దంతిపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో పెద్దపెద్ద గోతులు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఈ రహదారి మీదుగా విద్యార్థులు, వ్యాపారస్థులు నిత్యం వెళుతుంటారు. రోడ్డు అధ్వానంగా మారడంతో రాత్రి సమయంలో గోతుల్లో పడి అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. వర్షం వస్తే గోతుల్లో నీరు నిల్వ ఉండిపోవడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారు. గోతులు ఏర్పడినప్పటికీ ఆర్‌అండ్‌బీ శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి గోతులు పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామస్థులు కోరుతున్నారు.


ఆరవల్లి - దంతిపల్లి మధ్య రహదారిపై ఏర్పడిన గోతులు


కంటి వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యుడు

110 మందికి నేత్ర వైద్య పరీక్షలు

అత్తిలి : వరిఘేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 110 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. శనివారం తణుకు మైత్రి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిట్టూరి రాజమ్మ మల్టీ సర్వీస్ సెంటర్, లయన్స్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు కొత్త ఆదిశేషావతారం, వైస్ ప్రెసిడెంట్ గుణ్ణం సుధాకర్ అధ్యక్షతన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పరీక్షల అనంతరం 14 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. 8 మంది శుక్లాలు ఉన్న వారిని తణుకు లయన్స్ హాస్పిటల్‌కు తరలించి వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామని క్లబ్ అధ్యక్షుడు సతీష్‌బాబు తెలిపారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ గుణ్ణం వీర వెంకటసత్యనారాయణ, సర్పంచ్ అడ్డాల వెంకట రెడ్డినాయుడు, బోడపాటి శ్రీనివాస్, హెచ్‌ఎం శివ ప్రసాదరాజు పాల్గొన్నారు.

శ్రీవారి ఆలయంలో పూజలు

అత్తిలి : ఈడూరు వరాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు వాడపల్లి శేఖరాచార్యుల ఆధ్వర్యంలో పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని అనంతరం అన్నసమారాధనలో పాల్గొన్నారు.


ఇరగవరంలో మొక్కలు నాటుతున్న ఎంపీడీవో విజయలక్ష్మి తదితరులు


ఆరవల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ కేతా సత్యనారాయణ

ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

ఎంపీడీవో విజయలక్ష్మి

ఇరగవరం : ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎంపీడీవో వానపల్లి విజయలక్ష్మి అన్నారు. శనివారం ఇరగవరంలో వనం-మనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మొక్కలు నాటి అనంతరం మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటడం వల్ల బావితరాలకు ఒక వారసత్వ సంపదగా మొక్కలను నాటాలన్నారు. ఐకేపీల ఆధ్వర్యంలో రెవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించే బాధ్యతలను కూడా తీసుకోవాలన్నారు. సర్పంచ్ తానేటి దాసు, వేంద్ర నాగ రాజేశ్వరరావు, గంధం బాబ్జి, సెక్రటరీ ఎం. వెంకటేష్, మహిళా మండలి అధ్యక్షురాలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

అత్తిలి మండలంలో...

అత్తిలి : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదపడతాయని ఎంపీపీ కేతా సత్యనారాయణ అన్నారు. శనివారం ఆరవల్లి, దంతిపల్లి గ్రామాల్లో డీఆర్‌డీఏ వెలుగు ఆధ్వర్యంలో రెవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని ప్రధాన రోడ్డు వెంబడి 900 మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ వెలగల ప్రసాదరెడ్డి, దంతిపల్లి సర్పంచ్ శీలబోయిన వెంకటపార్వతి, ఏపీఎంవో ఎ. మురళి, వెలుగు సీసీ వి. రామచంద్రరావు, కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు కొవ్వూరు కృష్ణారెడ్డి, శివారెడ్డి, సుబ్బిరెడ్డి, పండు, ఈవోపీఆర్‌డీ ముత్యం వీరాస్వామి నాయుడు పాల్గొన్నారు.

ముగ్గురు జూదరుల అరెస్టు

ఇరగవరం: కె. ఇల్లిందలపర్రు గ్రామంలో పేకాట ఆడుతున్న ముగ్గురిని అరెస్టు చేసినట్టు ఇరగవరం ఎస్‌ఐ గుబ్బల శ్రీనివాసరావు తెలిపారు. శనివారం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న సమాచారం అందడంతో దాడి చేశామన్నారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.1680, మూడు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచినట్టు తెలిపారు.



కంతేరులో అవగాహన ర్యాలీ

బహిరంగ మల విసర్జన చేయకూడదు

కంతేరు(ఇరగవరం) : గ్రామంలో బహిరంగ మలవిసర్జన చేయకూడదని సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి అన్నారు. శనివారం కంతేరు గ్రామంలో బహిరంగ మలవిసర్జన నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతీ ఒక్కరికి కూడా వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మించింది. అయితే కొంతమంది మరుగుదొడ్డి ఉన్నవారు వినియోగించుకోవడం లేదన్నారు. బహిరంగ మల విసర్జన వల్ల ప్రజలు అనేక రకాల వ్యాధుల బారిన పడతారన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. కార్యక్రమంలో నాయకులు గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీగణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ

తణుకు : తేతలి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం 13వ వార్డు లలితా నగర్‌లో పుంత సెంటర్‌లో నిర్మించిన ఆలయంలో వేద పండితులు పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోట నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి పనికి ముందుగా కొలిచే వినాయకుడు ఆలయం నిర్మించినందుకు సంతోషంగా ఉందన్నారు. సొంత నిధులు రూ. 6 లక్షలతో ఆలయం నిర్మించి విగ్రహ ప్రతిష్ఠ చేశామన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్థులు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వార్డు సభ్యులు గుత్తుల నాగ వెంకటసత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు, ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న సర్పంచ్ నాగేశ్వరరావు, ప్రముఖులు

శాంతి భద్రతలకు సహకరించాలి

కె. ఇల్లిందలపర్రు (ఇరగవరం) : గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొల్పడానికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని ఇరగవరం ఎస్‌ఐ గుబ్బల శ్రీనివాసరావు అన్నారు. శనివారం కె. ఇల్లిందలపర్రు గ్రామంలో శాంతి భద్రతలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తరచూ తగాదాలు పడడం, అనంతరం సెటిల్మెంట్ చేసుకోవడం పరిపాటిగా మారిందన్నారు. అటువంటి తగాదాలు లేకుండా ప్రతీ ఒక్కరూ సోదర భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డి కృష్ణారావు, వంక సోమసూర్యచంద్రరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన పర్చాలి

అత్తిలి: సీజనల్ వ్యాధులు పట్ల హెచ్‌ఎంలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంఈవో సబ్బితి నర్సింహమూర్తి అన్నారు. శనివారం అత్తిలి మండల పరిషత్ విద్యావనరుల కేంద్రంలో హెచ్‌ఎంతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బదిలీ అయిన ఉపాధ్యాయులకు ఆర్డర్ కాపీలను అందజేశారు. మండలంలో గల ఐదు కాంప్లెక్స్‌లకు జాయింట్ సెక్రటరీలుగా హెచ్‌ఎంలను ఎన్నుకున్నారు. అత్తిలి కాంప్లెక్స్‌కు ఎన్. ఆనందకుమార్, మంచిలి కాంప్లెక్స్‌కు జి. సుధాకర్, ఆరవల్లి కాంప్లెక్స్‌కు ఎ. అప్పలరాజు, కొమ్మర కాంప్లెక్స్‌కు ఆర్. శేఖర్‌బాబు, బల్లిపాడుకు పి. గోపాలకృష్ణప్రసాద్‌ను ఎన్నుకున్నామనారు.



నేరము-శిక్ష



చందాలకు వాహనదారులను ఇబ్బంది పెడితే న్యూసెన్స్ కేసు

వి.సుబ్రహ్మణ్యం, ఎస్ఐ,పెంటపాడు

'గ్రామాలలో పండుగల చందాలలో ప్రజలను ఇబ్బంది పెట్టవద్దు. వారి వద్ద నుంచి మర్యాదపూర్వకంగా చందాలు అడిగి తీసుకోవాలి. కొంత మంది వాహనాలకు అడ్డంగా వెళ్ళి చందాలు అడుగుతున్నట్టు తెలిసింది. ఇలా చేయడం వల్ల యాక్సిడెంట్‌లు జరిగే ప్రమాదం ఉంది. వాహనదారులను ఇబ్బంది పెట్టి చందాలు వసూలు చేస్తే న్యూసెన్స్ కేసులు నమోదు చేస్తాం. ఇంటి కి తాళం పెట్టి పొరుగు ఊర్లకు వెళ్ళేవారు తప్పనిసరిగా వారి ఇంటి పక్కవారికి , పోలీసులకు సమాచారం అందజేయాలి.'

● పెంటపాడు

రైల్వే సమాచారం

రాజమండ్రి వైపు వెళ్ళే రైళ్ళ వివరాలు

నెంబర్	రైలు పేరు	ఎక్కడ వరకు	సమయం
12728	గోదావరి ఎక్స్	విశాఖ	00.42
12784	ఏసీ ఎక్స్	విశాఖ(7)	01.20
12740	గరీబ్‌రథ్	విశాఖ	03.15
18048	అమరావతి	హౌరా(1,3,5,6)	04.19
12738	గౌతమి	కాకినాడ	04.40
17487	తిరుమల	విశాఖ	05.00
18510	ఎక్స్‌ప్రెస్	విశాఖ(4,5,1)	05.15
12829	సూపర్ ఎక్స్	భువనేశ్వర్ (6)	05.35
22802	వీక్లీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(7)	06.30
67300	ప్యాసింజర్	రాజమండ్రి	07.00
12718	రత్నాచల్	విశాఖ	07.24
12840	మెయిల్	హౌరా	08.00
18464	ప్రశాంతి	భువనేశ్వర్	08.15
12862	లింక్	విశాఖ	08.25
13352	బొకారో	దన్‌బాద్/టాటానగర్	08.50
18190	లింక్	టాటానగర్ లింక్	08.50
18502	గాంధీధామ్	విశాఖ (2)	09.00
57225	ప్యాసింజర్	విశాఖ	10.54
12864	సూపర్‌ఫాస్ట్	హౌరా	11.01
17239	సింహాద్రి	విశాఖ	11.17
12804	స్వర్ణజయంతి	విశాఖ (1,4)	12.40
22416	ఏపీ ఎక్స్‌ప్రెస్	విశాఖ(2,4,6)	14.14
12806	జన్మభూమి	విశాఖ	15.00
57257	ప్యాసింజర్	కాకినాడపోర్టు	15.30
11019	కోణార్క్	భువనేశ్వర్	15.40
12842	కోరమండల్	హౌరా	16.40
17205	ఎక్స్‌ప్రెస్	కాకినాడ(1,3,5)	16.00
18646	ఈస్ట్‌కోస్ట్	హౌరా	18.16
57231	ప్యాసింజర్	కాకినాడ పోర్టు	19.25
67261	ప్యాసింజర్	రాజమండ్రి	20.45
12704	ఫలక్‌నుమా	హౌరా	23.01
57271	ప్యాసింజర్	రాయగడ	23.21

● బ్రాకెట్లలో ఉన్న సంఖ్యలకు సంబంధించి 1- సోమవారం, 2- మంగళవారం అలా.. 7- ఆదివారం అని చదువుకోవాలి

- తాడేపల్లిగూడెం టౌన్

25 ఏళ్లుగా.. డ్రెయినేజీ ఊసేలేదు

అడ్డాలవారి వీధిలో సమస్యల తిష్ట

పారిశుధ్య కార్మికులు రారు...మంచినీరు రాదు



కచ్చాడ్రైనేజ్ లేకపోవడంతో మురుగు నిలిచిపోయిన దృశ్యం

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలోని 28వార్డులోని కడకట్ల అడ్డాలవారి వీధిలో సమస్యలు తిష్టవేశాయి. స్థానికులకు కనీసం మంచినీరు, పారిశుధ్యం, డ్రెయినేజీ సౌకర్యం కూడా లేదు. చిన్నపాటి వర్షం వస్తే మురుగు పారక డ్రెయినేజీ నీళ్లు ఇళ్లలోకి పొంగి పొర్లుతున్నాయి. ఈ వీధికి సుమారు 25 సంవత్సరాలుగా డ్రెయినేజీ లేదు. పందులు విచ్చలవిడిగా మురుగు చేరిన ప్రాంతంలో తిష్టవేసి పరిసరాలను దుర్గంధంగా మారుస్తున్నాయి. డ్రెయినేజీ విషయంలో ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన, స్థానిక ప్రజాప్రతినిధి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కనీసం పారిశుధ్యం కార్మికులు చెత్తతీసుకెళ్లేందుకు కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచినీటి కుళాయిలు కూడా సరిగా రావు. మంచినీళ్ల పట్టుకోవాలంటే తెల్లవారుజామున 3గంటలకు లేవాల్సిందే. ఉదయం పట్టుకోకుంటే సాయంత్రం ఇక ట్యాప్ రాదు. సీసీ డ్రెయినేజీ లేకపోయిన కనీసం కచ్చాడ్రెయిన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. గతంలో సీసీ డ్రెయిన్‌ను నిర్మిస్తామని మెటీరియల్ దింపారు. తరువాత సీసీ డ్రెయినేజీ కోసం పట్టుకుని పోయా రని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు.

పట్టించుకునే వారే లేరు..

ఎ.అన్నపూర్ణాదేవి, కాలనీ వాసి



25 సంవత్సరాలుగా ఇక్కడే ఉంటున్నాం. అప్పటి నుంచి డ్రెయినేజీ లేదు. చిన్న వర్షం కురిస్తే ఇళ్లలోకి మురుగు ఎగదన్నేస్తుంది. ఎవ్వరికి చెప్పిన పట్టించుకోవడం లేదు.

సొంతంగా ఏర్పాటు చేసుకున్నాం..

దాసరి లక్ష్మి, కాలనీ వాసి



ఎంతో కాలంగా డ్రెయినేజీ లేక ఇబ్బందులు పడ్డాం. మునిసిపాలిటీ పట్టించుకోకపోతే మేమే కొంత మేరకు డ్రెయినేజీను ఏర్పాటు చేసుకున్నాం. మురుగు దుర్గంధంగా ఉండటంతో డ్రెయినేజీపై నాపరాళ్లు వేసుకున్నాం. మునిసిపాలిటీ స్పందించాలి.

3 గంటలకు లేస్తేనే నీళ్లు

వై.ప్రమోద్, కాలనీ వాసి



తెల్లవారుజామున 3గంటలకు లేస్తేనే కుళాయి వాటర్ లభిస్తుంది. లేదంటే తాగేందుకు మంచినీరు ఉండదు. మునిసిపాలిటీ ట్యాంకర్ కూడా పంపడం లేదు. ట్యాంకర్ వచ్చిన మెయిన్ రోడ్డు వద్దకు రమ్మంటున్నారు.

సమస్య నా దృష్టికి రాలేదు

నిమ్మగడ్డ బాలాజీ, మునిసిపల్ కమిషనర్



అడ్డలవారి వీధిలోని సమస్య నా దృష్టికి రాలేదు. తక్షణమే ఆ వార్డులో డ్రెయినేజీ సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తాం. కనీసం కచ్చాడ్రెయినేజీలు తీయిస్తాం. మంచినీటి ఇబ్బందులపై కూడా చర్యలు తీసుకుంటాం.



గజ్జెపూజలో పాల్గొన్న చిన్నారులు

వేడుకగా గజ్జెపూజ

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెం హౌసింగ్‌బోర్డ్ కాలనీలో గజ్జపూజ వేడుక శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కోలాట గురువు లక్ష్మణ్ ఆద్వర్యంలో సుమారు 80 మంది చిన్నారులు నెల రోజులుగా కోలాటం నేర్చుకున్నారు. వారి గజ్జ కట్టే కార్యక్రమం శనివారం నిర్వహించారు. తాళ్ల కోలాటం, గోవింద కోలాటం, ఇలా పలురకాల భంగిమలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి నీలగిరి లక్ష్మి, సుశీల, జయ, ఎం.నాగేంద్ర కుమార్ ఆధ్వర్యం వహించారు.



చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యం

17న ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్ల వేడుకలు ప్రారంభం

తాడేపల్లిగూడెం అర్బన్ : ఏపీయూడబ్ల్యూజే 60 ఏళ్ల వేడుకలను విజయవంతం చేయాలని జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెస్‌క్లబ్ సమావేశం నిర్ణయించింది. ప్రథమ్ కంప్యూటర్ శిక్షణ కేంద్రంలో శనివారం ప్రెస్‌క్లబ్ సమావేశం అధ్యక్షుడు యడ్లపల్లి మురళీకృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మాజీ అధ్యక్షుడు దూసనపూడి సోమసుందర్ మాట్లాడుతూ 1957 ఆగస్టు 17న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ఆవిర్భవించిందన్నారు. గత 60 సంవత్సరాలుగా జర్నలిస్టుల హక్కుల కోసం, సంక్షేమకోసం భద్రత కోసం ఎన్నో పోరాటాలు సాగించిందని పేర్కొన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు మురళీకృష్ణ మాట్లాడుతూ ఆగస్టు 17వ తేదీన ఉదయం 8గంటలకు గాంధీ మండపం వద్ద ఏపీయూడబ్ల్యూజే 60వ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి యద్దనపూడి సుబ్బారావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తమ్మిశెట్టి రంగసురేష్, కోశాధికారి షేక్ ఖాదర్‌మోహిద్దీన్, ఉపాధ్యక్షులు ఆర్ నాగబుజ్జి. బీ భానుశ్రీనివాస్, సహాయ కార్యదర్శులు గిద్దా శ్రీనివాస్, ఆరేటి సతీష్, కార్యవర్గం సభ్యులు ఊసా దుర్గారావు, కర్రెడ్డి శ్రీనివాస్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

నేడు బీవీఆర్ కళాకేంద్రంలో పద్మశ్రీ రేలంగి జయంతి

తాడేపల్లిగూడెం అర్బన్ : తెలుగు చలన చిత్ర హాస్య నటుడు పద్మశ్రీ రేలంగి వెంకట్రామయ్య 107వ జయంతిని ఈనెల 13వ తేదీ సాయంత్రం 6గంటలకు తాడేపల్లిగూడెం లోని బీవీఆర్ కళాకేంద్రంలో నిర్వహించనున్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు ఆధ్వర్యంలో జయంతి ఉత్సవ నిర్వాహకులు ఏర్పాట్లు చేశా రు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, ధవళసత్యం కళామిత్ర మండలి నిర్వాహణ బాధ్యత వహిస్తుండగా పీఎంఆర్ ట్రస్ట్ సహకారం అందిస్తోంది. రేలంగి జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు పాఠశాలల్లో నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరయ్యే మంత్రి మాణిక్యాలరావు, ఎంపీ గోకరాజు గంగరాజు, మునిసిపల్ ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ చేతులు మీదుగా బహుమతులు ప్రదానం చేస్తారు. ప్రముఖ సినీ దర్శకుడు ధవళ సత్యం అధ్యక్షతన ఈ కార్యక్రమాలు జరుగును న్నాయి. దర్శకుడు రేలంగి నరసింహారావు, బీవీఆర్ కళాకేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకటరామారావు, ధవళ సత్యం మిత్రమండలి కార్యదర్శి కాళ్ల నారాయణరావు తదితరులు పాల్గొంటారు.

● అలరించిన కృష్ణాష్టమి వేడుకలు

తాడేపల్లిగూడెం : తాడేపల్లిగూడెం నారాయణ ఇంగ్లీషుమీడియం స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు శనివారం నిర్వహించారు. చిన్నారులు రాధా, కృష్ణుడి వేషధారణలో అలరించారు. ఉట్టి కొట్టే పోటీలను నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. డివిజనల్ డీన్ ఏజీఎం వాణీప్రసాద్, ప్రిన్సిపాల్ బి.సురేష్, ఏవో యశ్వంత్, ప్రొగ్రామ్‌ఇన్‌చార్జ్ సుధాపరిమళ, డీన్ ప్రసాద్ పాల్గొన్నారు.



కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

• రేపు జట్లపాలెంలో ఉచిత వైద్యశిబిరం

పెంటపాడు : జట్లపాలెం యూపీ పాఠశాలలో సోమవారం ఆశ్రం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పాస్టర్ రొక్కాల నాగబుజ్జి తెలిపారు. శిబిరానికి ఎంపీటీసీ సభ్యుడు పాశం బులివెంకటరమణారావు, ఎస్‌టీవీఎన్ పాఠశాల ఉపాధ్యాయుడు కుదుళ్ళ నారాయణ సహకారం అందిస్తున్నారన్నారు.

• పేకాట స్థావరంపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్ : తాడేపల్లిగూడెంలో కొండయ్యచెరువు ప్రాంతంలో పట్టణ పోలీసులు పేకాట స్థావరంపై దాడి చేసి ఏడుగురిని శనివారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.38వేల నగదు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌ఐ సూర్యభగవాన్ తెలిపారు.

హలో ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

తాడేపల్లిగూడెం	: 99854 11547
,, అర్బన్	: 9912838999
,, టౌన్	: 9966977066
,, రూరల్	: 7386843577
పెంటపాడు	: 9989983579

'కార్పొరేట్'కు ప్రభుత్వం దాసోహం

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జి


సమావేశంలో మాట్లాడుతున్న షేక్ సాబ్జి

తాడేపల్లిగూడెం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ పాఠశాలలకు దాసోహం అంటోందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ పేర్కొన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.జయకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి సాబ్జీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టం -2017 తీసుకొచ్చిందని ఈ చట్టం ప్రభుత్వ పాఠశాలలను బలహీన పరిచి కార్పొరేట్ పాఠశాలలకు కొమ్ముకాసే విధంగా ఉందన్నారు. వెంటనే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ బదిలీలు జరిగిన ఉపాధ్యాయులను 50 శాతం పేరు చెప్పి రిలీవ్ చేయకపోవడాన్ని ఖండించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ఎం.రామకృష్ణ, అసోసియేషన్ అధ్యక్షురాలు బి.సుబాషిణి, జిల్లా కార్యదర్శులు ఎంవీ శ్యాంబాబు, ఏవీకే రామభద్రం, పి.శివప్రసాద్, పి.విష్ణుమూర్తి, ఎ.విక్టర్ ఈ.శివశంకర్, కె.హరిప్రియ, ఐ.రాంబాబు, టీజే జయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో రుణాలు ఇప్పిద్దాం : ఎంపీపీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ దొరబాబు

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలో రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అందరికీ బ్యాంకర్ల నుంచి రుణాలు ఇప్పించేందుకు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఎంపీపీ గన్నమని దొరబాబు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులతో శనివారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలవారీ లక్ష్యాలకు అనుగుణంగా నాయకులు అంతా ఒకేమాటపై ఉంటూ గ్రామంలో అర్హతను బట్టి దరఖాస్తు చేసుకున్న వారి జాబితాను అందించాలని సూచించారు. అర్హతే ముఖ్యంగా ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరూ ఇంటర్వ్యూలకు కేటాయించిన సమయాల్లో అందుబాటులో ఉండాలని వారి హాజరు వేలిముద్రలతో తీసుకుంటామన్నారు. ఎంపీడీవో వీవీ రామాంజనేయశర్మ మాట్లాడుతూ మండలంలో లక్ష్యాలకు అనుగుణంగా ఈనెల 31 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని గ్రామాల వారి షెడ్యూల్ ప్రకారం ఇంటర్వ్యూలకు హాజరు కావాలన్నారు. బ్యాంకర్లు ద్వారా 250 యూనిట్‌లు, బీసీ కార్పొరేషన్ 175 , ఎస్సీ 206, ఎస్టీ 5 లక్ష్యాలుగా ప్రకటించారని వీటికి అనుగుణంగా ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొండపల్లి రాయుడు, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పాల్గొన్నారు.


భైరాగిమఠంలో కొలువై ఉన్న వేణుగోపాలస్వామి

• భైరాగిమఠంలో కృష్ణాష్టమి ఏర్పాట్లు

పెంటపాడు : భైరాగిమఠం వేణుగోపాలస్వామి , ఆంజనేయస్వామివార్ల దేవాలయంలో ఈ ఏడాది కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించేదుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఫిట్ పర్సన్(ఈవో) జాగర్లమూడి వెంకట సీతారామ శాస్త్రి తెలిపారు. సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరుగుతాయన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలనుంచి ఆలయ ప్రాంగణంలో నందోత్సవం(ఉట్టి కొట్టుడు) కార్యక్రమం ఉంటుందన్నారు.

• రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన

పెంటపాడు : ముదునూరు వెలంపేటలోని పురాతన రామాలయం శిథిలావస్థకు చేరడంతో ఆలయాన్ని తొలగించి నూతన ఆలయ నిర్మాణం కోసం శనివారం శంకుస్థాపన పూజలు చేశారు. గొర్రెపాటి సింహాచలం, యాసరపు సూర్యారావు, కూటికుప్పల పాపారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలావు ఆలయ నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దత్తుప్రసాద్ తెలిపారు. కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ పాతూరి రాంప్రసాద్‌చౌదరి, సర్పంచ్ అద్దంకి పెదవెంకటరత్నం, మాజీ సర్పచ్ బుద్దన బాబులు, మాజీ ఎంపీటీసీ చల్లా అబ్బులు, పెదపోలు పృథ్వీరాజ్, పసుపులేటి అ మ్మిరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు భవన్స్ విద్యార్థులు

తాడేపల్లిగూడెం రూరల్ : కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 19 నుంచి జరగబోయే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెదతాడేపల్లి భారతీయ విద్యాభవన్స్‌కు చెందిన పదిమంది విద్యార్థులు ఎంపికైనట్టు సంస్థ చైర్మన్ చెరుకు వాడ శ్రీరంగనాథరాజు శనివారం తెలిపారు. భవన్స్‌లో చదువుతున్న ఈ.అయ్యప్ప (లాంగ్‌జంప్), ఎం.అపర్ణ (షాట్‌పుట్), ఎస్.భవ్యదీపిక, డి.అతిథి, టి.ప్రత్యూష (షాట్‌పుట్), కె.అఖిల (జావలిన్), టి.కార్తీక్ (రన్నింగ్), విజేవిక్రమ్ (లాంగ్ జంప్, ట్రిపుల్ జంప్), టి.బాదల్ (రన్నింగ్) విభాగాల్లో పోటీల్లో పాల్గొంటారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సంస్థ కమిటీ సభ్యులు గ్రంధి ఆయిబాబా వరప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, కృష్ణంరాజు, పీఎస్ఎన్ మూర్తి, ప్రిన్సిపాల్ రాజీవ్‌కుమార్ శర్మ తదితరులు అభినందనలు తెలిపారు.

సినిమాలు

తాడేపల్లిగూడెం :

రంగమహల్	ఫిదా
లక్ష్మీనారాయణ-1	నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీనారాయణ-2	జయజానకి నాయక
శేషమహల్	జయజానకి నాయక
చలపతి	నేనే రాజు నేనే మంత్రి
వెంకట్రామా	లై
శ్రీపద్మజ	దండుపాళ్యం-2

రోడ్డు మీద గుట్ట పోసేయ్..

- రోడ్డుకు అడ్డుగా గుట్టలే...గుట్టలు
- ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరు..
- ఇది రెండో ఆర్వోబీ సర్వీస్‌రోడ్డు పరిస్థితి


రోడ్డుపై ఎర్రకంకర గుట్టలు


క్రాస్‌రోడ్డు వద్ద..


బిల్డింగ్ మెటీరియల్..

తాడేపల్లిగూడెం అర్బన్ : నిత్యం జనం, వాహనాలతో రద్దీగా ఉండే రోడ్లను ఆక్రమించుకుని భవన నిర్మాణదారులు మెటీరియల్‌ను దించేస్తున్నారు. ఇవి ప్రమాదాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. పట్టించుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తిచూడడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాహనచోదకులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టణంలోని రెండవ ఆర్వోబీకు సర్వీస్‌రోడ్డును ఏర్పాటు చేశారు. పట్టణంలోకి రాకుండానే ఈ బ్రిడ్జిమీదుగా జంగారెడ్డిగూడెం వైపు నుంచి వెళ్లే భారీ వాహనాలు వెళుతున్నాయి. పట్టణంలో కొంత వరకు ట్రాఫిక్ ఇబ్బంది తప్పింది. అయితే సర్వీస్‌రోడ్డు భవన నిర్మాణదారులకు మెటీరియల్ దింపుకునే స్థావరంగా మారింది. మెటీరియల్‌ను రోడ్డు అంచున దింపుకుంటే పర్వాలేదు. ఏకంగా రోడ్డుకు సగానికి వరకు అక్రమించి దించి అలానే వదిలేయడంతో రాత్రి సమయాల్లో వాహనదారులు ప్రమాదాలు బారిన పడుతున్నారు. సర్వీస్‌రోడ్డు పొడువున ఇదే పరిస్థితి నెలకొంది. గతంలో డ్రైనేజ్‌మీదుగా నిర్మాణాలు చేపట్టారు. ఏకంగా ఒక భవన యజమానైతే డ్రైనేజ్‌లోనే పిల్లర్ వేయడం చర్చినీయాంశంగా మారింది. ఇదే విషయంలో మంత్రి మాణిక్యాలరావు, మున్సిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ దృష్టికి వెళ్లింది. దీంతో వీరి ఆదేశాల మేరకు ఆర్అండ్‌బీ అధికారులు, మున్సిపల్ అధికారులు పోలీస్‌లు రంగంలోకి దిగి ఆక్రమణలను తొలగించారు. ఇది గడిచిన తరువాత సర్వీస్‌రోడ్డును అనుకుని ఇటీవల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఈ సర్వీస్‌రోడ్డు విస్తరించడం వల్ల అక్కడ ఉండే స్థలం ధరలు కూడా ఏకంగా పెరిగిపోయాయి. సర్వీస్‌రోడ్డును ఆనుకునే వివిధ షాపులు, ఏజెన్సీలు పుట్టుకొచ్చాయి. దీంతో ఈ ప్రాంతంలో షాపులకు డిమాండ్ పెరగడంతో నిర్మాణాలు వేగవంతంగా చేపడుతున్నారు. దీనిలో భాగంగా బిల్డింగ్ మెటీరియలైన ఇసుక, ఇటుక, మెటల్, ఎర్రకంకర్రను సర్వీస్‌రోడ్డుమీదే దిగబోసి వదిలేస్తున్నారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. వీటిని పట్టించుకోవాల్సిన మున్సిపాల్టీ, ఆర్అండ్‌బీ, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు దారితీస్తుంది. ఇప్పటికైనా సంబంధిత విభాగం అధికారులు సెకండ్‌ఆర్ఓబీ సర్వీస్‌రోడ్డుమీద మెటీరియల్ వేయకుండా చూడాలని ఆ ప్రాంత వాసులు వేడుకుంటున్నారు.


తక్షణమే తొలగించేలా చర్యలు...



ఎంఆర్ఎల్ఎస్‌మూర్తి, పట్టణ సీఐ

నా దృష్టికి రాలేదు. తక్షణమే అక్కడ రోడ్డుకు అడ్డుగా ఉన్న గుట్టలను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ప్రమాదాలు ఇలాంటి ఘటనల వల్లే ఎక్కువగా జరుగుతాయి. అవసరమైతే అక్కడ ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేస్తాం.

రాత్రి సమయంలో ప్రమాదాలు...



జేనుల సద్గురువు, వ్యాపారి

రాత్రి సమయంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయమేస్తుంది. వేగంగా వస్తున్న వాహనాలను తప్పించుకునేందుకు పక్కకు వస్తే గుట్టలు ఉంటున్నాయి. తెలియక గుట్టులను ఎక్కించడం వల్ల ప్రమాదాలు జరిగి గాయాల పాలవుతున్నారు. తక్షణమే రోడ్డుకు అడ్డుగా ఉన్న గుట్టలను తొలగించాలి.



నేరము శిక్ష



మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు

సుధాకర్‌రెడ్డి, ఎస్‌ఐ, ఆకివీడు

"మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం. డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడితే రూ.2వేలు జరిమానా లేదా 3రోజులు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్ మాట్లాడితే రూ.1500 నుంచి రూ.2వేల వరకు జరిమానా చెల్లించాలి. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే జరిమానాతో పాటు వాహన యజమానులపై కేసు నమోదు చేస్తాం. ట్రాఫిక్ రూల్స్ అతిక్రమించి వాహనాలు నడిపినా కఠినచర్యలు తప్పవు. ఇల్లు వదిలి పొరుగూరు వెళ్ళినప్పుడు చోరీలకు అవకాశమివ్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. స్వయం ఉపాధి కోసం దుబాయ్, కువైట్ వంటి గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారు మోసపోకుండా ఉండేందుకు లైసెన్స్ పొందిన ఏజెంట్ల ద్వారా గాని, పూర్తి నమ్మకం ఉన్న వ్యక్తుల ద్వారా మాత్రమే వెళ్ళాలి."

● ఆకివీడు రూరల్

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

కాళ్ళ :	9397139966
పాలకోడేరు :	9866283848
ఉండి :	9493476701
ఆకివీడు :	9440364437
„ రూరల్ :	9030966667

సినిమాలు

ఆకివీడు :

విజయ ఏసీ	జయ జానకి నాయక
విజయ మినీ ఏసీ	ఫిదా
వెంకటలక్ష్మి	నేనే రాజు నేనే మంత్రి
సంగీత	లై
శ్రీవెంకట గంగారత్నం	-----

వర్షాకాలంలో రిటైనింగ్ వాల్ పనులు

● **కొరవడిన అధికారుల పర్యవేక్షణ**

కాళ్ళ : పంటకాలువల్లో పూడికతీత పనులు.. రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనుల తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నాణ్యత లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పూడికతీత పనులు నీటిలోనే చేపట్టడం, రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు వర్షాకాలంలో చేపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీనితో ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు పనులు చేపడుతున్నారన్న విమర్శలు వినవస్తున్నాయి.



బొండాడ ఛానల్‌లో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు

అస్తవ్యస్తంగా పూడికతీత పనులు

బొండాడ ఛానల్స్‌లో నాలుగు చోట్ల రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులకు రూ.2 కోట్లు మంజూరు కాగా వాటిలో రెండు చోట్ల రిటైనింగ్‌వాల్ పనులు పూర్తయ్యాయి. వేసవిలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. పూడికతీత పనులు, నిర్మాణ పనులు అస్తవ్యస్తంగా చేపట్టారు. ఇంకా నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఎల్‌ఎన్ పురం వద్ద రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు నాణ్యతగా, సక్రమంగా చేపట్టలేదు. విద్యుత్ స్తంభం ఉన్నా తొలగించకుండానే నిర్లక్ష్యంగా రిటైనింగ్‌వాల్ పనులు చేపట్టారు. ఎల్‌వీఎన్ పురంలో మేకల దిబ్బలో రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు ఇంకా కొనసాగుతున్నాయి. ఈ పనులు చేపట్టేందుకు రూ.50లక్షలు మంజూరయ్యాయి.



అసంపూర్తిగా పనులు.. మట్టిపూడిక చేపట్టని చిత్రం

260మీటర్ల పొడవునా రిటైనింగ్‌వాల్ నిర్మాణ పనులు పూర్తి చేయాల్సి ఉంది. కాని ఇంకా పనులు చేపడుతూనే ఉన్నారు. ఈ పనులు నెలాఖరుకు గాని పూర్తయ్యే అవకాశాలు కనిపించడం లేదు. ఆర్ అండ్ బీ రోడ్డు కుంగిపోకుండా త్వరితంగా రిటైనింగ్‌వాల్ పనులు చేపట్టి మట్టిని పూడ్చాలని, పంటకాలువల్లో ఉన్న మట్టిని తొలగించాలని దిగువ ప్రాంత రైతులు కోరుతున్నారు.

మొగదిండి స్ట్రయిట్‌కట్ పనులకు ఎమ్మెల్యే శివ శ్రీకారం

కాళ్ళ : మొగదిండి స్ట్రయిట్‌కట్ పనులకు ఎమ్మెల్యే శివరామరాజు శనివారం నాడు శ్రీకారం చుట్టారు. మాలవానితిప్ప వద్ద మొగదిండి స్ట్రయిట్‌కట్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో కొల్లేరు డ్రెయిన్‌తో పాటు వివిధ డ్రెయిన్లు ఉప్పుటేరు నుంచి సముద్రంలో కలుస్తాయన్నారు. ఎక్కువ డ్రెయిన్లు.. ఉండి నియోజకవర్గం నుంచే సముద్రంలో కలుస్తున్నాయని, అయితే కిక్కిస దట్టంగా పేరుకుపోవడం వల్ల డ్రెయిన్లలో నీరు లాగకపోవడంతో ఆక్వారైతులు, వరి రైతులు కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉండి నియోజకవర్గంలో మొగదిండి, చినకాపవరం, అడ్డాలక్రీకు, మొగదిండి స్ట్రయిట్‌కట్ మరమ్మతులు చేపట్టామన్నారు. 25ఏళ్లుగా ఈ పనులు చేయలేదని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా స్పందించి కిక్కిస తొలగింపుకు నిధులు ప్రతిపాదనలు చేయాలని సూచించారన్నారు. ఈ పనులు చేపట్టేందుకు రూ.కోటి 24లక్షలు ప్రతిపాదనలు చేశామన్నారు. పంటి మీద ప్రొక్లెయిన్‌ను ఏర్పాటు చేసి కిక్కిస తొలగింపునకు ఉపయోగిస్తున్నామని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. 4 నుంచి 11కెఎం వర కు కిక్కిస, మట్టి తొలగింపుకు రూ.28లక్షలు మంజూరయ్యాయన్నారు. 11 నుంచి 17కిలోమీటర్లు వరకు పనులు చేపట్టేందుకు 3.84లక్షలతో మిషన్‌తో కిక్కిస, మట్టి తవ్వకం పనులు చేపడతామన్నారు. 20రోజుల్లోగా ఈ పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీకోఆప్షన్ సభ్యుడు గేదెల జాన్, మండల టీడీపీ అధ్యక్షుడు గుండాబత్తుల నాగేశ్వరరావు, కలువపూడి సొసైటీ అధ్యక్షుడు మంతెన రామరాజు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు సాగిరాజు సోమరాజు, ఉండి డీసీ ఛైర్మన్ తోట ఫణిబాబు, వైస్ ఛైర్మన్ అల్లూరి దొరయ్యచౌదరి, మాజీ ఎంపీ మల్లిఖార్జునరావు, మాలవానితిప్ప మాజీసర్పంచ్ మంతెన వెంకట్రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వేగేశ్న ప్రసాదరాజు, కాళ్ళ గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొప్పినీడి వెంకటేశ్వరరావు, మంతెన శ్రీనివాసరాజు, డ్రెయినేజీ ఏఈ ఫణిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



మొగదిండి స్ట్రయిట్‌కట్ పనులు ప్రారంభించి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శివరామరాజు



సీసలి సాయిబాబా ఆలయం నుంచి షిర్డీకి పయనమైన సాయిబాబా భక్తులు...

షిర్డీకి సాయి భక్తుల పాదయాత్ర

కాళ్ళ : సీసలి సాయిబాబా ఆలయం నుంచి షిర్డీ సాయిబాబా ఆలయం వరకు పాదయాత్రగా వెళ్ళేందుకు సాయి భక్తులు శనివారం పయనమయ్యారు. ఎనిమిది మంది భక్తులు సీసలి సాయిబాబా ఆలయంలో తొలుత పూజలు నిర్వహించారు. షిర్డీ సాయిబాబా సమాధి శతాబ్ది ఉత్సవం సందర్భంగా సీసలి సాయిబాబా ఆలయం నుంచి 1200 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర చేస్తున్నామని ట్రస్ట్‌బోర్డు ఛైర్‌పర్సన్ తోరం అనంతలక్ష్మిసత్యవతిదేవి తెలిపారు. లోకకళ్యాణార్థం ఈ పాదయాత్ర చేస్తున్నామని ఆమె తెలిపారు. సాయిభక్తులు పెద్ద సంఖ్యలో షిర్డీ పయనమయ్యారు.

ఈ నెల 17 నుంచి 23 వరకు స్వయం ఉపాధి సోపానం ఇంటర్వ్యూలు

పాలకోడేరు : స్వయం ఉపాధి రుణాలకు సంబంధించి 2017-18సంవత్సరానికి గాను దరఖాస్తు చేసుకున్న మైనార్టీ, కాపు కార్పొరేషన్, దివ్యాంగుల వారికి రుణాలు మంజూరు చేసేందుకు గాను ఆయా బ్యాంకుల అధికారుల ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించబడతాయని ఎంపీడీవో పి వెంకటరత్నం తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 17వ తేదీన శృంగవృక్షం ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో శృంగవృక్షం పెన్నాడ గ్రామ అభ్యర్థులకు, 18వ తేదీన ఆంధ్రాబ్యాంకు గరగపర్రు మేనేజర్ ఆధ్వర్యంలో గరగపర్రు అభ్యర్థులకు, అదేరోజున ఎస్‌బిఐ గొల్లలకోడేరు శాఖ ఆధ్వర్యంలో గొల్లలకోడేరు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. అదే విధంగా 18వ తేదీన ఆంధ్రాబ్యాంకు యండగండి ఆధ్వర్యంలో మైప గ్రామానికి, 18వ తేదీన కోరుకొల్లు ఆంధ్రాబ్యాంకు ఆధ్వర్యంలో కోరుకొల్లు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 19వ తేదీన విస్సాకోడేరులోని చైతన్యగోదావరి గ్రామీణబ్యాంకు ఆధ్వర్యంలో విస్సాకోడేరు అభ్యర్థులకు, అదేరోజున గొరగనమూడి సిండికేట్ బ్యాంకు ఆధ్వర్యంలో గొరగనమూడి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. 22వ తేదీన పాలకోడేరు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పాలకోడేరు, కుముదవల్లి అభ్యర్థులకు, అదేరోజున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోగల్లు ఆధ్వర్యంలో మోగల్లు గ్రామ అభ్యర్థులకు, 23వ తేదీన కెనరా బ్యాంక్ వేండ్ర ఆధ్వర్యంలో వేండ్ర, వేండ్రఅగ్రహారం అభ్యర్థులకు, అదేరోజున కెనరా బ్యాంకు కొండేపూడి బ్యాంకు మేనేజర్ ఆధ్వర్యంలో కొండేపూడి అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. లోన్‌ల కోసం ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులంతా ఎవరికి ఎంపిక చేసిన సమయాల్లో వారు హాజరు అవ్వాలని ఎంపీడీవో తెలిపారు. ఈ ఇంటర్వ్యూలన్నీ కూడా మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడతాయని ఆయన తెలిపారు.

ఆధునికీకరణ పనులు ఎప్పుడు..?

కాళ్ళ : డెల్టాలో సాగునీటి కాలువల వ్యవస్థలో కీలకమైన లాకులు, వియర్లు, రెగ్యులేటర్లు దాదాపు 160ఏళ్ళ క్రితం నిర్మించారు. ఈ కట్టడాల నిర్వహణ పై దశాబ్దాలుగా నిర్లక్ష్యం కొనసాగుతోంది. ఆధునీకరణలో వీటి పునర్నిర్మాణానికి అంచనాలు తయారు చేసినా నిర్మాణాలు ఒకటి, రెండు చోట్ల మినహా మిగిలిన చోట్ల ఈ పనులు చేపట్టలేదు. లాకులు, వియర్‌లు, రెగ్యులేటర్లు సామర్థ్యం నూరేళ్ళని వాటి రూపశిల్పి ఇంజనీర్ సర్ ఆర్థర్ కాటన్ ఏనాడో చెప్పారు. గడువు ఎప్పుడో దాటిపోయినా పునర్నిర్మాణాలపై ప్రభుత్వాలు పట్టించుకోలేదు. క్షేత్రస్థాయిలో ఆయా కట్టడాల పరిస్థితి ప్రమాదకరంగా ఉంది. భారీగా నీరు చేరితే నీటి ఉధృతి ఎక్కువగా ఉండటం వల్ల కట్టడాలు దెబ్బతినే అవకాశాలున్నాయి. గోదావరి నీటి లభ్యత తగ్గినప్పుడల్లా అధికార గణం రబీ సాగును గట్టెక్కించేందుకు తంటాలు పడుతూనే ఉంటోంది.



పెన్నాడలో బ్రాందీషాపు వద్దంటూ ధర్నా చేస్తున్న గ్రామస్థులు

మద్యం దుకాణానికి వ్యతిరేకంగా నిరసన

పాలకోడేరు : నివాసాల మధ్య, బడులు, గుడులు మధ్య బ్రాందీషాపు ఏర్పాటు చేస్తే సహించేది లేదంటూ పెన్నాడ గ్రామానికి చెందిన మహిళలు, చిన్నారులు, పెద్దలు రోడ్డెక్కారు. పెన్నాడ గ్రామంలోని దండు మారెమ్మ గుడికి వెళ్ళే సమీపంలో, ఐటీ కంపెనీ సమీపంలో, కళాశాలకు వెళ్ళే మార్గంలో బ్రాందీషాపును ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేపట్టారు. దీనిలో భాగంగా శనివారం బ్రాందీషాపును ఏర్పాటు చేసే సామాగ్రిని కూడా ఆ ప్రాంతంలో పెట్టారు. దీనితో గ్రామస్తులంతా ఒక్కసారిగా ఆందోళన చెందారు. ఈ ప్రాంతంలో బ్రాందీషాపు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోమంటూ మహిళలు నినాదాలు చేశారు. దీనితో సర్పంచ్ ఇట్టా సురేష్‌బాబు ధర్నా చేస్తున్న ప్రదేశానికి వచ్చి మహిళలకు హామీ ఇచ్చారు. ఈ ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లో మద్యం దుకాణం ఏర్పాటు చేసేందుకు అనుమతులు లేవని, ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతంలో మద్యం దుకాణాన్ని ఏర్పాటు చేస్తే అనుమతులు ఇచ్చేది కూడా లేదని, బ్రాందీషాపు ఏర్పాటు చేస్తే తాను కూడా ఊరుకోనని మహిళలతో అనడంతో ధర్నా విరమించారు.

గణేశ్ ఉత్సవాలు ప్రారంభం

ఆకివీడు: గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని పెద్దింట్లమ్మ వీధిలో కమిటీ సభ్యులు శనివారం రాట పాతారు. పన్నెండు సంవత్సరాలుగా యువకులు ఇక్కడ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. బంతి నరశింహ, కిమిడి, వంశీ, రెడ్డి నాగేశ్వర్రావు తదితరులు పాల్గొన్నారు.


ఆకివీడులో రాట పాతుతున్న ఉత్సవ కమిటీ సభ్యులు

రైల్వే సమాచారం

ఆకివీడు నుంచి నుంచి గుడివాడ వైపు


నెంబర్ రైలు పేరు సమయం

17016 విశాఖ ఎక్స్‌ప్రెస్- రాత్రి 10.05నిలకు,
17209 శేషాద్రి ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.46నిలకు
-17644 సర్కార్ ఎక్స్‌ప్రెస్‌రాత్రి 6.07నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్-18519 ఉదయం 3.59నిలకు,
17255 నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 8.17నిలకు
17407 తిరుపతి-నర్సాపురం ఎక్స్‌ప్రెస్- రాత్రి 6.46నిలకు,
17231నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్- ఆదివారం-శుక్రవారం (వయా గుంటూరు మీదుగా), మిగతా రోజుల్లో-17213 రైలు వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 11.34నిలకు,
17479 హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాస్‌పూర్ నుంచి ఆదివారం-బుధవారం 17481, మిగతా రోజుల్లో-ఉదయం 5.30నిలకు,

ఆకివీడు నుంచి భీమవరం వైపు

ఆకివీడు స్టేషన్ నుంచి భీమవరం వైపు వెళ్ళేవి
విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలు- 17015 ఉదయం 00.59నిలకు,
శేషాద్రి ఎక్స్‌ప్రెస్ రైలు- 17210 ఉదయం 2.55నిలకు,
సర్కార్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17643 ఉదయం 5.28నిలకు,
ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలు- 18520 ఉదయం 5.57నిలకు,
నర్సాపురం ఎక్స్‌ప్రెస్ రైలు- 17256 ఉదయం 6.27నిలకు,
తిరుపతి-నర్సాపురం- రైలు- 17403 ఉదయం 4.39నిలకు,
నాగర్‌సోల్ ఎక్స్‌ప్రెస్ రైలు- 17232 మంగళవారం-ఆదివారం (వయా గుంటూరు మీదగా), మిగతా రోజుల్లో-17214 వయా ఖమ్మం-వరంగల్ మీదుగా ఉదయం 7.52నిలకు,
హౌరా ఎక్స్‌ప్రెస్ (పూరి-తిరుపతి) బిలాసపూర్‌కు ఆదివారం-గురువారం 17482, మిగతా రోజుల్లో -17480 ఉదయం 8.54,
కోకినాడ ఎక్స్‌ప్రెస్ ఏసీ వారానికి రెండు రోజులు ఆదివారం-బుధవారం 12775 ఉదయం 3.51నిలకు
గుడివాడ పాసింజర్ రైలు-77202 ఉదయం 5.46నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77231 ఉదయం 10.17నిలకు,
గుంటూరు పాసింజర్ (మాచర్ల) రైలు-57318 మధ్యాహ్నం 1.57నిలకు,
నర్సాపురం పాసింజర్ రైలు-77204 సాయంత్రం 5.03నిలకు,
గుడివాడ పాసింజర్ రైలు-77264 రాత్రి 7.51నిలకు,
మచిలీపట్నం పాసింజర్ రైలు-57229 రాత్రి 11.35నిలకు,
పాస్ట్ పాసింజర్ రైలు-57381 రాత్రి 8.42నిలకు.

ఆక్వా ధరలు

		వనామి రొయ్య ధర కేజీలో	
కట్లా-బొచ్చె	రూ.104=00	30 కౌంట్	రూ.430=00
శీలావతి	రూ.102=00	40 కౌంట్	రూ.380=00
పండుగప్ప	రూ.350=00	50 కౌంట్	రూ.330=00
గడ్డిచేప	రూ. 90=00	60 కౌంట్	రూ.300=00
రూప్‌చంద్	రూ. 85=00	70 కౌంట్	రూ.280=00
బంగారుతీగ	రూ. 90=00	80 కౌంట్	రూ.270=00
వాలుగ	రూ.140=00	90 కౌంట్	రూ.240=00
కొరమీను	రూ.330=00	100 కౌంట్	రూ.230=00
ఫంగస్	రూ. 58-00		

అధికారుల ఫోన్ నెంబర్లు

ఉండి తహసీల్దార్- దుర్గాకిశోర్ 9491041459
ఎండీవో (ఇన్‌చార్జి)- రెడ్డియ్య 9493742460
ఎంఈవో - సూర్యనారాయణమూర్తి 9515159454
వ్యవసాయాధికారి- రాజేష్ 8886612983
ఏపీఎంవో - రాజేష్ 9959442246
ఎస్‌ఐ - రవివర్మ 9440796648
ఇరిగేషన్ డీఈ - వెంకటేశ్వరరావు 9848855557
ఆర్‌అండ్‌బీ ఏఈ - రామరాజు 9440818719

ఉండి పాఠశాలలో ఘనంగా వందేళ్ల పండుగ

- హైస్కూల్‌కు వెబ్‌సైట్ ఏర్పాటు చేద్దాం
- ఎమ్మెల్యే శివరామరాజు పిలుపు

ఉండి: ఘన చరిత్ర కలిగిన ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల వందేళ్ళు పూర్తిచేసుకోవడం ఎంతో ఆనందించాల్సిన విషయమని, ఈ పాఠశాలకు సంబంధించి వెబ్‌సైట్‌ను ప్రారంభించాలని ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు సూచించారు. ఉండి జడ్పీ హైస్కూల్లో ప్రధానోపాధ్యాయుడు ముదునూరి శివరామరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి డీవైఈవో మద్దూరి సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. తొలుత పాఠశాల లోగోను ఎమ్మెల్యే శివ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండి హైస్కూల్‌కు వెబ్‌సైట్ ఏర్పాటుకు అసరమైన టెక్నాలజీని తాను అందిస్తానని తెలిపారు. అలాగే పాఠశాలలో చదివిన ఎంతో మంది ఉన్నత స్థానాలలో ఉండడం అభినందనీయమని, అటువంటి వారందరికి పూర్తి సమాచారం చేరాలంటే వెబ్‌సైట్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ప్రణాళికతో కృషిచేస్తున్నట్టు ఎమ్మెల్యే శివ తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండిని స్మార్ట్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎంపిక చేశారని ఆయన గుర్తుచేశారు. పాఠశాల శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, ఇందుకు దాతలు, ప్రజాప్రతినిధులు, పూర్వ విద్యార్థులు ముందుండాలన్నారు. పాఠశాల హెచ్‌ఎం శివరామరాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే శివ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, మండల సర్పంచ్‌ల చాంబర్ అధ్యక్షుడు జుత్తుగ శ్రీను ఎస్‌వీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరక్టర్ సంజీవరావు, సర్పంచ్ ముదునూరి విజయ, జడ్పీటీసీ కరిమెరక తులసిశ్రీను, ఎంపీపీ లక్ష్మి, వైస్ ఎంపీపీ మంతెన కృష్ణకుమారి, వెటరన్ కృష్ణంరాజు, పూర్వపు విద్యార్థి ఇందుకూరి గజపతిరాజు, చెన్నంశెట్టి ప్రసాదరావు, కరిమెరక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


వందేళ్ల లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శివరామరాజు


ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న పాఠశాల పూర్వ విద్యార్థులు


చినకాపవరం గ్రామంలో శ్రీవిజయగణపతి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న దాతలు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

చినకాపవరం(ఆకివీడురూరల్) : దాతల సహకారంతో శ్రీవిజయగణపతి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా జరిగింది. కోడూరి సూర్యనారాయణ, కృష్ణవేణి దంపతులు, దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీవిజయగణపతి, మూషికవాహనం, బలిపీఠం, శిఖర, నాగబంధం, విగ్రహ ప్రతిష్ఠాకార్యక్రమంగా అత్యంత వైభవోపేతంగా జరిగింది. గ్రామంలోని ప్రముఖులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. యర్రంశెట్టి ఏసుబాబు, శ్రీమతినాగలక్ష్మి, వడ్డి వెంకట సత్యనారాయణ, శ్రీమతి రాజ్యలక్ష్మి, కోడూరి సుబ్రమణ్యం, శ్రీమతి సూర్యవెంకట సత్యదుర్గ దంపతులచే ఘనంగా జరిగింది. ఆగమ ప్రవర బ్రహ్మశ్రీ కందుర్తి నరసింహశర్మచే కార్యక్రమం జరిగింది. సర్పంచ్ దారపురెడ్డి కనకయ్య, గ్రామస్థులంతా పాల్గొన్నారు. అనంతరం భారీ స్థాయిలో అఖండ అన్న సమారాధన జరిగింది.


వెంకయ్య వయ్యేరు కాలువ గట్టుకు ఇరువైపులా మొక్కలు నాటుతున్న ఆకివీడు సర్పంచ్ గణపతి

ఉద్యమ స్ఫూర్తితో మొక్కల పెంపకం

ఆకివీడు: ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పచ్చగా ఉండాలని గ్రామ సర్పంచ్ గొంట్లా గణపతి అన్నారు. గ్రామీణాభివృద్ధిశాఖ, వెలుగు, ఎన్‌ఆర్‌జీఎస్ ద్వారా వచ్చిన కొబ్బరి, పనస, మామిడి మొక్కలు శనివారం ఆయన నాటారు. గణపతి మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మన ఇంట్లో పిల్లలను ఏ విధంగా పెంచుతామో అదే విధంగా మొక్కలను పెంచాలని సూచించారు. సుమారు 500 మొక్కల వచ్చాయన్నారు. ఒక్కోకూలి 5 మొక్కలు చొప్పున నాటుతారని, ముప్పై మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. వెలుగు సీసీ తదితరులు పాల్గొన్నారు.


హైస్కూల్లో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దాతల సాయం అభినందనీయం

ఉండి: పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం మరువలేనిదని ఎమ్మెల్యే శివరామరాజు అన్నారు. ఉండి మార్కెట్ యార్డు చైర్మన్ సాగిరాజు సాంబశివరాజు, సూర్యకుమారి దంపతుల ఆర్థిక సహకారంతో ఏర్పాటుచేసిన మంచి నీటి ప్లాంట్‌ను ఎమ్మెల్యే శివ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధికి దాతలు ఎంతగానో సహకారం అందిస్తున్నారని పాఠశాలలో విద్యార్థుల కోసం మంచినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఏఎంసీ చైర్మన్ సాంబశివరాజు సూర్యకుమారి దంపతులను ఎమ్మెల్యే శివ అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముదునూరి విజయ, జడ్పీటీసీ కరిమెరక తులసి, ఎంపీపీ లక్ష్మి, వైస్ ఎంపీపీ కృష్ణకుమారి, కరిమెరక నాగరాజు ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.


ఆకివీడులో నోటికి రిబ్బన్ కట్టుకుని నల్లజెండాలతో నిరసనలు తెలుపుతున్న కాపు నాయకులు

కొనసాగుతున్న నిరసనలు

ఆకివీడు: కాపులకు బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని ఆకివీడులో కాపు నేతలు డిమాండ్ చేశారు. ముద్రగడ పద్మనాభం చేపట్టిన పాదయాత్రను అడ్డుకుని నిరంకుశంగా వ్యవహరిస్తున్నందుకు నిరసనగా రాధా-రంగ మిత్రమండలి ఆధ్వర్యంలో శనివారం ఉదయం స్థానిక రంగా విగ్రహం దగ్గర నోటికి నల్ల రిబ్బెను కట్టుకుని నల్ల జెండాలతో నిరసనలు తెలిపారు. సాయంత్రం పుంతలముసలమ్మ దేవాలయం సమీపంలో కొవ్వొత్తులు-కాగడాల ప్రదర్శనలు నిర్వహించారు. రాధా-రంగ మిత్రమండలి నిర్వాహకుడు నిమ్మల నాగు మాట్లాడుతూ రిజర్వేషన్ సాధనకు కాపులంతా ఐక్యత చాటాలన్నారు. నిరసనలు తెలిపిన వారిలో మోటుపల్లి రాజు, బండారు వెంకటరత్నంనాయుడు, పుప్పాల చిన్న ఉన్నారు.

వైభవంగా ప్రత్యేక పూజలు

ఆకివీడు: వనువులమ్మ దేవస్థానంలో లక్ష్మీగణపతి విగ్రహ ప్రతిష్ఠ శనివారం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ప్రాంగణంలో రూ.2లక్షలతో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాన్ని దేవస్థాన చైర్మన్ పొనమండ నరశింహరావు, గొంట్లా సుబ్బారావు దంపతులు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అగ్గిశెట్టి బాల, మంగరాజు తాయారు, నాగరాజు తదితరులు ఉన్నారు.


వనువులమ్మ దేవత


వరిచేలను పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

సార్వా సాగులో రైతులకు జాగ్రతలు

ఉండి: ఉండి మండలంలో సార్వా వరిచేలను వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి తగు సూచనలు అందించారు. శనివారం ఉండి మండలం అగ్రహారంలోని వరిపొలాలను వారు పరిశీలించారు. ఎంవీ చలం మాట్లాడుతూ ప్రస్తుతం వరిచేలలో చేపట్టవలసిన జాగ్రత్తలను సూచించారు. కలుపు నివారణకు నాట్లు వేసిన మూడు నుంచి ఐదురోజులు లోపు 500మిల్లీ లీటర్ల నీటికి 35-50 గ్రామల ఆక్సా డయార్జిల్ మందును కలిపి దీనిని 20కిలోల పొడి ఇసుకతో కలిపి పొలంలో సమానంగా వెదజల్లాలన్నారు. ఎప్పటికపుడు వరిచేలనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు భువనేశ్వరి, రమణరావులతోపాటు రైతులు హరినాథ్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

నేటికీ తెరుచుకోని మద్యం షాపులు

ఆకివీడు: రహదారుల నియమావళి మద్యం వ్యాపారులకు అవరోధంగా మారింది. ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రభుత్వం జాతీయరహదారికి అర కిలోమీటరు లోపు మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని నూతన మద్యం పాలసీ ఉత్తర్వులు రావడంతో ప్రధాన రహదారుల్లోని దుకాణాలు మూతపడ్డాయి. ఆకివీడు ఎక్సైజ్ పరధిలో 35 మద్యం దుకాణాలకు ఇప్పటికీ కొన్ని దుకాణాలకు స్థలాలు పరిశీలనలో ఉండడంతో తెరుచుకోలేదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం దుకాణాలు ఏర్పాటు చేసుకుంటుంటే నివాసాల మధ్య ఏర్పాటు చేయకూడదంటూ ఆందోళనతో పాటు బ్లాక్ మెయిలర్ల నుంచి బెదిరింపులు తోడవడంతో దుకాణాలు తెరవలేక మద్యం లైసెన్సుదారులు ఆర్థికంగా నష్టపోయామంటూ గగ్గోలెత్తుతున్నారు. ఇదిలా ఉండగా తెరుచుకున్న దుకాణాలు మాత్రం జనంతో తిరనాళ్ళను తలపిస్తున్నాయి.

ఎడతెరిపి లేని వర్షంతో పలు కాలనీలు జలమయం

ఉంగుటూరు: ఉంగుటూరు మండలంలో శుక్రవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో డెల్టా గ్రామాల్లోని పలు బీసీ, ఎస్సీ కాలనీలు జలమయం అయ్యాయి. సీసీ రహదారులు ఎత్తుగా ఉండటం, బీసీ, ఎస్సీ కాలనీల్లోని ఇళ్ళు పల్లంగా ఉండటం, డ్రైనేజీలు లేకపోవడం వల్ల నీరు బయటకు వెళ్ళకుండా నిల్వ ఉండిపోతున్నాయి. దీంతో దోమల బెడద ఎక్కువగా ఉంటోందని, తక్షణమే ఆయా గ్రామ పంచాయతీలు చర్యలు తీసుకోవాలని బాధిత గ్రామస్తులు కోరుతున్నారు.

నేరము శిక్ష



మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు, జరిమానా

తాడి వెంకట నాగరాజు, చేబ్రోలు యస్సై

“ మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా, జైలు శిక్ష విధిస్తారు. ప్రధానంగా ట్రాఫిక్ నిబంధనల ప్రకారం డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడిపిన వారితో పాటు ఆ వాహనాన్ని ఎవరికైనా ఇస్తే సంబంధిత యజమానికి జరిమానా విధిస్తారు. మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలకు కారణమైన వారెవరైనా మరణిస్తే ఆ వాహన చోదకుడికి ఐపీసీ 304(2) ప్రకారం కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తారు. ఈ కేసుల్లో పదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. ”

● ఉంగుటూరు

వారపు సంత.. సమస్యల చింత



పిప్పరలో రహదారిపైనే వారపు సంత

గణపవరం: శనివారం పిప్పరలో జరిగే వారపుసంత సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. 30 గ్రామాల ప్రజలకు ఈ వారపు సంతే శరణ్యం. సంతమార్కెట్‌కు ప్రత్యేక స్థలం లేకపోవడంతో తాడేపల్లిగూడెం - పిప్పర మీదుగా అత్తిలి వెళ్ళే రహదారికి ఇరువైపులా దుకాణాలు వేస్తున్నారు. రోడ్డుపై కూరగాయల సంత నిర్వహించడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులు అసౌకర్యానికి గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలికంగా పందిళ్ళు వేసుకుని వర్షాకాలం, వేసవి కాలాల్లో అనేక పాట్లు పడాల్సిన పరిస్థితి వస్తుందని గగ్గోలు పెడుతున్నారు. అయితే పంచాయతీ వారపు సంతకు ప్రత్యేకంగా స్థల సదుపాయాన్ని కలగజేసి శాశ్వతంగా షెడ్లను నిర్మిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆ దిశగా చర్యలు చేపట్టాలని ఇటు వ్యాపారులు, అటు వినియోగదారులు కోరుతున్నారు.

సంత నిర్వహణకు స్థలం లేక వెతలు

రహదారిపైనే దుకాణాలు

వాహనదారుల వెతలు

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి



మాట్లాడుతున్న సీపీఎం కార్యదర్శి ఆంజనేయులు

గణపవరం: గణపవరంలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పాలకులు విఫలమవుతున్నారని గణపవరం సీపీఎం డివిజన్ కమిటీ ఆరోపించింది. శనివారం బీటీ రణదీవే భవన్‌లో జరిగిన సమావేశానికి ఎస్. చంద్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ దీర్ఘకాలికంగా గణపవరం గ్రామ ప్రజలు తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారన్నారు. పిప్పర నుంచి పైపులైన్ వేసి మంచినీరు అందిస్తామని చేసిన వాగ్దానాలు మధ్యలోనే నిలిచిపోయాయన్నారు. ఇందిరమ్మ కాలనీలోని వాటర్ ట్యాంకు నుంచి నీటిని మళ్లించేందుకు ప్రయత్నం చేశారని, కాలనీ వాసులు ఇప్పటికే అరకొరగా అందుతున్న నీటి విధానాల దృష్ట్యా కాలనీవాసులు పైపులైన్ పనులను అడ్డుకున్నారన్నారు. ఉన్న తాగునీటి చెరువులు కూడా కాలుష్యంగా మారిపోతున్నాయని ఆంజనేయులు ఆరోపించారు. తాగునీటి విషయంలో పాలకులు చిత్తశుద్ధిని చూపాలని, శాశ్వత ప్రతిపాదికన తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్.రమణారావు, వెంకటేశ్వరరావు, దారాబత్తుల ప్రభాకరరావు పాల్గొన్నారు.



అర్జావారిగూడెంలో అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధిచేసి పూలమాలలు వేస్తున్న వలంటీర్లు

భీమడోలులో స్వచ్ఛత పక్వాడా

భీమడోలు: స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా భీమడోలు గ్రామంలో నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లు దేశ నాయకుల విగ్రహాలను శుభ్రం చేసి స్వచ్ఛభారత్‌కు స్ఫూర్తినిచ్చారు. భీమడోలులోని అర్జావారిగూడెం తదితర కాలనీల్లో అంబేద్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలను శుభ్రంచేసిన నెహ్రూ యువ కేంద్రం వలంటీర్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వలంటీర్లు చేస్తున్న కార్యక్రమాలను పలువురు ప్రశంసించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సునీత, వలంటీర్లు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమాలు...

ఉంగుటూరు: స్వచ్ఛ పక్వాడా - స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు మండలం చేబ్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో పారిశుధ్య శుభ్రతపై అవగాహన కల్పించారు. నెహ్రూ యువ కేంద్రం సభ్యురాలు ప్రమీల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్ళ పరిసరాల్లో మురుగునీరు, గుంతల్లో నీరు నిల్వ ఉంటే తక్షణమే తొలగించాలని ప్రమీలతో పాటు పిహెచ్‌సి సిబ్బంది గ్రామస్తులకు సూచించారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, సంఘటనలు, ఉత్సవాలు, స్థానిక సమస్యలపై మాకు సమాచారం ఇవ్వండి.

ఉంగుటూరు	: 9848050089
భీమడోలు	: 9440396818
గణపవరం	: 9949396998
నిడమర్రు	: 8341412277

సినిమా గైడ్

గణపవరం :

మహాలక్ష్మి	జయ జానకి నాయక
కుమారి	లై

భీమడోలు :

శ్రీనివాస	నక్షత్రం

వర్తక సంఘం ప్రమాణ స్వీకారం



నారాయణపురం వర్తకసంఘ ప్రమాణ స్వీకార దృశ్యం

ఉంగుటూరు: నారాయణపురంలోని వర్తక సంఘం నూతన కార్యవర్గం శనివారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా అడపా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా సత్తియ్య, కార్యదర్శిగా దుర్గారావు, సహాయ కార్యదర్శిగా సుబ్బారావు, కోశాధికారిగా అప్పలరాజుతో మానవత జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిరాజు జానకిరామరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రానున్న వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సమీక్ష నిర్వహించారు కార్యక్రమంలో గురువెల్లి రాజారావు, బొడ్డేపల్లి అప్పారావు, పైడేపి రత్తయ్య, సత్యనారాయణ, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో శాంతిభద్రతల కోసం.. బెల్టు షాపులు ఉండకూడదు

ఎక్సైజ్ ఎస్ఐ స్వరాజ్యలక్ష్మి



బెల్టుషాపుల నిషేధంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: గ్రామాల్లో శాంతి భద్రతలు నెలకొల్పాలంటే బెల్టు షాపులు ఉండకూడదని వీటి వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని తాడేపల్లిగూడెం ఎక్సైజ్ ఎస్ఐ స్వరాజ్యలక్ష్మి అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం బాదంపూడిలో పంచాయతీ కార్యాలయం వద్ద బెల్టుషాపుల నిషేధంపై గ్రామస్తులకు, మహిళలకు ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ జరపల భగవాన్, మహిళలు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



నంద్యాల ఉప ఎన్నికకు తరలివెళ్తున్న వైసీపీ నాయకులు

నంద్యాల తరలిన వైసీపీ శ్రేణులు

గణపవరం: నంద్యాల నియోజకవర్గానికి వైసీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న శిల్పా మోహన్‌రెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ ఎన్నికల ప్రచారానికి గణపవరం నుంచి ఆ పార్టీ నేతలు తరలివెళ్ళారు. శనివారం ఉదయం కార్లలో కార్యకర్తలు ఎన్నికల ప్రచారానికి తరలివెళ్ళారు. నియోజకవర్గ కన్వీనర్ పుప్పాల వాసుబాబు ఆధ్వర్యంలో గణపవరం నుంచి నడిపల్లి సోమరాజు, బుద్దారపు పుల్లయ్య, సునీల్, వర్రి వెంకట సత్యనారాయణ, యం. సురేష్ నాయకత్వం వహించారు.


వెల్లమిల్లి గ్రామంలో... 250 మందికి ఉచిత వైద్య పరీక్షలు



ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

ఉంగుటూరు: వెల్లమిల్లి గ్రామంలో ఉంగుటూరు మండల పిఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం మదర్ వన్నినీ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తారు. శనివారం వెల్లమిల్లిలో జరిగిన ఈ వైద్యశిబిరంలో మదర్‌వన్నినీ ఆసుపత్రి వైద్యులు మోహన్‌రావు, సతీష్, వరాలు, స్త్రీల వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరాన్ని వెల్లమిల్లి మాజీ సర్పంచ్, బాదంపూడి సొసైటీ అధ్యక్షుడు మల్లారెడ్డి శేషగిరిరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో 250 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందించారు. కార్యక్రమంలో ఉంగుటూరు మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కొచ్చెర్లకోట శ్రీనివాసరావు, రాజు, పీఎంపీలు రాఘవ, మల్లన్న, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'విజ్ఞాన భారతి'లో కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణుని వేషధారణలు

ఉంగుటూరు: కైకరంలోని విజ్ఞాన భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, పద్యాలు, శ్లోకాలు, శ్రీకృష్ణుడి వేషధారణ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు పండిట్ చెన్నావదుల దుర్గ, విద్యావేత్త డాక్టర్ సాయిరాం, విజ్ఞానభారతి ప్రిన్సిపాల్ రాంబాబు, ట్రస్ట్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. 14న కృష్ణాష్టమి సందర్భంగా బహుమతులు అందిస్తామని తెలిపారు.